సమావేశము - VII
వాల్యూము - III
నెం. 1

వెల : రూ. 23-00
16 ఏప్రిల్, 2017
ఆదివారము,
(శక సం. 1938,
చైత్రం -26)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక

పేజి నెం.


1. సభా సమక్షంలో ఉంచబడిన పత్రం ... 1
2. సభా సమక్షంలో పెట్టబడిన పత్రం ... 1
3. ప్రభుత్వ బిల్లు : ... 1
   తెలంగాణ వెనకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డ్ తెగల (రాష్ట్రంలోని విద్యా సంస్థలలో సీట్ల మరియు సర్వీసులలో నియామకాలు లేదా పదవుల రిజర్వేషను) బిల్లు, 2017.
   ( ఎల్.ఎ. బిల్లు నెం. 6/2017)
4. ప్రభుత్వ తీర్మానము : ... 20
   భారతీయ జనతా పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి
5. ప్రభుత్వ బిల్లులు : ... 21
   1. తెలంగాణ వెనకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల (రాష్ట్రంలోని విద్యా సంస్థలలో సీట్ల మరియు సర్వీసులలో నియామకాలు లేదా పదవుల రిజర్వేషను) బిల్లు, 2017 ( ఎల్.ఎ.బిల్లు నెం. 6/2017)
   2. తెలంగాణ వారసత్వపు (రక్షణ, పరిరక్షణ, సంరక్షణ మరియు నిర్వహణ) బిల్లు, 2017 ( ఎల్.ఎ.బిల్లు నెం. 7/2017)
   3. తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను బిల్లు, 2017 (ఎల్.ఎ.బిల్లు నెం. 8/2017)
   (ఆమోదించబడినవి)


*****

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ  ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్<br>శ్రీ పి. బాబు మోహన్<br>శ్రీమతి కొండ సురేఖ<br>డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ  ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్.  ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

*****

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(ఏడవ సమావేశము – మొదటి రోజు)

## ఆదివారం, ఏప్రిల్ 16, 2017

(సభ ఉ. గం. 11.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***MR.SPEAKER:*** Please resume your seats.

All the Papers are laid on the Table of the House.

### సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

A copy of the Telangana Registration of Horticulture Nurseries (Regulation) Rules, 2017 published in Part-I of the Telangana Gazette Extraordinary No.3, dated 28.01.2017 as required under sub-section (2) of Section 23 of the Telangana Registration of Horticulture Nurseries (Regulation) Act, 2010.

***MR.SPEAKER:*** All the Papers are placed on the Table of the House.

### సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its Meeting held on 15th April, 2017.

MR. SPEAKER: With the consent of the House and as decided in the BAC yesterday, let us take up consideration of the Bills included in the Agenda duly suspending Rules 97 & 98 of the Rules of Procedure.

### ప్రభుత్వ బిల్లు

**తెలంగాణ వెనకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల (రాష్ట్రంలోని విద్యా సంస్థలలో సీట్ల మరియు సర్వీసులలో నియామకాలు లేదా పదవుల రిజర్వేషను) బిల్లు, 2017**

**(ఎల్.ఎ.బిల్లు నెం.6/2017)**

***SRI K. CHANDRASHEKAR RAO (CHIEF MINISTER):*** Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the Services under the State) Bill, 2017."

***MR. SPEAKER:*** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the Services under the State) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

***SRI K. CHANDRASHEKAR RAO (CHIEF MINISTER):*** Sir, I beg to move:

"That the Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the Services under the State) Bill, 2017 be taken into consideration."

***MR. SPEAKER:*** Motion moved.

Now, I request the Chief Minister to explain the Salient Features of the Bill.

**శ్రీ కె.చంద్ర శేఖర్ రావు:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం అనేది ఒక చరిత్ర కాగా ఈ శాసనసభలో మనము ఈ బిల్లును ప్రవేశపెట్టుకోవడంతో ఈరోజుని చారిత్రాత్మకమైన రోజు అని అభివర్ణిస్తున్నాను. రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా జరిగిన వాదోపవాదాల్లో, చర్చోపచర్చల్లో చాలా మందికి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాదనే అవిశ్వాసం ఉండేది మరియు ఒకవేళ రాష్ట్రం ఏర్పాటైనా చాలా ఒడిదుడుకులు ఉంటాయని, వాళ్లు చక్కగా పరిపాలన చేసుకోలేరని విరివిగా తెలంగాణకు వ్యతిరేక ప్రచారం చేయడం జరిగింది.

సుమారు పదకొండు సంవత్సరాల క్రితం తెలంగాణ ఉద్యమ తరుణంలో మేము రాజకీయ పార్టీగా, ఉద్యమ సంస్థగా తెలంగాణలోని పేద వర్గాల ప్రజలకు హామీలు ఇవ్వడం జరిగింది. లక్షలాది మంది ప్రజలు పాల్గొన్న సుమారు 200 బహిరంగ సభల్లో ఈ రోజు ప్రవేశ పెడుతున్న రిజర్వేషన్ బిల్లు గురించి నేనే స్వయంగా నొక్కి వక్కాణించడం జరిగింది. తెలంగాణ ఉద్యమాన్ని కన్ఫ్యూజ్ చేసే క్రమంలో కొన్ని మీడియా సెక్షన్స్ ప్రవేశ పెట్టిన డిబేట్‌లలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రిజ్వరేషన్లను ఏవిధంగా సాధిస్తామో, ఏవిధంగా సాధ్యం అవుతుందనే విషయాన్ని కుండబద్దలు కొట్టినట్లుగా చాలా స్పష్టంగా అధమపక్షం నూట యాభై సార్లు చెప్పడం జరిగింది.

ఈరోజు మేము ప్రతిపాదిస్తున్న గిరిజనుల మరియు బిసి–ఈ ల రిజర్వేషన్లు కొత్తవి కావు. ఈ దేశంలోని చాలా రాష్ట్రాల్లో, ఈ రాష్ట్రంలో అమలు చేయబడుతున్న రిజర్వేషన్లనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు పెంపునకై ప్రతిపాదించి ఈరోజు గౌరవ సభ ముందుకు తేవడం జరిగింది. కొన్ని సందర్భాల్లో అవాస్తవాలు ముందుకు తెచ్చే ప్రయత్నాలు జరుగుతుంటాయి. రాష్ట్రప్రజానీకం ఎవరూ కన్ఫ్యూజన్‌కి గురికాకుడదని నేను మనవి చేస్తున్నాను. పార్టీ రాష్ట్రాధ్యక్షుడిగా మేనిఫోస్టో చెప్పడం కనీస ధర్మం కావున ప్రతిసారి చెప్పడం నాకు బోరుకొట్టినప్పటికీ, వినే ప్రజలు కొత్తవాళ్లు కావున ఏ సభకు ఆ సభలో ఈ రిజర్వేషన్లను చేస్తామనే అంశాన్ని 107 బహిరంగ సభల్లో కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం జరిగింది. ఆ చెప్పిన దరిమిలా ఏ రాజకీయ పార్టీతో అలయెన్స్ లేకుండా మాకు స్పష్టమైన మెజారిటీని ఇచ్చినందున దీనిని నెరవేర్చాలని ఆ బాధ్యతను తలకు ఎత్తుకోవడం జరిగింది.

గిరిజనుల మరియు ముస్లిం వర్గాల్లోని పేదల రిజర్వేషన్ల విషయమై అధ్యయనం కోసం మాజీ ఐ.ఏ.ఎస్. అధికారులైన చెల్లప్ప మరియు సుధీర్ గారి అధ్యక్షతన రెండు కమిషన్‌లను అపాయింట్ చేయడం జరిగింది. సమయం గడిచిపోతున్నప్పటికి మీరు రిజర్వేషన్లను అమలు చేయనందున మేము గర్జనలు పెడుదామని అనుకుంటున్నామని కొన్ని పార్టీల వాళ్లు అన్నారు. సాంకేతికంగా రెండు స్వతంత్ర కమిషన్‌లు ఈ విషయాన్ని అధ్యయనం చేసినప్పటికీ, కులాల, మతాల పేరుమీద రిజర్వేషన్లు ఇవ్వం మరియు రాజ్యాంగం కూడా ఆ విషయాన్ని అంగీకరించనందున, ఖచ్చితంగా మళ్లీ సామాజిక ఆర్థిక వెనకబాటు మీదనే రిజర్వేషన్ ఇవ్వడమనేది మన రాజ్యాంగంలో, మన కేంద్రప్రభుత్వం, వివిధ రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానం. కావున, దానికి అవసరమైన బిసి కమీషన్ నియామకం చేసి, ఈ రెండు నివేదికలను వారికి అప్పగించి బిసి కమీషన్ నివేదిక ఇచ్చిన తరువాత చట్టబద్ధంగా, సుప్రీం కోర్టు కోరిన విధంగా, రాజ్యాంగం డిమాండ్ చేసిన విధంగా, గణించదగిన, అన్‌క్వశ్చనబుల్ డేటాతో ఈ నిర్ణయం తీసుకొని సభముందుకు రావడం జరిగింది.

ఈ బిల్లును ఎందుకు తీసుకువస్తున్నామనే విషయాన్ని గౌరవ సభ్యులకు, రాష్ట్ర ప్రజానికానికి ఈ సభ ద్వారా తెలియజేయాల్సిన అవసరం ఉన్నది. కొత్త రాష్ట్రం ఏర్పడిన దరిమిలా అనేక విషయాల్లో మార్పులు సంభవిస్తుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో మనం అంతర్భాగంగా ఉన్నప్పుడు గిరిజనులను ఆరు శాతంగా లెక్కించారు. కానీ, తెలంగాణ నేపథ్యంలో తెలంగాణ జనాభాలో వారు 9.8 శాతంగా ఉన్నారు. ఇది సెన్సస్ లెక్కలు, ఎవరూ అబద్ధం చెప్పరు, This is what is the Data of the Census of 2011 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సమయంలో వాల్మీకి బోయలు అనేక పోరాటాలు చేశారు, వినతులు ఇచ్చారు, "ఛలో అసెంబ్లీ" అని వచ్చి స్పీకర్ గారిని కూడా కలవడం జరిగింది. వాళ్లు ఆరోజు టి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న నాతో కూడా చెప్పడం జరిగింది. ఆంధ్రలోని బోయలను ఎస్టీలో కలిపారని, మమ్మల్ని కలపలేదని తెలంగాణాలోని వాల్మీకి బోయలు బాధతో ఉన్నారు. అదే విధంగా లంబాడీల్లోని కాగిత లంబాడీ లేదా కొప్పు లంబాడీ వాళ్లు లంబాడీల్లో ఉన్న మమ్మల్ని బయట పెట్టారని బాధను వ్యక్తం చేస్తూ మమ్మల్ని లంబాడీల్లో కలపాలని కోరడం జరిగింది. కమిషన్ నిర్ధారించిన లెక్కల ప్రకారం 9.08 శాతం ఉన్న ఎస్టీలతోబాటు వీళ్లను కూడా కలిపినట్లైతే మొత్తంగా 10 శాతం రిజర్వేషన్ వస్తుందని గతంలో ప్రతిపాదించడం జరిగిందని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. నేపథ్యం మారినప్పుడు, మనం తెలంగాణగా మారిన సమయంలో ఈ రాష్ట్రానికి ఏ నేపథ్యం అవసరమో ఆ నేపథ్యంలో సవరణలు చేసే ఆవశ్యకత ఏర్పడింది. దళితుల జనాభ 15శాతం పైచిలుకు ఉన్నప్పటికీ, వాస్తవంగా16.3 దాటిపోయిన పరిస్థితి కనబడుతోంది.

**11.10 ఉ.** అక్కడ కూడా వన్ పర్సెంట్ రిజర్వేషన్ ఎస్.సి.లకు పెంచాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఆ వన్ పర్సెంట్ పెంచడానికి కూడా సిద్ధంగా ఉంది. దానికి అనుగుణంగా ఎస్.సి. కమీషన్‌ను త్వరలోనే అపాయింట్ చేయబోతున్నాము. ఈ రిజర్వేషన్‌ను ఆదరాబాదరాగా పెంచడానికి ఉండదు. ఖచ్చితంగా కమీషన్‌ను నియమించి టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఇచ్చి, నివేదిక తెప్పించి మాత్రమే రిజర్వేషన్ పెంచాల్సిన అవసరం ఉంటుంది. నిన్న, మొన్న రెండు దఫాలుగా జరిగిన క్యాబినెట్‌లో ప్రభుత్వం స్పష్టంగా నిర్ణయం

తీసుకున్నది. దళితుల జనాభా పెరిగిన దృష్ట్యా, నేపథ్యం మారి కొత్త రాష్ట్రం ఏర్పడిన దృష్ట్యా ఈ రాష్ట్ర జనాభా ప్రపోర్షన్‌లో రిజర్వేషన్ ఇవ్వాలని వన్ పర్సెంట్ దళితులకు కూడా పెంచాలని నిర్ణయించామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కొన్ని అపోహలు సృష్టించే కార్యక్రమాలు కొంత మంది ప్రచారం చేస్తున్నారు. ఈ బిల్లు పెట్టడం ద్వారా బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు అన్యాయం జరుగుతుందని మాట్లాడే పెద్దలు కూడా కొంత మంది ఉన్నారు. నేను బ్యాక్‌వర్డ్ క్లాస్ ప్రజలకు స్పష్టమైన హామీ ఇస్తున్నాను. బీసీలకు ఎటువంటి అనుమానం అక్కరలేదు. ఎట్టిపరిస్థితుల్లో ఈ పెంపుదల ద్వారా వాళ్ల రిజర్వేషన్లకు సంబంధించి ఎటువంటి ముప్పు ఉండదు. నిన్న క్యాబినెట్‌లో కూడా నిర్ణయం తీసుకున్నాము. ఖచ్చితంగా బీసీల రిజర్వేషన్ కూడా పెంచవలసిన అక్కర ఉంది. ఈ విషయాన్ని బీసీ కమీషన్‌కు అప్పగిస్తున్నాము. ఆరు నెలల లోపు బీసీ కమీషన్ నివేదిక ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం ఆదేశిస్తోంది. ఒకసారి ఆ నివేదిక వచ్చిన తరువాత, బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు కూడా తప్పకుండా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చి, నేనే ప్రతిపాదించి ఈ సభ ముందుకు రావడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. I want to come on record also. భారత ప్రభుత్వానికి నేను ఒక అప్పీలు కూడా చేయదలచుకున్నాను. ఒక రాష్ట్రముఖ్యమంత్రిగా, బాధ్యత గల ముఖ్యమంత్రిగా ఒక అప్పీలు కూడా నేను చేయదలచుకున్నాను. మన దేశం భిన్నత్వంలో ఏకత్వం కల దేశం. ఆ గొప్ప సంప్రదాయాన్ని ఆచరించి ఏడు దశాబ్దాలుగా ప్రపంచం ముందు చాలా ఆదర్శంగా నిలుస్తున్నటువంటి దేశం మనది. ఇంత డైవర్సిటీలో కూడా ఇంత యూనిటీ ఈ దేశంలో ఏ విధంగా ఉంటుందని చెప్పి అనేక సందర్భాల్లో నేను పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో వచ్చిన అనేక విదేశీ బృందాలతో నేను షేర్ చేసుకోవడం జరిగింది. "we really appreciate your Country, because this is Gandhiji's Country," వారు నేర్పిన సహనశీలత ఉందని చెప్పి వాళ్లందరూ మన దేశాన్ని పొగిడి వెళ్లారు. ఈ రోజు వస్తున్న చర్చలోనుంచి, ఈ బిల్లు పెట్టిన సందర్భంలో ఉత్పన్నమౌతున్న సామాజిక చర్చలోనుంచి కలుగుతున్న అభిప్రాయాన్ని నేను స్పష్టంగా కుండ బద్దలు కొట్టినట్లుగా చెప్పదలచుకున్నాను. భారత ప్రభుత్వానికి నేను అప్పీలు చేస్తున్నాను. ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క కంపోజిషన్ ఉంది. ఈరోజు రిజర్వేషన్లు కూడా ఒకే రకంగా లేవు. వాస్తవానికి సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌లోనే వెసులుబాటును కలిగించారు. రాజ్యాంగంలో కూడా 50శాతమే రిజర్వేషన్ ఉండాలని ఎక్కడా పొందుపరచబడలేదు. ప్రపోర్షన్ టు ద పాపులేషన్ అని చెప్పారు. ఇందిరా సహానీ కేసులో సుప్రీం కోర్టు 50శాతం మించరాదని చెప్పినప్పటికీ అదే జడ్జిమెంట్‌లో వాళ్లు చెప్పింది ఏమంటే మేము చెప్పిన, గణించదగ్గ డాటా అందుబాటులో ఉంటే, ప్రత్యేకమైన పరిస్థితులు ఉంటే ఇవ్వాలని చెప్పారు. ఆ పరిస్థితులను అనుసరించే నార్త్ ఈస్ట్ నాలుగు రాష్ట్రాల్లో 80శాతం గిరిజనులకు రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నారు. జార్ఖండ్‌లో గిరిజనులకు 60శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంలో అన్నీ కలిపి 69శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారు. మహారాష్ట్రలో చెప్పో చెప్పకనో 52 శాతం రిజర్వేషన్ అమలులో ఉంది. ఈ విధమైన పరిస్థితులన్నీ మనకు భిన్నంగా కనపడుతున్నాయి. ఇది 90శాతం పైబడి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉన్నటువంటి రాష్ట్రం ఈ తెలంగాణ రాష్ట్రం కాబట్టి, ఖచ్చితంగా 50 శాతం పరిమితి మన రాష్ట్రానికి సరిపోదు. ఖచ్చితంగా రిజర్వేషన్ల శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. ఆ దరిమిల కేంద్ర ప్రభుత్వానికి నేను అప్పీలు చేస్తున్నాను. తమిళనాడు రాష్ట్రం బిల్లును ఆనాడు పి.వి.నర్సింహారావు ప్రభుత్వం ఏ విధంగా 9వ షెడ్యూల్‌లో పెట్టిందో, ఈరోజు బిల్లు పాస్ అయిన తరువాత మేము కూడా అదే విధంగా తీసుకు వస్తాము కాబట్టి, మా బిల్లును కూడా 9వ షెడ్యూల్‌లో పెట్టాలని భారత ప్రభుత్వానికి నేను అప్పీలు చేస్తున్నాను. భారత ప్రభుత్వానికి ఇంకో అప్పీలు కూడా స్పష్టంగా చేయదలచుకున్నాను. కారణమేమంటే ఇది అప్రాప్రియేట్ టైమ్ అని నేను భావిస్తున్నాను. మన శాసన సభ రికార్డులో కూడా ఉండాలని నేను భావిస్తున్నాను. ఈ చారిత్రక బిల్లును మన సభలో ప్రవేశ పెట్టే నేపథ్యంలో, కొత్త రాష్ట్రంగా అవతరించిన నేపథ్యంలో తప్పకుండా దేశంలో ఉన్న పరిస్థితులను గమనించి నేను ఈ మాట మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 70సంవత్సరాలు గడిచిపోయింది. ఆనాడు ఉన్న జనాభా ఈనాడు నాలుగు రెట్లకు పెరిగిపోయింది. అవసరాలు మారిపోతున్నాయి, దేశంలో అక్షరాస్యతా శాతం పెరిగింది, ప్రజలకు విషయాలు తెలిశాయి కాబట్టి, ఇంకా ఎవరైతే అడుగున ఉన్నారో, వాళ్లందరూ తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా నక్సలైట్ లాంటి ఉద్యమాలు వచ్చి ఇబ్బంది పడిన రాష్ట్రం మనది. ఇంకా ఆ ఉద్యమం దేశంలో కొన్ని చోట్ల కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సామాజిక పరిణతితో ఆలోచించి, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు వారి వారి కాంపోజిషన్లను బట్టి, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండే ఉద్యోగ అవకాశాలు కానీ, విద్యా అవకాశాలు కానీ, రిజర్వేషన్ నిర్ణయించుకునే అధికారాన్ని కేంద్రం రాష్ట్రానికే అప్పగించి తన విజ్ఞతను చాటుకోవాలని ఈ సందర్భంగా నేను అప్పీలు చేస్తున్నాను. దేశక్షేమం కోసం నేను చేస్తున్న అప్పీలు ఇది. ఏ వ్యక్తి గురించో, ఏ పార్టీ గురించో

కాదు, రాజకీయలకు ఉద్దేశించి కూడా కాదు. తప్పకుండా కేంద్రం విజ్ఞతతో ఆలోచించి రాష్ట్రాలకు ఈ వెసులుబాటు కల్పించాలి. ఈ మాట ఈ రోజు శాసన సభలో చెప్తున్నాను. 23వతేదీ నాడు ప్రధాన మంత్రి గారు నీతి ఆయోగ్ సమావేశానికి పిలిచి ఉన్నారు. అక్కడ కూడా ఇంతే బోల్డ్‌గా భారత ప్రభుత్వానికి మెమోరాండమ్ ఇచ్చి మరీ నేను అప్పీలు చేస్తానని మనవి చేస్తున్నాను. ఏ రాష్ట్రానికి సంబంధించి, ఆ రాష్ట్రానికి వారి వారి సామాజిక స్వరూపాన్ని బట్టి, వారి అవసరాలను బట్టి, వారు నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఉంటే చాలా బాగుంటుంది కాబట్టి, 70 సంవత్సరాల స్వతంత్రం అనుభవించిన తరువాత డెమొక్రసీలో మెచ్యూరిటీ లెవెల్స్ పెరగాలి. ఆ మెచ్యూరిటీ లెవెల్స్ పెరిగి విజ్ఞతతో ప్రవర్తించి కేంద్ర ప్రభుత్వం అటువంటి మంచి నిర్ణయం తీసుకుంటుందని నేను అనుకుంటున్నాను. కొంత మంది ముఖ్యమంత్రులతో 23వ తేదీ లోపే మాట్లాడి నాతో బాటు వాయిస్ జాయిన్ చేసే సి.ఎమ్.లతో కూడా ఈ మాట మాట్లాడిస్తానని మనవి చేస్తూ, ఇప్పటికే టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఇచ్చి ఉన్నాము, బీసీ కమీషన్ ఆల్‌రడీ ఉంది, ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఒకటే ఉంది, మనం అమెండ్ చేసుకుని ఎస్టీ కమీషన్‌ను వేరు చేసుకుందామనే ఆలోచన ఉంది. దాని ప్రకారం ఎస్టీలకు పెంచే వన్ పర్సెంట్ రిజర్వేషన్ కావచ్చు, బీ.సీ.లకు ప్రతిపాదించే రిజర్వేషన్ కావచ్చు ఈ విధంగా ఖచ్చితంగా బీ.సీ.లకు కూడా రిజర్వేషన్ పెరుగుతుంది. కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారం లాగా బీసీలకు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది జరగదు. వాళ్లు నిశ్చింతగా ఉండవచ్చని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక చిన్న ఉదాహరణ మనవి చేస్తున్నాను. ఇదే శాసన సభలో మనం యునానిమస్‌గా తీర్మానం చేశాము. మన రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండే సమయంలోనే మాదిగవర్గాల మిత్రులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారు. ఆ ఉద్యమానికి సామాజిక ఆదరణ కూడా లభించింది. మొత్తం రాష్ట్రం రాష్ట్రమే వాళ్లకు సహకరించింది. ఉవ్వెత్తున ఉద్యమం ఎగిసి పడింది. ఆనాడు ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసి, కొంత కాలం పాటు అమలు కూడా చేయడం జరిగింది. కానీ, ఢిల్లీలో అది స్టక్ అయిపోయిన పరిస్థితి చూస్తున్నాము. వర్గీకరణ గానీ, రిజర్వేషన్ గానీ రాష్ట్రాలకే వెసులుబాటు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి నేను ఎందుకు అప్పీలు చేస్తున్నానంటే, ఈరోజు మనం వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత కూడా ఇదే శాసన సభలో వర్గీకరణ కోసం మనం రిజల్యూషన్ చేసి పంపించి మన చిత్తశుద్ధిని కూడా చాటుకున్నాము. నేను, ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు ప్రత్యేకంగా ప్రధాన మంత్రి గారిని పలు సందర్భాల్లో కలిసి అప్పీలు కూడా చేయడం జరిగింది. కానీ, ఆ అంశం అక్కడ స్టక్ అయి ఉంది. కొన్ని రాష్ట్రాల వాళ్లకు ఇష్టం లేదు. అందుకోసమే కేంద్రం విజ్ఞతతో ప్రవర్తించి ఇటువంటి అంశాలపై వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలివేసినట్లైతే దేశంలో ఘర్షణాత్మక వైఖరి తప్పే అవకాశం ఉంటుంది. మంచి సాంప్రదాయంలో ఎవరి అవసరాల దృష్ట్యా, రాష్ట్రాల సామాజిక సారూప్యం దృష్ట్యా వాళ్లు చేసుకునే అవసరం ఉంటుంది కాబట్టి, ఆ ప్రకారం చేయాలని నేను కోరుతున్నాను. ఆ ప్రకారం కేంద్రం ముందుకు వస్తుందని కూడా నేను ఆశిస్తున్నాను. రిప్లై సందర్భంలో మిత్రులు చాలా విషయాలు అడుగుతారు కాబట్టి, ఆ సందర్భాల్లో ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేస్తానని మనవి చేస్తూ, ఈ బిల్లు పాస్ చేసి, ఏకగ్రీవంగా ఆమోదించి, మన సభ గౌరవాన్ని పెంచి, గౌరవ సభ్యులందరూ సహకరించాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

**11.20 ఉ.** **శ్రీ టి.జీవన్ రెడ్డి (జగిత్యాల):-** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ముఖ్యంగా బలహీన వర్గాలకు చెందిన బి.సి-ఇ గ్రూపును, ముస్లింల్లో సామాజికంగా, ఆర్థికంగా, అధికంగా వెనుకబడిన వర్గాలకు, ఇంతవరకు అమలవుతున్న నాలుగు శాతం రిజర్వేషన్లను 12శాతం ఇచ్చే విధంగా, అదే విధంగా ఎస్.టి గిరిజనులకు ప్రస్తుతం అమలవుతున్న ఆరు శాతాన్ని, వారి జనాభా ప్రాతిపదికన 10శాతానికి పెంచే విధంగా చర్యలు చేపడుతున్నట్టు పేర్కొంటూ, ప్రభుత్వం ఈ రోజు బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. వాస్తవంగా ముస్లిం మైనారిటీలకు సంబంధించి ఈ రిజర్వేషన్ కల్పన గురించి రాజకీయ పార్టీలన్నిటిలో ఒక స్పష్టత రావాల్సి ఉంది. ముఖ్యమంత్రి గారు పేర్కొన్నట్టు ఇది మత పరంగా కల్పిస్తున్నటువంటి రిజర్వేషన్లు కాదు.

Basically, హిందూ వర్గాల్లో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాలు ఉన్న వారిని, ఆనాడు గుర్తించి ఈ రిజర్వేషన్ ఫలాలు అందించగలిగినట్లైతే, వారు ఆర్థికంగా ముందుకు వెళ్లగలరన్న భావనతో రిజర్వేషన్ల సౌకర్యం కల్పించడం జరిగింది. అదే విధంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం వర్గాల వారికి కూడా ఆ రిజర్వేషన్ ఫలాలను అందించగలిగినట్లైతే, వారు ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని, ఆనాడు 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అప్పటి గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు 5శాతం కల్పించాలని భావించి, తదనుగుణంగా చట్టం చేసినప్పటికీ, న్యాయస్థానాల్లో 50 శాతానికి రిజర్వేషన్లు మించకూడదనే సమస్య వచ్చినందున, దానిని 4 శాతానికి కుదించుకోవడం జరిగింది. అదేవిధంగా ఈ రోజు ఈ 4శాతంలో ఉన్న సామాజిక వెనుకబడిన

వర్గాలకు అందించడం జరుగుతుందో, అది కాంగ్రెస్ పార్టీ అందించిన ఘనత అని చెప్పకతప్పదని తెలియజేస్తున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ఈ విధానం చేయడం వల్ల విద్యా, ఉద్యోగస్థుల్లో మాత్రమే కాకుండా, రాజకీయాల్లో కూడా అంటే, స్థానికసంస్థల్లో జి.హెచ్.ఎమ్.సి కార్పొరేషన్ ఎన్నికల్లో బలహీన వర్గాల రిజర్వేషన్‌ను చేపట్టవలసిన స్థానాల్లో 50శాతం ముస్లిం మైనారిటీ, పోటీ చేసి గెలవగలిగేటటువంటి అవకాశం లభించిందంటే, అది కేవలం కాంగ్రెస్ పార్టీ ఆనాడు, ముస్లింల్లో వెనుకబాటుతనానికి గురైనటువంటి వారిని, బలహీన వర్గాల్లోకి చేర్చడం వల్లనే అనే విషయాన్ని మనవి చేస్తున్నాను. రాజకీయ పార్టీలు, రాజకీయ దృక్పథంతో మత కోణంతో వారు ఏ విధంగా రాజకీయలబ్ధి పొందుతారనే భావనతో, దానిని కేవలం మత కోణంతో చూడడమనేది సరైనది కాదని అంటున్నాను. We have to come out of the Politics. ముస్లిం వర్గాలు సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా ఎంత వెనుకబడి ఉన్నారంటే, దళితులతో సమానంగా వెనుకబడిన వర్గాలు ఉన్నాయంటే, ముస్లిం మైనారిటీలోని కొన్ని తెగలు not all ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

ఆనాడు బి.సి-ఇ రిజర్వేషన్ క్యాటగిరీని యావత్ ముస్లింల కోసం తెచ్చిన రిజర్వేషన్ కాదని మనవి చేస్తున్నాను. కేవలం ముస్లిం వర్గాల్లో ఉన్న ప్రధానమైన తెగలకి షేక్, సిద్ధి, యాబా, యబర్షి, తురక కాషా, జింక సాయిబులు, అదే విధంగా చాలా నిరుపేద వర్గాలు రజక, చాకలి ఇటువంటి వారికి రిజర్వేషన్ కల్పించడం జరిగింది. కానీ, సయ్యద్, మొగల్, పటాన్, ఇరానీ, అరబ్, బోరా వీరందరికి రిజర్వేషన్లు లేవు. ఈ విషయాలను మీ అందరికీ తెలుపదలచుకున్నాను.

బయట సమాజానికి ప్రచారం ఏ విధంగా ప్రజల్లోకి తీసుకువెళుతున్నారంటే, టి.ఆర్.ఎస్.పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొనడం, కాంగ్రెస్ పార్టీ దానికి వత్తాసు పలకడం, హిందువుల్లో ఉన్న బలహీన వర్గాలకు అన్యాయం జరుగబోతుందన్న భావనను కల్పించడం వంటి దుష్ప్రచారం చేయడం సరైనది కాదని సభావేదికగా మనవి చేస్తున్నాను. దానితోపాటు గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల ప్రణాళికలో ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.

اگر ٹی آر ایس پارٹی حکومت میں آئی تو چار مہینے کے اندر بارہ فیصد تحفظات عمل میں لائیں گے بول کر انتخابات کے وقت وعدہ کئے۔ چار مہینے میں عمل میں لانے کی بات بازو رکھئے۔ کم از کم دو مہینے تک کمیشن بھی نہیں ڈالے۔ دو مہینے کے بعد مارچ میں کمیشن ڈالے تو وہ رپورٹ دینے کے لئے ڈیڑھ سال لئے۔ اب تقریبا تین سال ہو گئے۔ اب ایک ڈیڑھ سال ہوئے تو پھر انتخابات کے لئے جانا ہے۔ اب ایک سال گزر جانے کے بعد......

( టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER:- Please maintain silence.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:-** అధ్యక్షా, నేను ఫ్యాక్ట్స్‌పై మాట్లాడుతున్నాను. మీకు వినే ఓపిక లేకపోతే మేము ఏమి చేయలేము.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, జీవన్ రెడ్డి గారికి నాదొక అప్పీల్. మంచైనా, చెడ్డైనా ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. నలభై సంవత్సరాల పాలన తరువాత ఈ రిజర్వేషన్‌ను తెచ్చారు. మేము నాలుగు సంవత్సరాలంటే, మీరు రిజర్వేషన్లను తెచ్చే వరకు నలభై సంవత్సరాలైంది. దేశంలో అంత గొప్ప పార్టీ అయితే, ముందే రిజర్వేషన్లు తెచ్చి ఉండాలి కదా. ఇంత గొప్ప చరిత్రాత్మకమైన బిల్లు గురించి మాట్లాడుతున్నప్పుడు-- నాలుగు నెలల్లో తెస్తామని ఎవరూ చెప్పారు. విషయమేమంటే,

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

గతంలో జరిగిన అనేకవాదోపవాదాల్లో 150సార్లు నేను డిబేట్లల్లో పాల్గొన్నాను. ఆ రోజు మేము ఇమ్మీడియట్‌గా, కొన్ని మాసాల్లోనే తప్పకుండా దానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభిస్తామని చెప్పాము. ఒక రిజర్వేషన్‌ను తేవాలంటే, కమీషన్‌ను వేయాలి, ఆ కమీషన్ బి.సి కమీషన్‌కు పోవాలి. It takes time definitely. క్యాబినెట్ తీర్మానం నాలుగు నెలల్లో కాకుండా, రెండు నెలల్లోనే చేశాము. రెండవ నెలలో జరిగిన క్యాబినెట్ తీర్మానంలో బిల్లు పాస్ చేసి కమీషన్‌ను అపాయింట్ చేశాము. మీరు మాట్లాడదలచుకుంటే, మంచి సలహాలు ఇవ్వండి. కానీ, మీరు నాలుగు శాతం తెచ్చారు, మేము 12శాతం తెచ్చాము. మీకంటే రెండింతలు తెచ్చాము. ఈ విషయాన్ని హర్షిస్తూ, స్వాగతించండి. మీకు కొంత గౌరవం దక్కుతుంది. ఈ విషయంలో కూడా టి.ఆర్.ఎస్. పార్టీని విమర్శిస్తామంటే, అది మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాము.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:-** అధ్యక్షా, టి.ఆర్.ఎస్. పార్టీని విమర్శించాలనే దృక్పథం మాకున్నట్లైతే, ఈ రోజు బిల్లు యొక్క ఆవశ్యకత, ముస్లింల్లో ఉన్న సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనానికి గురైన వారికి ఏ విధంగా బి.సి-ఇ రిజర్వేషన్ కల్పించాలనే ఆవశ్యకతను మేము సమర్థించాము. కానీ, దానిని వ్యతిరేకించే వారు తప్పుపట్టారు on the Floor of the House. అధ్యక్షా. కానీ, మా ఉద్దేశం ఆ విధంగా లేదు. కానీ, ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలకు కార్యరూపం ఇవ్వడంలో చేస్తున్న జాప్యాన్ని, ఈ సభ ద్వారా సమాజానికి తెలియజేస్తున్నాను. ఎప్పుడు, ఎక్కడ వారు నాలుగు మాసాల్లో దీనిని

అమలు చేస్తానన్న విషయం చెప్పమంటే, మా వద్ద వీడియో క్లిప్స్ కూడా ఉన్నాయని తెలియజేస్తున్నాను.

(కొంతమంది టిఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, వారి వద్ద వీడియో ఉంటే, నా వద్ద కూడా వీడియో ఉంది. రెండు నెలల్లోనే క్యాబినెట్ తీర్మానం చేసి కమీషన్‌ను ఆదేశించిన వీడియో క్లిప్ ఉంది. ఆ రోజు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నేను మాట్లాడాను. ఆ వీడియో కూడా ఉంది. ఎందుకండీ ఈ వీడియోల కథ.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:–** అధ్యక్షా, ఎవరి వీడియోలు, తీర్మానాలు అన్న విషయాలు కావు. మాకు కావాల్సింది, నాలుగు మాసాల్లో, మీరు అందిస్తారన్న ఫలాలు వారికి అందాయా అని అడుగుతున్నాను. అంతే తప్ప క్యాబినెట్ తీర్మానం చేశామని, బిల్లు పెట్టారని అంటున్నారు. అదేవిధంగా ఈ రోజు కూడా మీరు బిల్లు పెట్టారు. దీని ఫలితం ఏ విధంగా ఉంటుందో, ఊహించారా అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయబోతున్నామని అన్నారు. దేశమంతా ఒకే విధమైన పాలసీ ఉండాలని, నీతి ఆయోగ్ సమావేశంలో మీరు దీనిని ప్రధాన అంశం చేస్తామని చెప్పారు. బిల్లు ప్రతిపాదించి, ఆమోదించగానే సరిపోదు. We are supporting it. We are for it. కానీ, దీని అమలును ఏ విధంగా తీసుకురాగలుగుతున్నారనే విషయంపై స్పష్టత కావాలి. ఈ రోజు మీరు పేర్కొంటున్న ఇంద్రా సహాని కేసు కానీ, సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్స్ కానివ్వండి, ఇవన్నీ లీగల్ స్క్రుటినీలో నిలబడవలసిన ఆవశ్యకత ఉన్నది. State Government can make an Act on its own also. కానీ, అది న్యాయస్థానంలో నిలదొక్కుకునే అవకాశం తక్కువగా ఉంటుంది, కనుక 9వ షెడ్యూల్‌లోకి చేర్చగలిగినట్లైతే, మనకు ప్రొటెక్షన్ దొరుకుతుందనే భావనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళారన్నట్టు, నేను భావిస్తున్నాను. కానీ, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళితే సరిపోదు. వారిని ఒప్పించ వలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అంటున్నాను.

**11.30 ఉ.** గౌరవ ముఖ్యమంత్రిగారికి, ప్రధానమంత్రి తో సన్నిహిత సంబంధాలు ఏ విధంగా ఉన్నాయో ఇక్కడ తెలుస్తున్నది. వారు డీమానిటైజేషన్‌ను సపోర్ట్ చేసి, కేంద్రప్రభుత్వానికి అండగా నిలబడడం జరిగింది. జిఎస్‌టికి అండగా నిలబడడం జరిగింది. ఈ రోజు ముస్లీం రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి 9వ షెడ్యూల్‌లో చేర్చే విధంగా, దీన్ని న్యాయస్థానంలో నిలుపుకునే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత ప్రధానంగా ఈ రాష్ట్రప్రభుత్వం మీద ఉంటుంది.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, మిత్రులు జీవన్ రెడ్డిగారికి, మీ ద్వారా గౌరవ సభ్యులకు కూడా నేను క్లియర్‌గా మనవి చేస్తున్నాను. గతంలో ఈ విషయంలో నేను యాంపుల్‌గా చెప్పడం జరిగింది. జీవన్‌రెడ్డిగారు , నేను కొద్దిగా సమయం తీసుకొని రెండు, మూడు విషయాలు వివరిస్తాను. For the benefit of the Members and for the benefit of the people also. తమిళనాడులో 1980వ సంవత్సరంలో తమిళనాడు ప్రభుత్వం యొక్క సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా వాళ్లు 68శాతం రిజర్వేషన్‌కు జి.ఓ. ఇష్యూ చేసి ఇంప్లిమెంటేషన్ మొదలుపెట్టారు. 1980 నుంచి 1990 వరకు పది సంవత్సరాలు 68శాతం రిజర్వేషన్ అమలయ్యింది. ఆ తదనంతరం ఒక శాతం ఎస్.టి.లకు కూడా పెంచారు. అప్పుడు 69శాతం అయింది. 1992 వరకు రెండు సంవత్సరాలు అమలయ్యింది. అంటే 12 సంవత్సరాలు, పది సంవత్సరాలు 68 శాతం, ఆ తర్వాత 69 శాతం తమిళనాడు రాష్ట్రంలో నిరాఘాటంగా రిజర్వేషన్ అమలు జరిగింది. ఆ తదంతరం వి.పి. సింగ్ గారు వచ్చినప్పుడు వారు మండల్ కమీషన్ వేశారు. ఆ సందర్భంలో దేశంలో కొంత గలాట చెలరేగి ఇందిరా సహాని అనే ఢిల్లి యూనివర్శిటి విద్యార్థిని సుప్రీం కోర్టుకు వెళ్లడం జరిగింది. ఆ కేసులో సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ఇస్తూ మీకు 50 శాతానికి మించి ఉండడానికి లేదు, అనేటువంటి ఒక తీర్పు చెప్పారు. అదే జడ్జిమెంట్‌లో మరో మాట చెప్పారు. ప్రత్యేకమైన పరిస్థితి ఉంటే Quantifiable data ఉంటే ఎక్కువ పెట్టవచ్చని చెప్పారు. ఆ దరిమిలా తమిళనాడు ప్రభుత్వం ఆ రోజు ఉన్నటువంటి పి.వి.నరసింహారావుగారి ప్రభుత్వాన్ని అప్రోచ్ అయితే, పి.వి.నరసింహారావుగారి ప్రభుత్వమే తమిళనాడు ప్రభుత్వానికి అడ్వైజ్ చేసింది.

మీరు మీ శాసనసభలో చట్టం పాస్ చేసుకొని తీసుకొని రండి, గౌరవ రాష్ట్రపతిగారి అసెంట్ ఇప్పించి 9వ షెడ్యూల్‌లో పెట్టిస్తాము. మీకు రక్షణ వస్తుందని చెప్పారు. ఆ మేరకే యాక్ట్ 45 ఆఫ్ 1994 తయారు చేసుకొని తమిళనాడు వాళ్లు వెళ్లారు. అప్పుడు పి.వి. నరసింహారావుగారు ప్రధామంత్రిగా ఉండి దానికి ప్రెసిడెంట్ అసెంట్ ఇప్పించి దాన్ని 9వ షెడ్యూల్‌లో పెట్టారు. దీని తర్వాత ఏమి జరిగిందంటే 9వ షెడ్యూల్‌లో ఈ విధంగా చేర్చడం కూడా సబబు కాదు అని ఒక పిటిషన్ సుప్రీమ్ కోర్టులో పడ్డది. జీవన్ రెడ్డిగారు ఈ విషయాన్ని ప్రస్తావించారు కాబట్టి ఈ విషయాన్ని చెబుతున్నాను. ఇది సుప్రీమ్ కోర్టు పరిశీలనలో ఉంది. 9వ షెడ్యూల్‌లో చేర్చడం

కూడా సబబా? బేసబబా? కరెక్టా, కాదా అనే విషయం ఇప్పుడు సుప్రీమ్ కోర్టు పరిశీలనలో ఉంది. నేను ముందు నుంచి చెప్పిన పద్ధతి ఏమంటే ఈ రోజు సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ఆల్ మోస్ట్ లా ఆఫ్ ద కంట్రీ లాగా ఉంటుంది. సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ కాదని చెప్పి 50శాతానికి కంటే ఎక్కువగా అమలు జరగాలంటే 9వ షెడ్యూల్ ఒకటే మార్గం. అంతకు మించి వేరే మార్గం లేదు. ఆ 9వ షెడ్యూల్ కోసం కూడా ఈ రోజు మనం అవలంభిస్తున్నదేమంటే తమిళనాడు యాక్ట్ ఏదైతే 45 ఆఫ్ 1994 ఉందో అదే విధంగా ఒక అక్షరం కూడా తేడా లేకుండా రాష్ట్రం పేరు మాత్రమే మార్చి మనం చట్టం తీసుకొని పోతున్నాము. అప్పుడు ఏమి జరుగుతుంది. ఖచ్చితంగా తమిళనాడు రాష్ట్రానిది స్వీకరించి అక్కడ 69శాతం రిజర్వేషన్ అమలును ఒప్పుకున్నటువంటి కేంద్రం, మనది కూడా తప్పకుండా ఒప్పుకుని 9వ షెడ్యూల్‌లో పెట్టాలి. ఒక వేళ పెట్టకపోతే ఖచ్చితంగా సుప్రీమ్ కోర్టుకు పోయే అవకాశం మనకు ఉంటుంది. ఇండియాలో ఉండే టాప్ మోస్ట్ లీగల్ అడ్వైజర్స్‌తో నేను మాట్లాడే ఈ నిర్ణయానికి వచ్చాను. తప్పకుండా దీన్ని సాధించడానికి మంచి మార్గం మన ముందు ఉంది. అందు వల్ల 9వ షెడ్యూల్‌లో కేంద్రం ఒకవేళ పెట్టకపోతే మేము చేతులు ముడుచుకొని కుర్చోమండి, అపీల్ చేసేది చేస్తాము. రాజకీయంగా పోరాటం చేస్తాము. అదే సమయంలో తమిళనాడును ఒప్పుకున్న కేంద్రం మనకెందుకు ఒప్పుకోదు. దేశంలో ఒక రాష్ట్రానికి ఒక చట్టం, ఇంకో రాష్ట్రానికి ఇంకో చట్టం ఉంటుందా, అనే దానితో సుప్రీమ్ కోర్టులో మనం ఖచ్చితంగా ల్యాండ్ కాబోతున్నాము. జీవన్‌రెడ్డిగారు ఎటువంటి అనుమానం అవసరం లేదండి.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:–**అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు శాసనసభ సాక్షిగా సభ్య సమాజాన్నే కాదు ప్రత్యేకంగా ముస్లీమ్ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని నేను అంటున్నాను. నేను ఈ మాట ఎందుకంటున్నానంటే .....

(కొంత మంది బిజెపి సభ్యుల నుంచి అంతరాయం )

**మిస్టర్ స్పీకర్:–** లక్ష్మణ్ గారు వారికి ఇచ్చిన టైమ్‌ను అవైల్ చేసుకుంటున్నారు. మీకు టైమ్ ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

**డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్):–**సార్, సందర్భం వచ్చిన దాని మీదనే మాట్లాడుతాను.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:–**మీకు ఛాయిస్ వచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

**డా.కె.లక్ష్మణ్:–** మీరు కేంద్రం గురించి మాట్లాడారు. నన్ను మాట్లాడనివ్వండి.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:–** మీ పేరు పెట్టి అనలేదు కదా. భారతీయ జనతా పార్టీ అని నేను ఎక్కడా అనలేదు. రికార్డులను తీయండి.

(కొంత మంది బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం )

**మిస్టర్‌స్పీకర్:–** ప్లీజ్, ప్లీజ్, నో క్రాస్ టాకింగ్స్. జీవన్ రెడ్డిగారు మీరు మాట్లాడండి.

(కొంత మంది బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం )

లక్ష్మణ్‌గారు మీరు కూర్చోండి, మీ పార్టీకి అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి. జీవన్‌రెడ్డిగారు మీరు మాట్లాడండి.

(కొంత మంది బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం )

**శ్రీ టి.హరీష్‌రావు(శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి):–** అధ్యక్షా, బి.జె.పి. పార్టీ వారికి మీ ద్వారా విజ్ఞప్తి ఏమనగా, మీరు మాట్లాడాలనుకున్నది రాసి పెట్టుకోండి, మీ టర్న్ తర్వాత వస్తుంది. వారి తర్వాత మీరు తప్పకుండా మాట్లాడండి. దయచేసి మీరు కూర్చోండి. సభానాయకుడిగా ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేశారు. తర్వాత మీ పార్టీ టర్న్ వస్తుంది. మీరు రాసి పెట్టుకోండి. మీ అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. దయచేసి సహకరించండి.

**మిస్టర్ స్పీకర్:–** జీవన్ రెడ్డిగారు ప్లీజ్ కంటిన్యూ. జీవన్‌రెడ్డిగారు మీరు మాట్లాడండి.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:–** నేను మాట్లాడుతున్నాను సార్, వారు అడ్డు వచ్చి నేను మాట్లాడుతా అని అంటున్నారు. I am on my legs.

**మిస్టర్ స్పీకర్:–** లక్ష్మణ్‌గారు, టర్న్‌లో భాగంగా మీకు అవకాశం వస్తుంది. మీరు మాట్లాడదలచుకుంది అప్పుడు మాట్లాడుకోండి. మీరు చెప్పదలచుకుంది నోట్ చేసుకోండి. Jeevan Reddy garu, continue your speech. జీవన్‌రెడ్డిగారు, మీరు మాట్లాడకపోతే వేరే వారికి మైకు ఇవ్వవలసి వస్తుంది.

**డా.కె.లక్ష్మణ్:–**కేంద్ర ప్రభుత్వ ప్రస్తావన వచ్చింది కాబట్టి నేను మాట్లాడుతానంటున్నాను.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:–** సార్, నన్ను ఏమి చేయమంటారు.

**మిస్టర్ స్పీకర్:–** లక్ష్మణ్‌గారు మీకు అవకాశం ఇస్తాము అప్పుడు మాట్లాడండి. జీవన్‌రెడ్డిగారు మీరు మాట్లాడండి.

(కొంత మంది బిజెపి సభ్యుల నుంచి అంతరాయం )

**శ్రీ టి.జీవన్ రెడ్డి:–** సార్, I am on my legs. నేను మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నాను. సార్ దయచేసి నన్ను ఇంటరప్ట్ చేయకండి. దండం పెడతాను.

**డా.కె.లక్ష్మణ్:–** మీరిద్దరు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొని మాట్లాడితే ఎట్లా?

**శ్రీ టి.జీవన్ రెడ్డి:–** ఇప్పుడు చూడండి. మ్యాచ్ ఫిక్సింగ్ ఏంటో చెబుతాను. గౌరవ ముఖ్యమంత్రిగారు 9వ షెడ్యూల్‌కి సంబంధించి వారు సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడడం కొంత ఇబ్బందికరంగా ఉన్నది. ఒకటి మాత్రం కరెక్ట్, తమిళనాడు ప్రభుత్వానికి సంబంధించి, 50శాతం రిజర్వేషన్ ఎక్సీడ్ అయి అమలు చేసుకునేటువంటి అవకాశం కల్పించడానికి, 9వ షెడ్యూల్‌లో చేర్చే విధంగా, అప్పటి భారత ప్రభుత్వం తమిళనాడు రాష్ట్రప్రభుత్వానికి సూచించిన విధంగా, వారు శాసనసభ ద్వారా, కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ద్వారా దాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది. అది కూడా ఇప్పుడు లీగల్ స్క్రూటినీలో ఉన్నది. ఈ ఎన్.డి.ఏ. ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేరుస్తుందన్న విశ్వాసం మీకు ఉన్నదా?

**డా.కె.లక్ష్మణ్:–** మీరు మమ్మల్నీ మాట్లాడకుండా చేయడం మంచి పద్ధతి కాదు.

11.40 ఉ. **శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:–** జీవన్ రెడ్డి గారు నాది ఒక్కటే విజ్ఞప్తి. Jeevan Reddy garu, you are also an advocate. You cannot cast aspersions directly on the Chief Minister as if I am misleading the House. It is not correct. It is not correct. I am sorry. మీకు ఆత్మవిశ్వాసం లేకపోవొచ్చు, కానీ మాకు ఉంది. What do you say is totally wrong. It is thoroughly wrong. Whether it is NDA Government or UPA Government - Government of India is Government of India. It cannot have escape. మీరు అడ్వకేట్ అయి ఉండి కూడా మీకు అర్థం కాక కన్ఫ్యూజ్ అవుతున్నారు. You are confused. You are trying to confuse others. Please do not confuse others. Please do not say that the Chief Minister is misleading the House. I am not misleading the House. You are misleading the House. I am not misleading.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:–** గౌరవ ముఖ్యమంత్రి గారు నిజంగా విశ్వాసం ఉందని మీరు భావిస్తుంటే, మీరు ఎన్నికల్లో చేయని వాగ్ధానాలకు సంబంధించి కూడా "మిషన్ భగీరథ" పూర్తి చేసుకొని నీళ్లు త్రాగించకపోతే మేము ఓట్లు అడగమని ధైర్యంగా చెబుతున్నారు. ఇదే సభ ద్వారా నేను ఈ రోజు అడుగుతున్నాను. బి.సి.(ఇ)గ్రూపుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయగలుగుతామనే విశ్వాసం మీకు ఉంది. ఒకవేళ ముస్లిం రిజర్వేషన్ బి.సి.(ఇ) వర్గానికి 12 శాతం కనుక అమలు చేయలేకపోతే, రేపు రాబోయే శాసనసభ ఎన్నికల్లో మేము ముస్లిం వర్గాలను ఓట్లు అడగమని చెప్పండి. మీకు అంత విశ్వాసం ఉంటే చెప్పండి. సంఖ్యా బలాన్ని చూసుకొని మేము ఏదైనా మాట్లాడతామంటే ఎలా? మీ సంఖ్యా బలంతో సమాజాన్ని మార్చ లేరు.

**మిస్టర్ స్పీకర్:–** జీవన్ రెడ్డి గారు సబ్జెక్ట్ చెప్పండి.

**శ్రీ టి. జీవన్ రెడ్డి:–** 9వ షెడ్యూల్ కూడా లీగల్ స్క్రూటినీలో ఉన్నదనేది వాస్తవము. లీగల్ స్క్రూటినీలో ఏ సబ్జెక్టు ఉన్నది. 9వ షెడ్యూల్లో చేర్చబడిన తమిళనాడుకు సంబధించిన ఒక్క అంశం మాత్రమే సుప్రీం కోర్టు పరిశీలనలో ఉంది. Not entire subject of exceeding 50%. Indhira Sahani కేసులో 50 శాతం ఎక్సీడ్ కావడానికి క్వాంటమ్ ఏదైతే ఉందో, గణాంకాలు చూపించినట్లైతే ప్రత్యేక పరిస్థితుల్లో అది ఎక్సీడ్ కావొచ్చు అని మీరు ఇచ్చిన స్టేట్మెంట్‌లో మీరే అన్నారు. It is very clear. It may exceed 50% of the appointments or posts or make out a case showing the existence of extraordinary circumstances for exceeding the limit. తమిళనాడు ప్రభుత్వానికి సంబంధించిన ఒక అంశము సుప్రీం కోర్టు పరిశీలనలో ఉంది. సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వబోయినట్లైతే Binding only for Tamil Nadu State. It is not for the entire nation.

SRI K. CHANDRASEKHAR RAO: It is really unfortunate to hear from an advocate like him. The judgement of the Supreme Court becomes law for the entire nation. My dear advocate friend please try to know it. తమిళనాడుకు సంబంధించిన జడ్జ్మెంట్ కేవలం తమిళనాడుకే పరిమితం కాదు. It is covered matter అని చెప్పి సుప్రీం కోర్టు జడ్జ్మెంట్, హైకోర్టు జడ్జ్మెంట్ ఉన్నా, ఇంకో మ్యాటర్‌లో ఉన్నా ఇది కవర్డ్ మ్యాటర్ అని అడ్వకేట్లు వాదిస్తారు. కానీ, మీరు అడ్వకేట్ అయి ఉండి రాజకీయాల కోసం ఇంత ఘోరంగా మాట్లాడ్డం అనేది చాలా దుర్మార్గము. మరో మాట చెబుతున్నాను. It is not the reservation exceeding 50%. It has already exceeded. It is under implementation in seven States of the Country. 5 రాష్ట్రాల్లో ఎక్సీడ్ అయి ఉంది. మన రెండు రాష్ట్రాల్లో ఇంకా ఎక్సీడ్

కాలేదు. 80 శాతం రిజర్వేషన్ అమలు చేసిన రాష్ట్రాలు కూడా ఉన్నాయి. 60 శాతం చేసిన రాష్ట్రాలు ఉన్నాయి, 69 శాతం చేసిన రాష్ట్రము తమిళనాడు కూడా ఉంది. సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్న అంశము వారి జడ్జ్‌మెంట్‌లోనే వారు చెప్పారు. అది కేవలం తమిళనాడుకు మాత్రమే పరిమితమై ఉండదు. అందుకే ఇంత సమయం పడుతోంది. నేను ఈ రోజే కాదు, ఆ రోజు కూడా చెప్పాను. మేము పెట్టుకున్న పద్ధతికి సంబంధించి, ఎన్నికలకు ముందు చాలా సభలలో నేను చెప్పింది, చాలా టేపులు కూడా నా దగ్గర ఉన్నాయి. అందులో నేను స్పష్టంగా చెప్పింది ఏమిటంటే, సుప్రీంకోర్టు షరతు విధించిన తరువాత మన ముందు ఉన్న ఏకైక మార్గము మనం పార్లమెంట్ రూట్‌లో 9వ షెడ్యూల్ ప్రకారం వెళ్లడం తప్ప వేరే ఏమీ లేదు. అదే పంథాలో మేము కూడా సాధిస్తామని మళ్లీ మళ్లీ చెబుతున్నాను. నేను భారత ప్రభుత్వానికి అప్పీలు కూడా చేశాను. ఇవన్నీ ఒక రాష్ట్రంలోనే లేవు.

భారతీయ జనతా పార్టీ పరిపాలిస్తున్న రాజస్థాన్ రాష్ట్రంలో గుజ్జర్లు, జాట్లు కూడా ఉద్యమాలు చేస్తే, ఆ ప్రభుత్వం కూడా 68 శాతం పెంచుకుంటామని తీర్మానం చేసి అది కేంద్రానికి పంపిస్తే, అది ఇప్పటికీ పెండింగ్‌లో ఉంది. మహారాష్ట్ర వాళ్లు కూడా పంపిస్తే, అది కూడా పెండింగ్‌లో ఉంది. ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమే పంపించడం లేదు. ఈ సమస్య తెలంగాణలో మాత్రమే లేదు. జీవన్ రెడ్డి గారు నాది ఒక్కటే అప్పీల్. మీరు ఏదో విధంగా ప్రభుత్వాన్ని అనాలనుకుంటే, దాంట్లో మీరు సఫలం కాలేరు. మీకు స్కోప్ లేదు. మేము టైమ్ తీసుకొని కమీషన్‌ను పద్ధతి ప్రకారం చేసి Impecable data కలెక్ట్ చేసి, లీగల్ లుమినరీస్‌ను కాంటాక్ట్ చేసి అదే పద్ధతిలో మేము ముందుకు వెళుతున్నాము. ఆ ప్రకారంగా మీరు సమర్థిస్తామని అన్నారు. చాలా సంతోషం. ఏదో కోడిగుడ్డు మీద ఈకలు పీకి టి.ఆర్.ఎస్. ప్రభుత్వాన్ని బదనాం చేయాలనుకుంటే మాత్రం మీరు సక్సెస్ కాలేరని మనవి చేస్తున్నాను.

**శ్రీ టి. జీవన్ రెడ్డి:–** గౌరవ ముఖ్యమంత్రి గారు, నేను ఇంటరప్ట్ కావడం ప్రక్కన పెట్టండి. నేను న్యాయవాదిని. నాకు ఉండే ఆలోచన ప్రకారం నా Legal concept నాకు ఉంది. దయచేసి అడ్వకేట్ జనరల్ గారికి కాల్ ఫర్ చేయండి. ఈ హౌస్‌లో ఎప్పుడైనా ఏదైనా అనుమానం వచ్చినప్పుడు We can summon the Advocate-General. Let us summon the Advocate - General and take clarity. మీకు అనుమానం లేకపోయినా, మాకు అనుమానం ఉంది. ఇంత పెద్ద చట్టాన్ని రూపొందించు కుంటున్నప్పుడు ఇది మన బాధ్యత కాదా? Can any Court direct the Union Government to include in the IX Schedule? గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను విజ్ఞప్తి చేసేదేమంటే, ఈ రోజు సుప్రీంకోర్టులో లీగల్ స్క్రూటినీలో ఉన్నది తమిళనాడుకు సంబంధించిన అంశము. They can uphold it. That can become case law. No doubt in it. కానీ అది కేస్ లా అయినంత మాత్రాన ఈ రోజు 9వ షెడ్యూల్‌లో ఏ అంశాలు చేర్చాలనేది ఏ న్యాయస్థానము డైరెక్ట్ చేయలేదని చెప్పి అంటున్నాను. 9వ షెడ్యూల్ అనేది కేవలం రిజర్వేషన్‌కు మాత్రమే పరిమితం కాదు. 9వ షెడ్యూల్‌లో 89 అంశాలు ఇప్పటి వరకు చేర్చబడ్డాయి. ఇవన్నీ లీగల్ స్క్రూటినీలో నిలదొక్కుకున్నప్పుడు మాత్రమే ముందుకు వెళ్లగలుగుతాయని చెప్పగలుగుతాను.

నా ఉద్దేశం ఏమిటంటే ఈ ముస్లిం వర్గాలలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ఏవైతే ఉన్నాయో, వారికి అన్యాయం జరుగుతోంది. వారు దగా చేయబడుతున్నారు. వారు మరింత దగా చేయబడకుండా, వారికి సత్వరమే రిజర్వేషన్ ఫలాలు అందాలంటే ఒక్కటే మార్గము. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 9వ షెడ్యూల్‌లో ముందు చేర్పించండి. తదుపరి లీగల్ స్క్రూటినీలో నిలదొక్కుకునే విధంగా చర్యలు మీరు చేపట్టాలి. నేను వేరే ఉద్దేశంతో మాట్లాడ్డం లేదు. ఈ రోజు బి.సి. కమీషన్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారే వేశారు. సభ్యులందరూ కూడా వారి సూచన మేరకు, అని అంటే తప్పు అవుతుంది కావొచ్చు. The Commission, therefore, strongly recommends to provide additional 6% reservation for BC E Group thereby doubling to 10% reservation for BC A Group. ఇది వారు ఇచ్చిన నివేదిక. వారు ఇచ్చిన నివేదిక 10 శాతం పేర్కొంటుంటే, మీరు 12 శాతం మేము పెడుతున్నామని అంటే, Will it stand before the legal scrutiny? బి.ఎస్.రాములు గారి ఆధ్వర్యంలో ఏదైతే కమీషన్ మీరు వేశారో దీన్ని 12 శాతానికి పెంచే విధంగా, 8 శాతం అదనంగా చేసే విధంగా ఉండి ఉంటే సమర్థనీయముగా ఉంటుంది.

మన లోపాలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి అధికారులు తీసుకు వెళ్లారో లేదో తెలియదు కానీ బి.సి. కమీషన్ ఇచ్చే నివేదికలో 6 శాతం అధికం చేసే విధంగా ఇవ్వడం జరిగింది. ఈ రోజు కేంద్ర ప్రభుత్వానికి నివేదించినా, రేపు లీగల్ స్క్రూటినీలో న్యాయస్థానానికి వెళ్లినా ఏ విధంగా ఉండబోతోందో దయచేసి గమనించాలని కోరుతున్నాను. మేనిఫెస్టోలో పేర్కొన్నాము కాబట్టి 12 శాతానికి మేము నిలబడతామంటే, నిలబడండి మేము సమర్థిస్తాము. దానికి అనుగుణంగా మీరు కేసు సిద్ధం చేయండి.

దానికి అనుగుణంగా గణాంకాలు సిద్ధం చేయండి. దానికి అనుగుణంగా గణాంకాలు సిద్ధం చేయకుండా, దానికి భిన్నంగా ఉండి, 12 శాతం చేస్తామని అంటే ఏ విధంగా నిలదొక్కుకుంటుందో దయచేసి గమనించాలి. ముస్లిం రిజర్వేషన్ కానీ, ఎస్.టి. రిజర్వేషన్‌లు కానీ, ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్‌లకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, బి.సి. రిజర్వేషన్లు బి.సి. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్. జనాభా ప్రాతిపదిక మేరకు ఎస్.టి. ఈ రెండింటిని కలపడంలో మీ ఆంతర్యం ఏమిటో మాకు తెలియడం లేదు. రాజ్యాంగము ద్వారా, జనాభా ప్రాతిపదిక మేరకు ఎస్.టి.లకు రిజర్వేషన్‌ను కల్పించాల్సిన హక్కు ఉంది. ఈ మాట నేను అన్నది కాదు. ఈ రోజు నియోజక వర్గము పేర్కొనడమూ, గౌరవ మంత్రి జగదీష్ రెడ్డి గారు కూడా In united Andhra Pradesh only 6% reservation was there for S.Ts in Telangana. Due to formation of Telangana State the S.T population increased to 9%. ఇది వారు పేర్కొన్నది. As per the Constitution the reservation should be implemented to S.Ts on the basis of population.

**11.15 ఉ.** జనాభా ప్రాతిపదికన గిరిజనులకు రిజర్వేషన్ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి మూడు సంవత్సరాలైంది. కాయత లంబాడా తెగకు చెందిన వారిని, వాల్మీకి బోయ తెగకు చెందిన వారిని ఎస్.టి.లలో చేరుస్తామన్నారు. ముఖ్యమంత్రిగారు ఆనాడు పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు వడ్డెర కులానికి చెందిన వారిని కూడా ఎస్‌టిలలో చేర్చాలని కేంద్రానికి లేఖ వ్రాయడం జరిగింది. ఎస్‌టిలలో వడ్డెర కులాన్ని కూడా కలపాలని కోరుతున్నాను. ఇది రాష్ట్రప్రభుత్వ పరిధిలోని అంశం కాదు, ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశము. ఎస్.టి.లకు ఆరు శాతం మాత్రమే రిజర్వేషన్ ఉంది. జనాభా ప్రాతిపదికన పది శాతానికి పెంచవలసిన అవసరం ఉంది. తెలంగాణ ఏర్పడ్డప్పటి నుండి ప్రతి సంవత్సరం విద్య, ఉద్యోగ అవకాశాలలో గిరిజనులు నాలుగుశాతం రిజర్వేషన్‌ను కోల్పోతున్నారు. సంవత్సరానికి రెండు వేల మెడికల్ సీట్స్ అని అనుకుంటే మూడు సంవత్సరాలకుగాను 240 మంది గిరిజనులు మెడికల్ కోర్సు చదువుకునే అవకాశం కోల్పోయారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గిరిజన విద్యార్థులు ఆ అవకాశాన్ని కోల్పోయారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎస్.టి.లకు పది శాతం ఉండవలసిన రిజర్వేషన్ ఆరు శాతం మాత్రమే ఉంది. Without taking the Government of India purview into consideration. గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ కల్పించవలసిన అవసరం ఉంది. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా యాభై శాతానికి మించినా, జనాభా ప్రాతిపదికన పెంచుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. ముందుగా ఈ రోజు ఉన్న గిరిజనులు as on this day, STs who are enjoying the girijan status. For persons who are having ST status let them be given 10%. కేంద్ర ప్రభుత్వం ఆమోదించినా Let them also come and join. లంబాడా తెగకు చెందిన వారు మన పక్క రాష్ట్రంలో బిసి తెగకు చెందినవారుగా పరిగణిస్తున్నారు.

మన దగ్గర లంబాడా తెగకు చెందిన వారు తండాలలో, గూడేలలో, లోయలలో నివసిస్తున్నారు. వారి యొక్క వెనుకబాటుతనాన్ని దృష్టిలో పెట్టుకొని ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రతిపాదిస్తే ఆనాడు కేంద్రంలో ప్రధానమంత్రిగా ఉన్న శ్రీమతి ఇందిరా గాంధీగారు లంబాడా తెగలను ఎస్.టి.లలో చేర్చడం జరిగింది. అందువల్ల లంబాడా సోదరులు ఎస్.టి. రిజర్వేషన్ ఫలాలను పొందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వారికి ఆనాడు రిజర్వేషన్ కల్పించింది. ఈ చట్టాన్ని ఇంకా మెరుగైన రీతిలో ముందుకు తీసుకుపోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియ చేస్తున్నాను. కాయత లంబాడాలను, వాల్మీకి బోయలను ఎస్.టి లలో కలుపుతామన్నారు. సంతోషం . కాని వడ్డెర కులాన్ని కూడా కలిపితే బాగుంటుంది. వారు పూర్తిగా మట్టిపని మీద ఆధారపడి పొట్టకూటి కోసం ఊర్లు పట్టుకు తిరుగుతూ, బ్రతుకు వెళ్లదీస్తూ ఉంటారు. ముఖ్యమంత్రిగారు ఆనాడు పార్లమెంట్ సభ్యునికి ఉన్నప్పుడు కేంద్రానికి లెటర్ వ్రాయడం జరిగింది. Please get the Vaddera community also examined. ఈ మధ్య కాలంలో గిరిజనులకు కల్పించవలసిన పది శాతం రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ద్వారా Without taking the Union Government, మీరు చట్టం రూపొందించండి, దీనిని సభలో ఉన్న రాజకీయ పార్టీలు , సభ్య సమాజం ఆమోదిస్తుంది. లీగల్‌గా కూడా నిలదొక్కుకుంటుంది. దీనిని ఈ రోజు చట్టంగా అమల్లోకి తీసుకురాలేకపోతే గిరిజన సోదరులకు అన్యాయం జరుగుతుందని తెలియ చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు దళితులకు ఒక శాతం రిజర్వేషన్ పెంచుతామన్నారు, సంతోషం .

సమగ్ర కుటుంబ సర్వేకు అనుగుణంగా తెలంగాణలో దళిత జనాభా ప్రకారం 17.5 శాతం పెంచవలసి ఉంది. మీరు 15.4 శాతం నుండి 16 శాతానికి పెంచకుండా 17 శాతానికి పెంచాలని కోరుతున్నాను. ఎస్.సి.లను జనాభా ప్రాతిపదికగా తీసుకొని రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని కోరుతున్నాను. ఇది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశము. 1986లో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా

G.O.Ms. No. 167 ద్వారా ఎస్.సి., ఎస్.టి.లను వారి జనాభా 1981 సెన్సస్ ప్రకారంగా ఎస్‌సిలు 14.87శాతం మరియు ఎస్.టి.లు 5.9 శాతం ఉన్న దృష్ట్యా ఎస్.సి.లకు 15 శాతం, ఎస్.టి.లకు 6 శాతం రిజర్వేషన్ పెంచే విధంగా 1986లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆనాటి శాసనసభలో ఈనాటి ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు ఆ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనిని గౌరవ ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా పంపిస్తున్నాను. ఎస్.సి. రిజర్వేషన్‌ను 15 శాతం నుండి 17 శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అమలు చేసే అవకాశం ఉంది కాబట్టి తెలంగాణ ప్రభుత్వం దీనికి అనుగుణంగా చట్టం చేయాలని కోరుతున్నాను.

దానితో పాటు మన సమాజంలో దాదాపు 52 శాతం మంది బలహీన వర్గాల వారు ఉన్నారు. కాని వారు 25 శాతమే పొందుతున్నారు. ఈ రోజు ఎస్.సి., ఎస్.టి. మైనారిటీలో వెనుకబడ్డ వర్గాలకు వారి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నామా? తమిళనాడులో బలహీన వర్గాల జనాభా శాతానికి అనుగుణంగా రిజర్వేషన్ కల్పించారు. తమిళనాడులో Backward Class and Most Backward Class వారున్నారు. కాబట్టి 69 శాతం రిజర్వేషన్ ఉంది. మన రాష్ట్రంలో కుడా రిజర్వేషన్ 62 శాతానికి పెరుగుతున్న దృష్ట్యా బిసి జనాభా ఆధారంగా 25 శాతం కలిపితే We can go 87% ఈ రోజు కాంగ్రెస్ పార్టీ తరఫున We are welcoming it and we are for it.

దయచేసి పాజిటివ్ దృక్పథంతో ఆలోచన చేసి సమాజంలోని వెనుకబడ్డ వర్గాలు దళితులు, బలహీన వర్గాల వారు, అల్ప సంఖ్యాక వర్గాలు, ముస్లింలు, క్రిస్టియన్ మైనారిటీ సోదరులు, గిరిజనుల యొక్క అప్‌లిఫ్ట్‌మెంట్ కోసం ప్రభుత్వం తదనుగుణంగా చట్టాలు చేయాలి. ప్రభుత్వం నిర్మాణాత్మకంగా ఎక్కడైతే వ్యవహరిస్తుందో ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ పార్టీ వాటిని సమర్థిస్తుంది. చట్టాలు చేయడంలో నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా రాజకీయ కోణంతో చట్టాలు రూపొందిస్తే మాత్రం మేము దానిని ప్రజల దృష్టికి తీసుకుపోతామనీ ఆ బాధ్యత మా మీద ఉందని మనవి చేస్తున్నాను. ఇప్పటికే మూడు సంవత్సరాలు గడిచింది. మిగిలిన రెండు మూడు సంవత్సరాలలో అమలు చేయాలి. ముస్లింలలో సామాజిక ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాలకు చెందిన జనాభాకు అనుగుణంగా పన్నెండు శాతం రిజర్వేషన్ అమలు చేయలేకపోతే వారిని ఓటు అడిగే నైతిక హక్కు మీకు లేదని చెబుతున్నాను.

12.00 మ.

ఏ వర్గం వారిని ఆశల పల్లకిలో మనం ఊరేగించడం జరుగుతుందో, వారి ఆశలను తీర్చగలిగినప్పుడు మాత్రమే వారిని ఓటు అడిగే నైతిక హక్కు ప్రభుత్వంలో కొనసాగుతున్న ఆ రాజకీయ పార్టీకి ఉంటుంది. ఆనాడు అయిదు శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి సంకల్పించాము. అయిదు శాతం రిజర్వేషన్ అమలుకు ఆనాడు మేము ప్రయత్నం చేయడం జరిగింది. ఇవ్వాళ ముస్లిమ్ మైనారిటీలకు రిజర్వేషన్ని అందిస్తున్నామంటే అది కాంగ్రెస్ పార్టీ ఘనత అని చెప్పకతప్పదు. రాబోయే కాలంలో దానిని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారు? కేవలం శాసన సభ తీర్మానం ద్వారానే పరిమితం కాకుండా కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించే బాధ్యత మీ మీద ఉంది. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి, పన్నెండు శాతం రిజర్వేషన్ని అమలుచేయగలిగినప్పుడు మాత్రమే ముస్లిమ్స్ ఓట్లను అడిగే నైతిక హక్కు మీకు ఉంటుంది. గిరిజనులకు సంబంధించి, నేను ఇప్పుడు పేర్కొన్నట్లు ఆరు నుండి పది శాతం రిజర్వేషన్‌కు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చట్టం ద్వారా, మీరు వెంటనే అమలులోకి తీసుకురండి. ఎస్సీల జనాభాకు అనుగుణంగా 17.5 శాతం రిజర్వేషన్ ఉంది. రిజర్వేషన్ శాతాన్ని పెంచడానికి కేంద్రప్రభుత్వం యొక్క జోక్యం అవసరం లేదు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రిజర్వేషన్‌ను పెంచడానికి సంబంధించి చట్టం చేయడానికి రాష్ట్రప్రభుత్వానికి అధికారం ఉంది.1986లో, ఇప్పటి ముఖ్యమంత్రి గారు శాసన సభ్యునిగా ఉన్నప్పుడు, ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉండేవారు. అంతవరకూ 14 శాతం ఉన్న ఎస్సీ రిజర్వేషన్‌ను 15 శాతానికి పెంచడం జరిగింది, అట్లాగే గిరిజనులకు ఆరు శాతం రిజర్వేషన్‌ను కేటాయించారు. సమాజంలో ఉన్న బలహీన వర్గాల వారు ఆందోళన చెందుతున్నారు. ఈ రిజర్వేషన్ ప్రక్రియ వల్ల మేము ఏమవుతామో అని వారు ఆందోళన చెందుతున్నారు. వారు ఆందోళనకు గురి కాకుండా చూడాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు బీసీ కమీషన్ వేస్తామని అంటున్నారు. 52 శాతం బీసీ జనాభా ఉంది. వాళ్లు పొందుతున్న రిజర్వేషన్ 25 శాతం అధ్యక్షా. More than 27% అదనంగా పొందవలసిన ఆవశ్యకత ఉంది. మనం ఈ రిజర్వేషన్, 62 శాతం వెళ్తుందని భావిస్తున్నప్పుడు, ఎస్టీలకు సంబంధించి ఒక శాతం పెరిగినా, 53 ప్లస్ 27 అంటే మొత్తం తొంభై శాతం అవుతుంది. అందులో తప్పేమి లేదు. దయచేసి, ఆ విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. Though late before never, ఆలస్యం అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం వచ్చింది. మూడు సంవత్సరాల తరువాత కదలిక వచ్చింది. కేంద్రప్రభుత్వం మీద నెపం నెట్టి చేతులు

سماجی، تعلیمی و معاشی پسماندہ مسلمانوں کے لئے اعداد و شمار کی بنیاد پر تحفظات میں اضافہ کرنے کے لئے کئی موقعوں پر ہماری جماعت کی جانب سے ریاست اور مرکزی سطح پر اپنے مضبوط موقف کو پیش کیا جاتا رہا۔ ان سفارشات کے علاوہ سچر کمیٹی، رنگناتھ مشرا کمیٹی، سدھیر کمیٹی اور کندو کمیٹی کے بھی سفارشات موجود ہیں، اور تمام کمیشنوں کی یہ رائے ہے کہ مسلمان سب سے زیادہ تعلیمی و سماجی پسماندگی کا شکار ہیں۔ اس کو پیش نظر رکھتے ہوئے اور ہر پہلو کا جائزہ لیتے ہوئے حکومت کی ذمہ داری ہے کہ وہ اس بل کی منظوری کے بعد اس کی عمل آوری کو یقینی بنائے۔ بی سی۔ ای مسلمانوں کو جو موجودہ چار فیصد تحفظات مل رہے ہیں، ان سے 14 categories کے مسلمان استفادہ کر رہے ہیں، لیکن اس سے زیادہ مسلمان تحفظات سے محروم ہیں۔ بہتر یہ ہے کہ اس میں بل میں ترمیم کرکے مسلمانوں کو جو موجودہ چار فیصد تحفظات مل رہے ہیں، ان کا تحفظ کرتے ہوئے ماباقی مسلمان جو تحفظات سے محروم ہیں، ان کو بھی آٹھ فیصد تحفظات میں شامل کیا جائے۔ مشائخ، مغل، پٹھان، سید، عرب، ایرانی، شیعہ، میمن وغیرہ، یہ جتنے لوگ ہیں جو موجودہ چار فیصد تحفظات سے محروم ہیں، بل میں تھوڑی ترمیم کرتے ہوئے بی سی۔ ایف category کے ذریعہ ان کو بھی ان تحفظات سے استفادہ کا موقع ملنا چاہئے۔ اس کے خلاف سنگھ پریوار کے لوگ اگر چیلنج کریں گے تو چار فیصد اور آٹھ فیصد تحفظات دونوں کو نقصان ہوگا۔ اگر بی سی ایف category کے ذریعہ ان لوگوں کو تحفظات دئے جائیں گے تو کم از کم چار فیصد تحفظات کی حفاظت تو یقینی ہوگی۔ آج ہم دیکھتے ہیں کہ ہندوستان کی کئی ریاستوں میں تحفظات ہیں۔ خود کرناٹک میں تحفظات ہیں جہاں پر بی جے پی کی حکومت تھی، لیکن وہ کبھی بھی وہاں کے تحفظات میں رکاوٹ نہیں بنے، لیکن آج یہاں پر رکاوٹ بننے کی کوشش کرتے ہیں اور اعتراضات کرتے ہیں۔ ہندوستان کی سب سے بڑی اقلیت کے تحفظات اور اس کی ترقی کی مخالفت کو ہمیشہ اپنا شعار بنائے ہوئے ہیں، اور مخالفت کا کوئی معیار نہیں رکھا گیا۔ آپ ان کی ذہنیت کا اندازہ لگا سکتے ہیں کہ یہ کہتے ہیں کہ مسلمانوں کو تحفظات دئے گئے تو یہاں پر پاکستان بن جائے گا۔ آپ اندازہ کیجئے، مسلمان ہندوستان میں پیدا ہوئے، ہمارے آبا و اجداد یہاں پر پیدا ہوئے، ہم ہندوستانی ہیں، ہم جناح کے پیام کو نہیں مانتے، ہم ہندوستان کو اپنا مسکن سمجھتے ہیں، اس سرزمین سے محبت کرتے ہیں، لیکن آج بھی زہریلے خیالات رکھنے والے، مسلمانوں سے دشمنی رکھنے والے، جو غلطی سے اقتدار کے اعلیٰ عہدوں پر چلے گئے، وہ کہتے ہیں کہ مسلمانوں کو تحفظات مل جائیں تو پاکستان بن جائے گا۔ آپ بتائیے کہ ان کا ذہن کس طریقہ سے کام کرتا ہے۔ سب کو تحفظات مل سکتے ہیں، مہاراشٹرا میں مرٹھوں کو تحفظات دئے جاتے ہیں، گجرات میں پٹیلوں کو دئے جاتے ہیں، ہریانہ اور راجستھان میں جاٹوں کو دئے جاتے ہیں، وہ بھی اعلیٰ ذات کے لوگوں کو دئے جاتے ہیں، ہم کسی کے تحفظات کے مخالف نہیں ہیں، سب کو دینا چاہئے، لیکن جہاں مسلمانوں کی بات آتی ہے، تو ابتداء سے مسلم دشمنی جس جماعت کا شیوہ رہا ہے، اس جماعت کا طریقہ کار آج بھی یہی ہے۔ آج مسلمانوں کو تحفظات سماجی اور تعلیمی پسماندگی کے پیش نظر دئے جا رہے ہیں۔ آج اس کمیشن نے تفصیل سے تحقیقات کرکے یہ رپورٹ حکومت کے حوالے کی ہے۔ کرناٹک وغیرہ کسی مقام پر ان لوگوں کی طرف سے تحفظات کے سلسلہ میں کوئی رکاوٹ نہیں ہے، لیکن یہ لوگ یہاں پر رکاوٹ بن رہے ہیں۔ سپریم کورٹ نے پچاس فیصد کی جو حد مقرر کی، وہاں اس کو پار کرکے تحفظات دئے جا رہے ہیں، لیکن یہاں مسلمانوں کے لئے بارہ فیصد تحفظات پر آپ کو اعتراض ہوتا ہے۔ یہ اعتراض قابل غور ہے کہ آخر کیا بات ہے کہ اتنی مخالفت کی جا رہی ہے۔ کیا ہندوستان میں مسلمانوں کو ترقی کے مواقع نہیں ملنے چاہئیں؟ دستور میں تو تیقنات دئے گئے ہیں۔ ہر ایک کو تعلیمی آزادی، سماجی آزادی، ہر چیز کی آزادی کے دستور میں تیقنات دئے جاتے ہیں، لیکن دستور کی خلاف ورزی کرنے والے، دستور کے خلاف بات کرنے والے آج ڈنکے کی چوٹ پر زہریلے خیالات کا اظہار کرکے اپنی مسلم دشمنی کا ثبوت پیش کرتے ہیں۔ تو میں آپ سے کہوں گا کہ آج جو اعتراضات ہو رہے ہیں، ان کے بارے میں آپ ان کے ذہن کو سمجھیں اور ان تحفظات کو یقینی بنائیں، اور مضبوط انداز میں اقدامات کرتے ہوئے آگے بڑھیں۔ آج ہمارے اوپر اعتراضات ہوتے ہیں اور الزامات لگائیں جاتے ہیں۔ میں یہی بتانا چاہتا ہوں کہ یہ لوگ آج مسلمانوں کو غربت اور تعلیمی و معاشی پسماندگی میں مبتلا رکھنا چاہتے ہیں۔ کرناٹک میں پانچ سال تک آپ کی حکومت تھی، لیکن وہاں کے تحفظات پر آپ کبھی بھی رکاوٹ نہیں بنے، لیکن آج یہاں پر مخالفت کا منصوبہ بنا کر احتجاج اور اعتراض کرتے ہیں۔ میں آخر میں حکومت سے پھر ایک مرتبہ یہ گزارش کرنا چاہتا ہوں کہ جو چار فیصد تحفظات ہیں، ان کا تحفظ کرتے ہوئے آٹھ فیصد تحفظات میں ان مسلمانوں کو شامل کیجئے جو چار فیصد تحفظات سے محروم ہیں۔ چار فیصد تحفظات سے جو مسلمان استفادہ کر رہے ہیں، وہ 14 categories کے لوگ ہیں جو بی سی ای کے تحت استفادہ کر رہے ہیں، لیکن ابھی بہت سارے مسلمان ہیں جو تحفظات سے محروم ہیں۔ آپ آٹھ فیصد تحفظات کے لئے بی سی ایف category بنا کر ان کو تحفظات میں شامل کیجئے جو چار فیصد تحفظات سے محروم ہیں۔ یہ اگر ہوگا تو یقیناً سب کو فائدہ ہوگا اور سب اس سے استفادہ کریں گے۔ میں امید کروں گا کہ آپ حکومت کی طرف سے اس کو پیش نظر رکھ کر اس بل میں ایک جامع ترمیم لاتے ہوئے اس کو قبول کریں گے۔ مجلس اتحاد المسلمین اس بل کی تائید کرتی ہے اور امید کرتی ہے کہ آج حکومت اور سی ایم صاحب اس ترمیم کو قبول کرتے ہوئے چار فیصد تحفظات کی حفاظت کرتے ہوئے اور آٹھ فیصد تحفظات کے لئے بی سی ایف category بناتے ہوئے ماباقی مسلمانوں کو بھی اس بل سے استفادہ کرنے کا موقع فراہم کریں گے۔ شکریہ۔

12.20 మ. | **శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట)**:- అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన బిల్లులో రెండు ప్రధాన అంశాలు ఉన్నాయి. రాజ్యంగబద్ధంగా గిరిజన జనాభా శాతానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వారికి రిజర్వేషన్లను పెంచాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పెరిగిన గిరిజన జనాభకు అనుగుణంగా కాన్‌స్టిట్యూషన్ అబ్లిగేషన్ ప్రకారం రిజర్వేషన్లను పెంచాల్సిన అవసరం ఉంది. గిరిజనుల రిజర్వేషన్ల పెంపుకి సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు బి.జె.పి. పార్టీ తరఫున తాము పూర్తి మద్దతిస్తున్నాము. గిరిజన జనాభా అధికంగా ఉన్న ఈశాన్య, అనేక రాష్ట్రాల్లో ఎలాంటి శషభిషలు లేకుండా వారికి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన అవసరం ఉన్నది. గిరిజన రిజర్వేషన్లకు బి.జె.పి. వ్యతిరేకమని జరుగుతున్న విషప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో నమ్మకూడదని, గిరిజనుల రిజర్వేషన్లకు బి.జె.పి. పూర్తి స్థాయిలో మద్ధతు ఇస్తుందని పవిత్రమైన ఈ శాసనసభ ద్వారా తెలియజేస్తున్నాను. కావున, ఆ విషయాల్లో ఎటువంటి అనుమానాల్ని పెట్టుకోవద్దని రాష్ట్రంలోని గిరిజనులందరికి మనవి చేస్తున్నాను. ఆదిలాబాద్ లాంటి జిల్లాల్లోని కొన్ని గిరిజన తెగలను కూడా

రిజర్వేషన్లలో కలపాల్సి ఉంది. ఆదిలాబాద్ జిల్లాలోని జ్యోతిరావు పూలే సహచరులైన మాలే వర్గాన్ని రిజర్వేషన్లలో కలుపుతామని ప్రభుత్వ ప్రతినిధులు అనేకసార్లు చెప్పినప్పటికీ వారిని కలపలేదు. కావున, జ్యోతిరావు పూలే సహచరులను రిజర్వేషన్లలో కలపాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రాజ్యాంగ వ్యతిరేకమైన రిజర్వేషన్లను కూడా అదే బిల్లులో పెట్టడం దురదృష్టకరం. ఇది రాజ్యాంగ వ్యతిరేక రిజర్వేషన్ అనీ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పునే నేను వ్యక్తం చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ ప్రభుత్వం అన్ని వర్గాలతో స్నేహ భావంతో, సామరస్య ధోరణితో వ్యవహరించాల్సిన అవసరం ఉన్నది. రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో కాంగ్రెస్ పార్టీ మత పరమైన ముస్లిం రిజర్వేషన్లను బలవంతంగా ఇదే శాసనసభలో ప్రవేశపెట్టినప్పుడు ఇది న్యాయం కాదని, డా.బి.ఆర్. అంబేద్కర్ సూచించిన విధానాలకు వ్యతిరేకమని, రాజ్యాంగ వ్యతిరేకమని, మనది సెక్యులర్ దేశమని, మతం పేరుపై రిజర్వేషన్లను పెట్టకూడదని నేను వ్యతిరేకించినప్పటికీ, మా వాదన వినకుండా, ఖాతరు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోజు 4 శాతం రిజర్వేషన్లను తీసుకువచ్చిన సందర్భంలో, ఆ ముస్లిం రిజర్వేషన్లను రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం రెండు సార్లు కొట్టి వేసిన విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీకి సిన్సియారిటి లేదని చెబుతూ, హైకోర్టు కొట్టివేసిన ఆ 4 శాతం రిజర్వేషన్‌కి కొనసాగింపుగా మీరు రిజర్వేషన్స్‌ని 12 శాతానికి పెంచడం కొత్త వివాదానికి, రాజ్యాంగ వ్యతిరేక చర్యకు శ్రీకారం చుట్టారని తెలియజేస్తున్నాను. మత ప్రాతిపదికన..

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:-** అధ్యక్షా, ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక చర్యకు పూనుకుందని మిత్రులు కిషన్ రెడ్డి గారు చెప్పడం వాస్తవం కానందున ఆ విషయాన్ని రికార్డుల నుండి తీసేయాలి. హైకోర్టు జడ్జిమెంట్‌ను కూడా వారు మిస్‌కోట్ చేస్తున్నారు. ఆరోజు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు శాతం రిజర్వేషన్లకు వెళ్తే, మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని హైకోర్టు ధర్మాసనం కొట్టివేసిందే కానీ, మతపరమైన రిజర్వేషన్ అని కొట్టివేయలేదు. ఇవి మత పరమైన రిజర్వేషన్లు కానే కావని మేము కుండబద్దలు కొట్టినట్లుగా చెబుతున్నాము. It is not at all religious reservations. This enhancement of reservations to certain sections is purely based on socio-economic backwardness, which has been established by responsible Commissions. ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్స్ కోసమై ప్రయత్నించిన సందర్భంలో, వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్స్‌ని ఇవ్వొచ్చని హైకోర్టు చెప్పడం జరిగింది. వారు బిసి–ఇ గ్రూప్‌లో ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చారు. అదే పద్ధతిలో, అదే వెనుకబాటుతనం ఆధారంగా, అదే అనాలజీ, హైకోర్టు ఇచ్చిన సూచనను ఉపయోగించుకొని బిసి–ఇ గ్రూప్‌లో పెంచుతున్నామే కానీ మతపరంగా రిజర్వేషన్స్‌ని పెంచడం లేదు. బిల్లులో కూడా మతం మరియు కులం అనే పదం ఎక్కడా కూడా లేదు. ఈ విషయాన్ని కరెక్ట్ చేసుకోవాలని గౌరవసభ్యుడ్ని కోరుతున్నాను.

**శ్రీ జి.కిషన్ రెడ్డి:-** అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సభను తప్పుదారి పట్టిస్తున్నారు. సుధీర్ కమిటీ, బీసి కమిషన్ నివేదికలో ఏమి ఉందనే విషయాన్ని ఒకసారి చదువుకోండి. సుధీర్ కమిటీ రిపోర్ట్‌లో ముస్లిం వర్గాలకు రిజర్వేషన్ అని ఉన్నదా లేదా, ఆ బిసి కమిషన్ మీకు ఇచ్చిన నివేదికలో ఏమి ఉందో ఒక్కసారి చదువుకోండి. నాలుగు శాతం రిజర్వేషన్‌కి కొనసాగింపు అన్నప్పుడు ఆ నాలుగు శాతం రిజర్వేషన్లలో ఉన్న 14 తెగలు ఏ మతానికి సంబంధించిన వారనే విషయాన్ని ఒక్కసారి చదువుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:-** అధ్యక్షా, నాలుగు శాతం ఏదైతే హైకోర్టు పర్మిట్ చేసిందో వాళ్లు కూడా ఆ మతానికి చెందిన వాళ్లే, అందులో వింతేమీ లేదు. భిన్నత్వంలో ఏకత్వం అనే ప్రిన్సిపుల్‌తో దేశం ముందుకు వెళ్తున్న తరుణంలో ఇలాంటి వివాదాలు రావద్దంటే ఈ విషయాలను రాష్ట్రాలకు వదిలేయమని కేంద్రానికి చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మీరు డైరక్టుగా అంటే, I am the Leader of the House and I cannot keep silent. మీరు మీ పరిమితుల్లో మాట్లాడితే ఓకె, జీవన్‌రెడ్డి గారు కూడా ఒకట్రెండు సార్లు అలా చెప్పిన తరువాత మేము ఇంటర్‌ఫియర్ కాలేదు. ఇప్పుడు కూడా మేము ఇంటర్‌ఫియర్ కాము. కానీ, నేను మిస్ కోట్ చేస్తున్నట్లో, సభను తప్పు దోవ పట్టిస్తున్నట్లో చెబితే ఎలా, ఖచ్చితంగా ముస్లిం వర్గాల్లోని పేదల కోసమే సుధీర్ కమిషన్‌ను వేయడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు పోవాలి. పదకొండు సంవత్సరాల క్రితమే మేము ప్రజలకు చెప్పాము, ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టాము, అనేక బహిరంగ సభల్లో చెప్పాము. ఆ ప్రజల తీర్పునే మేము అమలు చేస్తున్నాము, చెప్పిన విధంగా రిజర్వేషన్లను అమలు చేయకపోతే తప్పు గానీ, అమలు చేయడం తప్పు కాదని, ఈ రిజర్వేషన్ల అంశాన్ని కొత్తగా తేలేదని కుండబద్దలు కొట్టినట్లు చెబుతున్నాను.

**12.30 మ.** (సభ్యులు డా.లక్ష్మణ్ గారు మాట్లాడేందుకు అవకాశం అడిగారు.)

**మిస్టర్ స్పీకర్:–** డా. లక్ష్మణ్ గారూ, మీరు క్లారిఫికేషన్ల సమయంలో మాట్లాడండి. కిషన్ రెడ్డి గారు మీ పార్టీ తరపున మాట్లాడడానికి మీకు అవకాశం ఇచ్చాము. మీరు మాట్లాడండి. లేదంటే వేరే పార్టీ వాళ్లకు అవకాశం ఇవ్వాల్సి వస్తుంది. కిషన్ రెడ్డి గారూ మీరు మాట్లాడండి.

(అంతరాయం)

**శ్రీ టి. హరీష్ రావు:–** కిషన్ రెడ్డి గారూ, మిమ్మల్ని మాట్లాడమని మైక్ ఇస్తుంటే, ఫ్లోర్ లీడర్‌గా మాట్లాడకుండా సభలో ఇదేం కొత్త సాంప్రదాయం చేస్తున్నారండీ. కనీసం మీ పార్టీలో మీకు కో–ఆర్డినేషన్ ఉండదా అండీ. మీ పార్టీలో మీకు కో–ఆర్డినేషన్ ఉండాలి. స్పీకర్ గారు పది సార్లు కిషన్ రెడ్డి గారూ, కిషన్ రెడ్డి గారూ అని పిలుస్తుంటే మీరు మాట్లాడకపోవడం అనేది ఏమి సంస్కృతండీ. మీరు ఏదైనా చెప్పాలనుకుంటే మీ సభా నాయకుడికి చెప్పండి. పార్టీ అన్నప్పుడు ఒక లైన్ ఉండాలి. కానీ, ఇదేం పద్ధతండీ.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, సభను తప్పు దారి పట్టిస్తున్నారని నేను అన్న మాట వాస్తవం. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషన్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌లోనే తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలలో సామాజికంగా, విద్యావరంగా వెనుకబడిన వర్గాలకు సంబంధించి పేపర్ అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వడం వంటివి చేస్తూ ఇది మత పరమైనది కాదంటే, నాకైతే అర్థం కావడం లేదు.

(అంతరాయం)

అసలు విషయానికి వస్తే, మత ప్రాతిపదికన ఏ వర్గానికైనా బీసీ కోటాలో రిజర్వేషన్ కల్పించాలంటే రాజ్యాంగంలో పొందుపరచినటు వంటి మౌలిక సూత్రాలకు విరుద్ధమని మనవి చేస్తున్నాను. ఏ మతానికి చెందిన పౌరులైనా వెనుకబడిన తరగతి క్రింద పరిగణించబడాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, క్లాజ్–4లో సూచించిన విధంగా వారిలో సామాజిక వివక్షత, విద్యావరమైన వెనుకబడినతనంతో కూడిన రెండు ప్రధాన ప్రాతిపదికల మీద మాత్రమే రిజర్వేషన్లు ఇవ్వాలి. ఆ విధంగా ఇక్కడ ఇవ్వలేదు. కానీ, ఈ రిజర్వేషన్ 12 శాతానికి పెంచాలని అనుకుంటున్నప్పుడు ముస్లిం సమాజంలో సామాజిక వివక్షత లేదు, కుల వ్యవస్థ లేదు, సామాజిక అసమానతలు లేవు. కానీ, ఈరోజు మతం ఆధారంగా వివక్షత ఏర్పడడం అనేది ఇస్లాంకు వ్యతిరేకం. ఇస్లాంలో కుల వివక్షత ఉండదు. ఈరోజు ఆర్థిక వివక్షత ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడానికి వీల్లేదు. సామాజిక వివక్షత ఆధారంగానే రిజర్వేషన్లు ఇవ్వాలి. సామాజిక వివక్షత ఉన్నదంటే ఇస్లాంకు వ్యతిరేకం. ముస్లింలలో కులాల పేరు మీద వివక్షత ఉన్నదంటే అది ఇస్లాంకు వ్యతిరేకము. తెలంగాణ ప్రాంతంలో ముస్లింలు అనేక సంవత్సరాల పాటు పాలకవర్గాల్లో ఉన్నారు. అనేక వందల సంవత్సరాలు ముస్లింలు తెలంగాణ ప్రాంతాన్ని పాలించారు. కాబట్టి, వాళ్లలో సామాజిక వివక్షత ఉండదు అనే విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో అట్టడుగున ఉన్న ముస్లిం వర్గాలు కూడా విద్యా పరంగా ముందున్నారు. సమాజంలోని ఇతర వెనుకబడిన వర్గాల కంటే అక్షరాస్యతలో చాలా ముందు ఉన్నారు. కేజీ నుండి పీజీ వరకు అనేక వందల ముస్లిం మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్ ఇక్కడ పని చేస్తున్నాయి. కాబట్టి, ముస్లింలకు పూర్తిగా విద్య అందుబాటులో లేదు, వాళ్లకు విద్య రావడం లేదని చెప్పడం కూడా వాస్తవం కాదు. మీ మిత్రులైనటువంటి వాళ్లకు కూడా అనేక ముస్లిం మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్ ఈ రాష్ట్రంలో ఉన్నాయి. మత పరమైన రిజర్వేషన్లకు సంబంధించి ఒక్క సారి హైకోర్టు ఇచ్చినటువంటి తీర్పును చదవమనండి. అందులో మత పరమైన రిజర్వేషన్లకు సంబంధించి అన్‌కాన్‌స్టిట్యూషనల్ అనే పదం ఉన్నదా లేదా అనేది చూడండి. కాంగ్రెస్ పార్టీ పెట్టిన 4శాతం రిజర్వేషన్ ఏదైతే మీరు ముందుకు తీసుకొస్తున్నారో దానిని హైకోర్టు రెండు సార్లు కొట్టేస్తూ, ఏ రకమైన తీర్పులిచ్చిందో ఒక్కసారి చదవాల్సిందిగా నేను మనవి చేస్తున్నాను. రాజ్యాంగ రూపకర్త అయినటువంటి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా ఈ మతపరమైన రిజర్వేషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వాళ్ల ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని మనవి చేస్తున్నాను. రాజ్యాంగ రూపకల్పనకు సంబంధించి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మైనారిటీ రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని చర్చ జరిగింది. ఆ చర్చ జరిగినప్పుడు 1949 సంవత్సరం మే నెల 25, 26 తేదీలలో రెండు ఉన్నత స్థాయి శిఖరాగ్ర సమావేశాలు ఢిల్లీలో జరిగాయి. మైనారిటీ రిజర్వేషన్లు ఏర్పడాలా వద్దా అనే విషయమై డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీకి ఒక ప్రముఖ వ్యక్తిని అధ్యక్షులుగా నియమించారు. రిజర్వేషన్లకు సంబంధించి ఆరోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు చాలా వివరంగా చెప్పారు. రిజర్వేషన్లు అనేవి సామాజిక వివక్షత, కుల వివక్షత నేపథ్యంలోనే ఉండాలనేది డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క ఆలోచన. కులాల మధ్య అంతరాలు తగ్గించడానికి అంబేద్కర్ రిజర్వేషన్ ప్రక్రియను ఏర్పాటు చేశారు. కులాల మధ్యలో అంతరాలు

తగ్గించడం కోసం, వివక్షత తగ్గించడం కోసం ఈ భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు అంబేద్కర్ గారు పెడితే ఈరోజు అది మతాలకు తీసుకొస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నాము. ఇది మంచిది కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంబేద్కర్ గారి నేతృత్వంలో భారత రాజ్యాంగ కమిటీ సమావేశం జరిగినప్పుడు ఆయన మత పరమైన రిజర్వేషన్లను పూర్తిగా వ్యతిరేకించారు. అంబేద్కర్ ఒక్కరు మాత్రమే వ్యతిరేకించలేదు. మైనారిటీ రిజర్వేషన్లు రాజ్యాంగంలో ఉండాలా వద్దా అనే విషయమై క్రిస్టియన్ నాయకుడైన వ్యక్తి ఎస్.సి. ముఖర్జీ నేతృత్వంలో ఛైర్మన్‌గా 50మంది సభ్యులతో ఉప సంఘం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఏర్పాటు చేశారు. అందులో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, అబ్దుల్ సలామ్ ఖాన్, సయ్యద్ ఆలీ జహీర్, మాజీ ప్రధాన మంత్రి నెహ్రూ, డా. పటేల్ వంటి అనేక మంది సభ్యులుగా ఉండి జూలై – ఆగస్ట్ 1947 సంవత్సరంలో అనేక సమావేశాలు నిర్వహించి ఏకగ్రీవంగా అందరూ మత ప్రస్థావనతో ఎలాంటి రిజర్వేషన్లు ఉండకూడదని ఒక అభిప్రాయానికి వచ్చి 25–26, మే నెల 1949 సంవత్సరంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఒక నివేదిక ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో మత పరమైన ప్రస్థావన లేనటువంటి రిజర్వేషన్లు ఉండాలే తప్ప మత ప్రస్థావనతో కూడిన రిజర్వేషన్లు ఉండకూడదు అనే నివేదికను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఇస్తే, మత పరమైన రిజర్వేషన్లకు అంబేద్కర్ గారు వ్యతిరేకమని రాజ్యాంగంలో చాలా స్పష్టంగా చెప్పారని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

**12.40 మ.** గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, టి.ఆర్.ఎస్. ప్రభుత్వం కానీ, కుల వివక్షత, కుల వ్యవస్థ లేనటువంటి, సామాజిక వెనుకబడినతనం లేనటువంటి, ముస్లిం సమాజంలో ఈ రోజు మీరు 94శాతం ప్రజలకు, 12శాతం రిజర్వేషన్లలో పోతున్నారు. ఈ రోజు తెలంగాణలో ఈ రేషియోలోనే కురవుతున్నారని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎమ్.ఆర్.ఓ కార్యాలయానికి బి.సి–ఇ సర్టిఫికెట్ కోసం వెళుతున్నప్పుడు సర్టిఫికెట్ ఇస్తున్నారా, లేదా అనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. ఈ రిజర్వేషన్‌లు కొత్తది కాదని, గతంలో ఉన్న వాటికి కొనసాగింపని చాలాసార్లు ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఈ విధంగా చేయడం పెద్ద చారిత్రాత్మకమైన తప్పిదమౌతుంది. ముస్లిం రిజర్వేషన్లకు సంబంధించి ఇంతకు మునుపు చెప్పినట్లు, ఈ విషయాలను న్యాయస్థానాలు కొట్టివేశాయి.

(బెల్)

నేను ఒక్కడినే సభలో వాస్తవాలను చెప్పేది.

(సభలో నవ్వులు)

కనుకనే కనీసం నన్ను మాట్లాడనివ్వండి. సుప్రీం కోర్టు, రాష్ట్ర హైకోర్టు నాలుగు శాతం రిజర్వేషన్‌ను కొట్టివేసినప్పుడు, 25.03.2010నాడు సుప్రీం కోర్టు తాత్కాలికమైన స్టే ఇచ్చింది. ఆరోజు సుప్రీం కోర్టు ప్రభుత్వానికి కొన్ని విషయాలను తెలిపింది. సభ్యులు ఆ విషయాలను తెలుసుకోవాలని నేను తెలియజేస్తున్నాను. ముస్లిం విద్యార్థులు వివిధ కోర్సుల్లో మొదటి, రెండు సంవత్సరాల్లో చదువుతున్నప్పుడు, ఈ రిజర్వేషన్లను కొట్టివేస్తే, చదువుకుంటున్నటువంటి విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం జరుగుతుంది, కనుక హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వమని సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీం కోర్టు స్టే ఇస్తున్నప్పుడు తెలిపిన విషయమేమంటే, "The Act passed by the Andhra Pradesh Legislature giving 4% reservation to Group (E) of the Backward Classes was challenged before the High Court and the same was struck down by the High Court on various issues. As several Constitutional issues were involved in these appeals, as an interim measure we direct that for the time being, reservation of 4% be extended first to the 14 categories mentioned in Scheduled appended to the A.P. Reservation Act in favour of socially, economically and educationally backward classes of Muslims i.e, Act 26/2007. Excluding creamy layer this is temporary measure till the matter is finally decided." అందులో తాత్కాలికమైన ప్రాతిపదికన సుప్రీం కోర్టు స్టే ఇచ్చింది. దాని పేరుపై 2010 నుంచి 2017వరకు కూడా ఆ రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి. అదే విధంగా అందులో ఏమి చెప్పారంటే, రాజ్యాంగపరమైన అంశాలు ఇమిడి ఉన్నందున, ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం సరిపోదు. కనుక Constitutional Bench కి రెఫర్ చేసింది. Constitutional Bench constitute అయి రేపో, మాపో వాదనలు కూడా ప్రారంభం కావచ్చు.

(బెల్)

MR.SPEAKER:- Please conclude.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** ముఖ్యమంత్రి గారు, 107 సమావేశాల్లో మాట్లాడారనే ఒక మాటను పదే పదే చెబుతున్నారు. తప్పులేదు మీరు మాట్లాడాలి, అది మీ పాలసీ. అదే విధంగా మేనిఫెస్టోలో పెట్టారని అంటున్నారు. అదేవిధంగా మీరు 107 మీటింగుల్లో మాట్లాడితే, కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మా పార్టీ107వేల మీటింగుల్లో మాట్లాడాము.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం)

ఏమనంటే, మత పరమైన రిజర్వేషన్లు ఉండకూడదు. సామాజిక వివక్షత ఆధారంగా పేదవారందరికీ, అంటే ముస్లిం సోదరులకి రిజర్వేషన్ పెట్టడం తప్పు లేదు. కానీ, సామాజిక వివక్షత ఆధారంగా రిజర్వేషన్లు ఉండాలి, తప్ప పేదరికం ఆధారంగా రిజర్వేషన్లు తీసుకురావచ్చు తప్ప, సామాజిక వివక్షత లేని ముస్లింలకు, సామాజిక వివక్షతతో కూడిన రిజర్వేషన్లను ఇవ్వడం తప్పు అంటున్నాము. ఈ రోజు B.C. Finance Corporation, Minorities Corporation, Minorities Educational Institutions, Minorities Welfare, B.C. Welfare లలో అనేక రకాలుగా, రాష్ట్రంలో confusion ఏర్పడే అవకాశం ఉంది. ఈ విషయంలో కూడా క్లారిటీ తెచ్చుకోవాలి. ఎందుకంటే, నేను ఒక విషయాన్ని మనవి చేస్తాను.

(బెల్)

MR.SPEAKER:- Please conclude.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** ఒక గెజిట్ పబ్లికేషన్ గురించి చెబుతున్నాను. ఈ విషయంలో బి.సిలకు అన్యాయం జరగదని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. కానీ, బి.సిలకు అన్యాయం జరుగుతుందని నేను సభలో అంటున్నాను. అన్యాయం ఏ రకంగా జరగలేదో చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను. ఇది తెలంగాణ గెజిట్ పబ్లికేషన్ అధ్యక్షా. ఇది హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించిన గెజిట్ పబ్లికేషన్ అధ్యక్షా. ఇందులో హైదరాబాద్ సిటీలో 150 సీట్లలో, 33శాతం అంటే, 50 సీట్లు బి.సిలకు రిజర్వ్ చేశారు. ఆ 50 సీట్లలో నాలుగు శాతం రిజర్వేషన్ పేరు మీద, బి.సి.యేతరులు 30 సీట్లు గెలిచారు. ఈ విధంగా జరగడం న్యాయమా, అన్యాయమా అనే విషయం ఈ ప్రభుత్వం చెప్పాలి. ఈ రోజు ప్రభుత్వం బి.సిలను ఉద్ధరిస్తామని అంటున్నారు. బి.సిల్లో రాజకీయంగా పైకి రావాలనే ఆకాంక్ష పెరుగుతున్నప్పుడు.....

(బెల్)

MR.SPEAKER:- Please conclude.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** రాజకీయంగా పైకి వచ్చేందుకు ప్రోత్సహించమని చాలా మంది మిమ్మల్ని కూడా కలుస్తుంటారు. కనుక వారిని పైకి తెచ్చేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నప్పుడు, హైదరాబాద్ సిటీలో జి.హెచ్.ఎమ్.సిలో 150 సీట్లలో 50 సీట్లు బి.సిలకు ఇస్తే, వాటిలో 30సీట్లు బి.సి.యేతరులు గెలిచారు. ఈ విషయాన్ని పరిశీలించాలని తెలంగాణ గెజిట్ పబ్లికేషన్ను మీకు అందిస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:–**చివరి ఒక్క నిమిషం. Please conclude.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** దేశంలో అత్యధికమైన మత ప్రాతిపదిక రిజర్వేషన్లు నాలుగు శాతం మన వద్దనే ఉన్నాయి, ఎక్కడా కూడా ఈ విధంగా లేవు. తమిళనాడు రాష్ట్రంలో 3.50శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయి. పదే పదే తమిళనాడు రాష్ట్రం గురించి మాట్లాడుతున్నందున ఈ విషయాలను తెలియజేస్తున్నాను. తమిళనాడులో ఉన్న ముస్లిం రిజర్వేషన్లు, క్రిష్టియన్ రిజర్వేషన్లు రెండు కలిపి......

**మిస్టర్ స్పీకర్:–** చివరి ఒక్క నిమిషం. Please conclude.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** నిన్న ముఖ్యమంత్రి గారు బి.ఏ.సి సమావేశంలో, ఎంత సేపైనా రాత్రి వరకైనా మాట్లాడమని చెప్పారు. మీ సమక్షంలోనే బి.ఏ.సి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

**మిస్టర్ స్పీకర్:–** ఒకటి, రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

(టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం )

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** తమిళనాడులో ముస్లిం జనాభా 5.86శాతం, క్రిష్టియన్ జనాభా 6.12శాతం, ఇద్దరికీ కలిపి 12శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారు. ఇద్దరికీ కలిపి 12శాతం రిజర్వేషన్స్ ఉంటే, ముస్లింలకు 3.5శాతం ఇచ్చారు. ఈ విషయాలు సభ్యులకు తెలియాలి, కనుక వీటన్నిటినీ తెలియజేస్తున్నాను.

(టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం)

నేను వాటిని డిఫర్ చేయడం లేదు, మాట్లాడడం లేదు. ఈ రోజు జెడ్.పి.టి.సి లు, సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్స్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ ఛైర్మన్, కార్పొరేటర్లల్లో, బి.సిలకు అన్యాయం జరుగుతోందా, జరగడం లేదా అనే విషయాన్ని, ఈ ప్రభుత్వం గుండె మీద చేయి పెట్టుకుని ఆలోచన చేయాల్సిందిగా నేను కోరుతున్నాను.

**12.50 మ.** ఎస్.టి రిజర్వేషన్ బిల్లు చాలా ప్రముఖమైనది. ఎస్.టిలకు రిజర్వేషన్ అనేది రాజ్యాంగబద్ధంగా రావల్సినటువంటి హక్కు. హైకోర్టు తీర్పు ప్రకారం మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకం. ఈ రెండు ఒకేసారి కలిపి బిల్లులో పెట్టారు. మీరు గిరిజనులకు న్యాయం చేస్తున్నారో, అన్యాయం చేస్తున్నారో ఆలోచన చేయండి. ఒకటేమో కాన్స్టిట్యూషనల్ రైట్ ట్రైబల్స్‌కు ఇస్తున్నారు. హైకోర్టు తీర్పు ప్రకారం ముస్లీమ్ రిజర్వేషన్లు అన్‌కాన్స్టిట్యూషనల్ అవుతుంది. అటువంటి రెండు బిల్లులను ఏకకాలంలో పెట్టడమనేది, ఎంత మాత్రం సమంజసమో ఈ ప్రభుత్వమే చెప్పాలి. ఈ రోజు దీనిని హైకోర్టు కొట్టేసింది. సుప్రీమ్ కోర్టు టెంపరరీ బేసిస్‌లో స్టే ఇచ్చింది. 4శాతం రిజర్వేషన్ను, 12శాతంగా చేయడంతో ఇది ఏ

రకంగా కోర్టులో నిలబడుతుంది. సుధీర్ కమిటి రిపోర్టు తప్పుల తడకగా ఉన్నది. మీరు అందులో పూర్తిగా మతం పేరిట వివరాలు సేకరించారు. జనాభా ప్రాతిపదికన దామాషా పద్ధతిలో గిరిజనులకు ఇచ్చినటువంటి రిజర్వేషన్‌ను, ముస్లీం మతపరమైనటువంటి బిల్లుతో పెట్టడం అనేది న్యాయ సమ్మతం కాదు. జన సమ్మతం కాదు. గిరిజన సమ్మతం కాదు. గిరిజనులకు ఉండేటువంటి హక్కుకు మనం ఎక్కడ కూడా ఆటంకం కలుగకుండా చూడాల్సిన అవసరం ఉన్నది.

**మిస్టర్ స్పీకర్:–** కిషన్‌రెడ్డిగారు, ఇన్నిసార్లు చెప్పినా కూడా మీరు ఇంకా మాట్లాడుతున్నారు. లాస్ట్ ఒక్క నిమిషం మాట్లాడండి.

**శ్రీ జి.కిషన్‌రెడ్డి:–** సార్, మాట్లాడనివ్వండి. నేను వ్యతిరేకంగా ఏమైనా మాట్లాడుతున్నానా? సబ్జెక్ట్ కాకుండా మాట్లాడుతున్నానా, మాట్లాడనివ్వండి.

**మిస్టర్ స్పీకర్:–** రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

**శ్రీ జి.కిషన్‌రెడ్డి:–** అధ్యక్షా, ముస్లీమ్‌లలో కూడా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు ఉన్నారు. వాళ్లు అభివృద్ధి చెందడానికి సమగ్రమైనటువంటి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. దానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్ధతు ఇస్తుంది. మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టండి. మైనారిటీ గురుకుల హాస్టళ్లు పెట్టండి. వాళ్ల సంక్షేమం కోసం కృషి చేయండి. షాదీ ముబారక్‌లు చేయండి. మనమందరం ఉన్నాము. నేను కూడా వెళ్లి చెక్ చేస్తున్నాను. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి గారు యోగీ ఆదిత్యనాథ్ కూడా ముస్లీం అమ్మాయిలకు ఈ రోజు చాలా పెద్ద ఎత్తున వివాహాలు చేయిస్తూ, ఆర్థిక సహాయాన్ని చేస్తున్నారు. ప్రభుత్వ ఖర్చుతో వివాహాలు చేయడమే కాకుండా ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఆ రకంగా చేయడం తప్పు కాదు. ఆ రకంగా అందరికి సహకారం అందించాలి.

**మిస్టర్ స్పీకర్ః–** షకీల్ గారు మీరు మాట్లాడండి.

(కొంత మంది బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం)

కిషన్‌రెడ్డిగారు ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

**శ్రీ జి.కిషన్‌రెడ్డిః–** అధ్యక్షా, హిందువా, క్రిష్టియనా, ముస్లీమా, అనేటువంటి వివక్షత లేకుండా వాళ్ల యొక్క ఆర్థిక రాజకీయ పరమైనటువంటి విషయాలలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ కోరుతోంది. రిజర్వేషన్ క్యాటగిరిలో రానటువంటి అనేక కులాలు ఉన్నాయి. ఆర్థికంగా వెనుకబడినటువంటి వర్గాల వారందరికీ ఒక స్పెషల్ క్యాటగిరి క్రింద రిజర్వేషన్ కల్పించండి. అన్ని వర్గాల ప్రజలు హర్షిస్తారు. అంతే తప్ప మతం పేరు మీద రిజర్వేషన్ ఇవ్వడం మంచిది కాదు. ఈ రోజు బి.సి. రిజర్వేషన్ విషయం చూస్తే చాలా బాధ కలుగుతోంది. బి.సి. కమీషన్ ఎవరి కోసం ఏర్పాటు చేశాము? 52 శాతం బి.సి. పాపులేషన్ ఉన్న బి.సి.ల గురించి బి.సి. కమీషన్ పట్టించుకోలేదు. వాళ్ల రిజర్వేషన్‌ను పెంచాల్సినటువంటి అవసరం ఉన్నది. అది పెంచలేదు. ఈ బిల్లుతో పాటే బి.సి. బిల్లును కూడా ఒకేసారి తీసుకొచ్చి ఉంటే బాగుండేది. కానీ, ఆ రకంగా తీసుకు రాకుండా ప్రభుత్వం బి.సి.లను నిర్లక్ష్యం చేసింది.

**మిస్టర్ స్పీకర్ః–** షకీల్‌గారు మీరు మాట్లాడండి.

جناب شکیل (Janab Shakil): اسپیکر صاحب! سب سے پہلے تو میں تہہ دل سے آپ کا شکریہ ادا کرنا چاہ رہا ہوں اور کہنا چاہ رہا ہوں کہ آج کا تاریخی دن تلنگانہ کی تاریخ میں سنہرے لفظوں میں لکھا جائے گا۔ تلنگانہ ریاست اور تلنگانہ حکومت کا جو فیصلہ ہے، پچھڑے پسماندہ طبقات کو تحفظات دینے کا سی ایم کے سی آر صاحب کا جو فیصلہ ہے، وہ واقعی قابل ستائش ہے۔ آج ریاست تلنگانہ کے جتنے بھی غریب لوگ ہیں، جتنے بھی پسماندہ طبقات ہیں، وہ سی ایم صاحب کے اس فیصلہ کو کبھی فراموش نہیں کر پائیں گے اور کبھی بھول نہیں پائیں گے۔ صاحب! سب سے بڑی بات یہ ہے کہ۔۔۔۔ اسپیکر صاحب! مجھے بہت تکلیف ہو رہی ہے۔ کل تو میں یہ پوچھنا چاہ رہا ہوں کہ کیا مسلمان ہندوستانی نہیں ہیں؟ کیا مسلمان ہندوستان میں نہیں ہیں؟ کیا مسلمان ہندوستانی نہیں ہیں؟ کیا یہ صاحب یہ فرقہ پرستی کی حد ہے۔ دیکھئے صاحب! ہم بار بار بولتے ہوئے آ رہے ہیں کہ یہ تحفظات پسماندہ لوگوں کے لئے ہیں، economically backward لوگوں کے لئے یہ تحفظات رکھے جا رہے ہیں۔ یہ کوئی مسلمانوں کے تحفظات نہیں ہیں، جتنے بھی پچھڑے طبقات ہیں، ان کے لئے یہ تحفظات کا بل رکھا گیا ہے۔ ان فرقہ پرست لوگوں کی طرف سے بار بار کہا جا رہا ہے کہ یہ religious reservations ہیں، جبکہ سی ایم صاحب اسمبلی میں بار بار بول رہے ہیں کہ ہم کوئی religious reservations نہیں رکھ رہے ہیں، یہ backward classes کے تحفظات ہیں۔ پسماندہ حالت میں جو طبقات ہیں، ان کے لئے یہ تحفظات رکھے جا رہے ہیں۔ پھر بھی بار بار مسلمانوں کی بات کرنے سے آج واقعی بہت تکلیف ہو رہی ہے کہ آزادی کے اتنے سال کے بعد بھی۔۔۔۔ اسپیکر صاحب! جو بہترین فیصلہ ہمارے سی ایم صاحب کا ہے، آج تلنگانہ کی تمام عوام اس کو پورے ہندوستان میں ایک بہترین فیصلہ، جتنی بھی ریاستوں کے لئے۔۔۔۔

(బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం)

(కొంత మంది బి.జె.పి. సభ్యులు "మత పరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకం"," down with vote bank politics" అనే ప్ల కార్డులు ప్రదర్శించారు)

**మిస్టర్ స్పీకర్ః–** ముందు ఆ ప్ల కార్డులు ప్రదర్శించడం బంద్ చేయండి. కిషన్ రెడ్డిగారు రెండు నిమిషాల్లో పూర్తి చేయండి. ప్ల కార్డులను బయటకు పంపించండి. ప్రభాకర్‌గారు ప్ల కార్డులన్నీ బయటకు పంపించండి.

(అంతరాయం)

**శ్రీ జి.కిషన్‌రెడ్డి:–** పంపించండి, మేము బయపడతామా, ఎవరిని బయపెట్టిస్తున్నారు. బయటకు పంపిస్తామంటే ఎలా? అవకాశం వస్తే విధానసభలో మాట్లాడుతాము. అవకాశం ఇవ్వకపోతే జనసభలో మాట్లాడుతాము. ఎవరికి భయపడే ప్రశక్తే లేదు.

**మిస్టర్ స్పీకర్:–** కిషన్‌రెడ్డి గారు అవకాశం ఇవ్వలేదని చెప్పి ఇన్ని మాటలు మాట్లాడడం కరెక్ట్ కాదు. కిషన్ రెడ్డిగారు రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

**శ్రీ జి.కిషన్‌రెడ్డి:–** అధ్యక్షా, బిసి కమీషన్ ఇచ్చినటువంటి నివేదిక ప్రకారం బిసిలకు 6శాతం రిజర్వేషన్ పెంచాలంటే మీరు 8శాతం పెంచారు. ఎందుకు పెంచారో చెప్పాలి కదా. సుధీర్ కమిటి ఏమి చెప్పింది? బిసి కమీషన్ ఏమి చెప్పింది? ఎంత పెంచమన్నారు. మీరు రాసినటువంటి బిల్లులోనే, మీరు 6శాతం రిజర్వేషన్ పెంచుతున్నారని చెప్పి రాసి ఈ రోజు దాన్ని 12శాతం ఎందుకు చేశారు. మొత్తం పాపులేషన్ అందరికి వర్తించే విధంగా ఇచ్చారు. ప్రభుత్వం ఈ రిజర్వేషన్లు కొనసాగించాలనుకుంటుందా లేదా? మేము గిరిజనులకు సపోర్ట్ చేస్తాము. మత పరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తాము. ఇది న్యాయ స్థానంలో నిలబడదని మరొక్కసారి మనవి చేస్తున్నాను. సుధీర్ కమిటి నివేదిక న్యాయ స్థానంలో నిలబడదు. బిసి కమీషన్ రెకమెండేషన్ న్యాయ స్థానంలో నిలబడదు. మతపరమైన రిజర్వేషన్ న్యాయ స్థానంలో నిలబడదు. రెకమెండేషన్ చేసిన దానికంటే ఎక్కువగా మీరు పెంచి రిజర్వేషన్ ఇస్తున్నారు. ఇది కూడా న్యాయ స్థానంలో నిలబడదు. సుప్రీమ్ కోర్టులో వాదనలు జరగాల్సినటువంటి పరిస్థితుల్లో సబ్‌జ్యూడీస్ అయినటువంటి ఈ రిజర్వేషన్లను 4శాతం నుంచి 12శాతం పెంచడం న్యాయస్థానంలో నిలబడదు. మీరు ముందే నిర్ణయించుకోండి. ఇదే శాసనసభలో 12శాతం రిజర్వేషన్ ఇస్తామని ముఖ్యమంత్రి గారు ప్రసంగంలో చెప్పారు. గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. మీరు ముందే నిర్ణయించుకొని తూతూ మంత్రంగా సుధీర్ కమిటీ రిపోర్టు అని, తూతూ మంత్రంగా దీని కోసమే బిసి కమీషన్‌ను ఆదరాబాదరాగా చేసి నివేదిక తెప్పించుకున్నారు.

**1.00 మ.** (బి.జె.పి. శాసన సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** గౌరవ సభ్యులు షకీల్ గారు మీరు మాట్లాడండి.

جناب شکیل (Janab Shakil): اسپیکر صاحب! تلنگانہ ریاست کا آج کا یہ تاریخی فیصلہ ہے۔ ہمارے محترم سی ایم کے سی آر صاحب کا آج کا یہ تاریخی فیصلہ ہے۔ میں اپنے آپ کو بہت ہی خوش نصیب MLA سمجھ رہا ہوں۔ اللہ اور اس کے رسول کے بعد کے سی آر صاحب کے رحم و کرم سے آج میں ایم ایل اے بنا۔ نئی ریاست تلنگانہ میں آج یہ تاریخی فیصلہ لیا جا رہا ہے۔ یہ پورے ہندوستان میں ایک اہم فیصلہ ہے جو تمام ریاستوں کے لئے ایک مثال بن کر رہے گا۔ یہاں پر بار بار گفتگو کی جا رہی ہے کہ یہ Muslim based reservation ہے۔ Let me tell you Speaker Sir. This is not a Muslim based reservation. شکیل سے سی ایم صاحب بار بار بول رہے ہیں کہ we are proposing reservation for Backward Classes. پسماندہ لوگوں کے لئے تحفظات propose کر رہے ہیں۔ ہندوستان میں پسماندہ حالت میں کئی قومیں ہیں، جن میں مسلمان بھی ایک قوم ہے۔ ابھی بی جے پی لیڈرس بتا رہے تھے کہ differences in the religion ہیں۔ مسلمانوں میں سید، مغل، شیخ کا فرق نہیں ہے بول رہے ہیں۔ کیا صاحب ہندوؤں میں یہ فرق ہے؟ کرسچنس میں یہ فرق ہے؟ کوئی مذہب میں نہیں ہوتا۔

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** దయచేసి రెండు నిమిషాలు ఇవ్వండి, కన్‌క్లూడ్ చేస్తాను.

**మిస్టర్ స్పీకర్:–** కిషన్ రెడ్డి గారు క్లారిఫికేషన్స్‌లో అడగండి. Please resume your seats.

SRI SHAKIL :- You see Quran. You see Bible. You see Bhagavad Geetha. All these Religious Books say that all are equal.

تمام مذہبوں نے یہی کہا۔ لیکن کسی مذہب میں فرق ہیں بول کر نہیں بول رہے ہیں۔ زمینی حالت دیکھئے، آج جو لوگ زمین پر جی رہے ہیں، اوپر والے نے کہا کہ تو زمین والوں پر رحم کر، میں تجھ پر رحم کروں گا۔ جو زمینی حقیقت ہے، جیسا اتنے سارے communities and religions ہندوستان میں ہیں، ان میں سے ایک اسلام مذہب بھی ہے۔ مسلمانوں میں بھی کئی لوگ backward ہیں۔ صاحب میں آپ کو بتانا چاہ رہا ہوں کہ۔۔۔

The 1st BC Commission headed by Kaka Saheb Kalekar was constituted on 29.01.1953 and it submitted its Report on 30.03.1955. It identified 20,399 castes and communities and 837 most backward communities. Regarding Muslims, it says that there were a number of communities in the Muslims that were suffering from social inferiority in their own Society and consequent educational backwardness.

Thereafter, the 2nd BC Commission headed by B.P.Mandal was appointed on 01.01.1979 and it submitted its Report on 30.12.1980. It identified 3,743 backward castes and as many as 82 Social Groups among Muslims were identified as OBCs. Thereafter, the former Governments have neglected all the Commission Reports during the last 60 years. In 1980 Gopal Singh Committee was formed. It submitted its Report on 14th June, 1983. It identified that Muslims and Neo Buddists as educationally backward Minorities at the National Level. The Gopal Singh Committee said ……..

(INTERRPUTIONS FROM THE MEMBERS BELONGING TO BJP)

(మత పరమైన రిజర్వేషన్లకు రాజ్యాంగము వ్యతిరేకము అనే నినాదాలతో కూడిన ప్ల–కార్డులను భారతీయ జనతా పార్టీ శాసన సభ్యులు సభలో ప్రదర్శించారు.)

**మిస్టర్ స్పీకర్:–** ఇలా అంతరాయం కలిగించడం మంచిది కాదు. I am requesting you to withdraw the protest.

కిషన్ రెడ్డి గారు మీ బి.జె.పి. గౌరవ సభ్యులకు 40 నిమిషాల సమయం ఇచ్చాము. In Democracy, demonstration of placards will not be right. ప్ల-కార్డుల ప్రదర్శన మంచి సంప్రదాయం కాదు. వెంటనే వాటిని తొలగించి, దయచేసి కూర్చోండి. Please resume your seats.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్ష, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారికి మాట్లాడ్డానికి మీరు చాలా సమయం ఇచ్చారు. వారు చెప్పాల్సింది అంతా చెప్పారు. స్పీకర్ గారు, ఒక్కొక్క నిమిషం చొప్పున 5 సార్లు మీరు అపీల్ టైమ్ ఇచ్చిన తరువాత, వారు చెప్పాల్సింది అంతా చెప్పిన తరువాత కూడా ఇతర పక్షాలను మాట్లాడనీయకుండా ఈ రకంగా సభను అంతరాయ పరచడం, ప్ల-కార్డులను సభలోకి తీసుకు వచ్చి సభా సంప్రదాయాలను తుంగలో తొక్కడము మంచి పద్ధతి కాదు. ఇలాంటి సంఘటనలను నేను ఈ సభలో ఎప్పుడు కూడా చూడలేదు. పోయిన సారి కిషన్ రెడ్డి గారు నాకు రాత్రి అంతా నిద్ర పట్టలేదు. నేను పశ్చాత్తాప పడుతున్నాని వారు చెప్పారు. తిరిగి మీరు మళ్లీ మరొక్కసారి అలాంటి తప్పు చేయకూడదని కోరుకుంటున్నాను. ఈ సభలో మనం ఇద్దరం చాలా రోజుల నుంచి కలిసి ఉన్నాము. మళ్లీ ఒక్కసారి ప్రాయశ్చిత్తం పడే పరిస్థితి తెచ్చుకోకండి. దయచేసి మీరు కూర్చొని ఇతర సభ్యులు కూడా మాట్లాడే విధంగా గౌరవించండి. దయచేసి వారు కూర్చొని సహకరించాల్సిందిగా మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాను. వారు వెంటనే ప్ల-కార్డులను కూడా తొలగించాలని కోరుతున్నాను.

MR. SPEAKER: I am also appealing. I am requesting all the Members. కిషన్ రెడ్డి గారు మీకు కావలసినంత సమయం ఇచ్చి, 4, 5 సార్లు కన్‌క్లూడ్ చేయాలని చెప్పాము. ప్ల-కార్డులను ప్రదర్శించడము అనేది మంచి సంప్రదాయం కాదు. ఈ విషయం మీద మనం చాలాసార్లు నిర్ణయం కూడా తీసుకున్నాము. దయచేసి కూర్చోండి, సహకరించండి. మీకు ఏదైనా అనుమానం ఉంటే క్లారిఫికేషన్లు ఉంటాయి కదా అందులో క్లారిఫై చేసుకోండి.

(ఎస్.టి. రిజర్వేషన్లు ముద్దు, మతపరమైన రిజర్వేషన్లు వద్దు అంటూ, భారతీయ జనతా పార్టీ శాసన సభ్యులు నినాదాలు చేయసాగారు.)

**మిస్టర్ స్పీకర్:–** మీరు కూర్చొని సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. Otherwise we have to proceed.

## ప్రభుత్వ తీర్మానము

### భారతీయ జనతా పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

**శ్రీ టి. హరీష్ రావు:–** గౌరవ సభ్యుల యొక్క పద్ధతిని చూస్తే, నాకు ఏమనిపిస్తోంది అంటే సభను అడ్డుకోవాలనే ఒక ఫిక్స్‌డ్ అజెండాతో వాళ్లు వచ్చారు. ఈ సభ జరగకూడదనే ఉద్దేశంతో వారు మాట్లాడాల్సినదంతా మాట్లాడి ఇతర పక్షాలు మాట్లాడకుండా ఈరోజు వారు సభను అడ్డుకుంటున్నారు. అందుకే మీ యొక్క అనుమతితో-

I beg to move

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly the following Members be suspended from the service of the House for this Session."

Sri G. Kishan Reddy

Dr. K. Laxman

Sri N.V.S.S. Prabhakar

Sri T. Raja Singh

Sri Ramachandra Reddy Chintala

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly the following Members be suspended from the service of the House for this Session."

Sri G. Kishan Reddy

Dr. K. Laxman

Sri N.V.S.S. Prabhakar

Sri T. Raja Singh

Sri Ramachandra Reddy Chintala

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House for this Sessio

MR. SPEAKER: I request the Members suspended to leave the House.

(The Members suspended were moved out of the House by Marshals)

1.10 మ.

# ప్రభుత్వ బిల్లులు

## తెలంగాణ వెనకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల (రాష్ట్రంలోని విద్యా సంస్థలలో సీట్ల మరియు సర్వీసులలో నియామకాలు లేదా పదవుల రిజర్వేషను) బిల్లు, 2017

**(ఎల్.ఎ.బిల్లు నెం.6/2017) (ఆమోదించబడినది)**

**శ్రీ టి. శ్రీనివాస యాదవ్ (కమర్షియల్ టాక్సెస్ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి):-** అధ్యక్షా, ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని వర్గాలను అడ్రస్ చేసుకుంటూ శాసనసభలో చాలా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇన్ని కార్యక్రమాలు భారతదేశ చరిత్రలో ఏ శాసనసభలో జరగలేదు. ప్రజలకు అందుబాటులోకి వచ్చిన అనేక అంశాలున్నాయి. బిజెపి పార్టీ సభ్యులు ఆల్‌రెడీ డిసైడ్ చేసుకుని సభకు వచ్చారు. సస్పెండ్ అయి పబ్లిసిటీ పెంచుకోవాలని చూస్తున్నారు. మాట్లాడినంత సేపు మాట్లాడారు. వారు మాట్లాడిన దానిలో మతపరమైన రిజర్వేషన్స్ అని మాట్లాడుతున్నారు. పదే పదే ముఖ్యమంత్రిగారు దాని గురించి వివరంగా చెప్పారు.

భారతదేశ చరిత్రలో బిసిలకు 1947లో స్వాతంత్ర్యం వస్తే, వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలకు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత స్వాతంత్ర్యం వచ్చిందని నేను గతంలో కూడా చెప్పాను. ఈ రోజు అన్ని వర్గాల ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్ని పండుగలను ప్రభుత్వమే ముందుకు వచ్చి చేస్తోంది. మహంకాళి బోనాలు, బతుకమ్మ పండుగ, రంజాన్, క్రిస్మస్ పండుగలను ప్రభుత్వమే చేస్తోంది. ప్రభుత్వమే పండుగలను ఎక్కడా చేయలేదు. ఈరోజు వాళ్లు ప్లాన్డ్‌గా వచ్చి ఏదో దీని ద్వారా లబ్ది పొందాలని చూస్తున్నారు. మతాలను అడ్డు పెట్టుకొని ఈ దేశంలో ఎవరు పరిపాలన చేస్తున్నారో చిన్న పిల్లవాడిని అడిగినా తెలుస్తుంది. రాష్ట్రంలో ఉన్న అణగారిన, బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యముతో ఈ రోజు చాలా కార్యక్రమాలు తీసుకువచ్చారు. మార్కెటింగ్ శాఖలో బిసి రిజర్వేషన్ పెట్టడం జరిగింది. అయినా కార్పోరేషన్ ఎలక్షన్స్ గురించి మాట్లాడుతున్నారు. కార్పోరేషన్స్‌లో రిజర్వేషన్స్ రాకముందు ఎలక్షన్స్ జరిగాయి. ఈ రోజు ఇన్ని ప్రగల్భాలు పలికే వీళ్లు 150 మున్సిపాలిటీ డివిజన్లలో జరిగిన ఎన్నికల్లో ఒక్క సీటు కూడా వాళ్ల నియోజకవర్గంలో గెలవలేదు. రేపు భవిష్యత్తులో ఈ శాసనసభకు వచ్చే ఆస్కారం కూడా వారికి లేదు. ఏదో అందరినీ రెచ్చగొట్టాలి. దీని ద్వారా లబ్ది పొందాలనే ప్రయత్నం చేయడం జరిగింది. ఇంతకంటే దుర్మార్గమైంది ఏదీ లేదు. వాళ్లు దీని ద్వారా లబ్ది పొందాలనే ప్రయత్నం చేస్తే ఈ శాసనసభకు ఇంకొకసారి రాకుండా ప్రజలు బుద్ధి చెబుతారని మీ ద్వారా తెలియ చేస్తున్నాను.

جناب شکیل (Janab Shakil): اسپیکر صاحب! پہلے تو تمام سیاسی جماعتوں سے میری ادبا گزارش ہے کہ مہربانی کرکے آج کا یہ جو بل ہے، اس کو religious lines پر نہ لے جائیں۔ اگر آپ اس کو religious lines پر لے جائیں گے تو غریب، بے بس، لاچار اور پسماندہ مسلمانوں کا گلا گھوٹنے کی کوشش کی جائے گی۔ یہ سراسر غلط ہے۔ کے سی آر صاحب آج ریاست تلنگانہ میں مسلمانوں کی تہذیب، تمیز، ان کے حالات، آج کس موقف میں مسلمان جی رہے ہیں، ان کے موقف اور حالات دیکھتے ہوئے اور ان کی پسماندگی دیکھتے ہوئے مسلم تحفظات نہیں بلکہ کرسچن رہنے دیجئے یا جو backward classes ہیں، ان کے لئے یہ بل لائے ہیں۔ آج راجیند رسچر کمیٹی رہنے دیجئے، کندو کمیشن رہنے دیجئے یا 1953 سے لے کر آج کی تاریخ تک جتنے کمیشن ڈالے گئے، تمام لوگوں نے اپنی رپورٹوں میں مسلمانوں کو ایس سیز اور ایس ٹیز سے بھی زیادہ پسماندہ حالت میں دکھایا ہے۔ کیا آپ ایک جسٹس کو جھٹلا رہے ہیں؟ جن جسٹسوں نے یہ رپورٹ دی، کیا معزز جسٹسوں کو آپ جھٹلانے کی کوشش کر رہے ہیں؟ تمام جسٹسوں نے اپنی رپورٹ میں صاف صاف یہ کہا کہ مسلمان بے انتہاء Not only Educationally, Economically, but in all spheres, they are backward, the most backward than the SCs and STs also in some States. اس طرح سے یہ صاف رپورٹس پیش کی گئیں۔ اسپیکر صاحب! ایک اقلیتی دوست، سی ایم کے سی آر صاحب تمام طبقات کے ساتھ انصاف کرنے کے لئے، جو تمام پچھڑے ہوئے پسماندہ طبقات ہیں، ان کی ترقی کے لئے، ان کے uplifment کے لئے، ان کے development کے لئے، ان کو تحفظات دے کر ان کے ساتھ social justice کرنے کے لئے آج کوشش کر رہے ہیں، تو ان تمام لوگوں کی طرف سے حکومت تلنگانہ کی آواز کا اور تمام مسلمانوں کا گلا گھوٹنے کی کوشش کی جا رہی ہے۔ ایس ٹیز کا رہنے دیجئے، یا آج جتنے بھی مذاہب کے پسماندہ لوگ ہیں، آج ان سب کا گلا گھوٹنے کی کوشش کی جا رہی ہے۔ اسپیکر صاحب! میں 1953 سے آپ کو کمیٹیوں کے recommendations بتا رہا ہوں۔ 1953 سے آج کتنے سال ہو گئے صاحب؟ اتنے سالوں میں جتنی بھی کمیٹیاں آئیں، ان تمام کمیٹیوں کے recommendations یہی تھے کہ uplifment of Muslims کے لئے خاص طور پر کام کرنا چاہئے۔ اس میں خصوصی طور پر 1980 میں ڈاکٹر گوپال سنگھ کمیٹی کی تشکیل دی گئی۔

In the year 1980 Dr. Gopal Singh Committee was formed. It submitted its Report on 14th June, 1983. It identified Muslims and Neo Buddists as educationally backward minorities at the National Level. The Gopal Singh Committee said that there was a sense of discrimination prevailing in the Minorities and that it must be eliminated with root and branch. If we want Minorities to form an effective part of the mainstream of our country, wherever the

Government has to make appointments to nominations as in the case of Governing Bodies of Banks and other Public Undertakings, utmost care should be taken to have a fair number of Minority Representatives especially at the decision making levels. Similarly, every Recruiting Agency or Service Commissions must have an adequate number of Representatives so that the sense of discrimination now prevailing in the Muslim Community may end. The Government should appoint more High Court Judges, University Vice Chancellors etc., from the Minorities through-out India and only where they are more concentrated. The previous Governments did not implement a single recommendation of any Committee since the last 60 years. It is really a shame – a shame I can say.

I wish to say that the Prime Minister's 15 Point Agenda for Minorities was introduced which remained un-implemented for the last several years. On 9th March, 2005 Justice Rajender Sachar Committee was formed and it gave its Report on 16.11.2006. I am telling all these details because ……..

جسٹس جو رپورٹ دے، کچھ پارٹیاں وہ بھی جھوٹی ہیں بول کر بول رہے ہیں۔ اتنے سالوں سے چاہے وہ حکومت ہند رہنے دیجئے یا ریاستی حکومتیں رہنے دیجئے، انہوں نے مسلمانوں کے لئے کچھ نہیں کیا۔ جتنی بھی کمیٹیاں تشکیل دی گئیں، تمام کمیٹیوں نے مسلمانوں کی پسماندگی کے بارے میں صاف صاف ذکر کیا۔ کیا وہ سارے جسٹس جھوٹے ہیں؟ آج کے سی آر صاحب مسلمانوں اور جو بھی پچھڑے طبقات ہیں، ان کی پسماندگی دیکھتے ہوئے backward classes reservations کے لئے جدوجہد کر رہے ہیں تو ان کے خلاف مسلمانوں کا گلا گھوٹنے کی یہ پارٹیاں سازش کر رہی ہیں۔

The Sachaar Committee gave 175 major findings and 27 major recommendations. None of these were implemented till today.

As an eye-wash the Prime Minister's new 15 Point Program was announced and nothing was implemented till today. On 29th October, 2004, the National Commission for Religious and Linguistic Minorities headed by former Chief Justice of India viz., Justice Ranganath Mishra was formed. The Commission gave its Report on 21st May, 2007 with 13 major observations and 33 major recommendations. The most important recommendation was 10 per cent reservation for Muslims. This was the Report given by Justice Ranganathan Mishra. This was never implemented by the Government. The past Committees have always recommended that Muslims should get justice as they are socially, economically and educationally backward. In some recommendations of Committees, the Justices have told that Muslims are in a bad condition more than the SCs and STs, but till today nothing is implemented. Now TRS Government wants to do justice for the Backward Classes.

صاحب! مسلمان ہوں، مسلمانوں میں backward رہا تو مسلمان اگر backward ہیں تو ان کو چاہیے کہ ... ان کی ترقی کے لئے حکومت کر رہی ہے بول رہے ہیں۔ یہ کیا طریقہ ہے صاحب؟ کیا مسلمان ہندوستانی نہیں ہیں؟ ہندوستان میں اتنے مذہب ہیں، مسلمانوں کا بھی ایک مذہب ہے۔ آج مسلمان قوم بہت پسماندہ حالت میں ہے، لاچار ہے، بے بس، مجبور، فاقہ کر رہے ہیں، کھانے کو کھانا نہیں ہے۔ آج یہ لوگ بول رہے ہیں کہ minority educational institutions ہیں۔ صاحب! میں آپ سے پوچھنا چاہ رہا ہوں کہ ان اداروں میں کتنی فیس بھرنا پڑتا ہے؟ میڈیکل کالج کی حکومت ہند کی جانب سے کتنی فیس ہے؟ وہ لوگ اتنے پیسے کہاں سے لا کر بھر رہے ہیں گے؟ آج اسکولس کا dropouts دیکھئے۔ آج آپ مسلمان بچوں کا dropouts دیکھئے۔ یہ dropout کے level پر رہا ہے بول کر آج کے سی آر صاحب نے ایک بہترین کارنامہ کرتے ہوئے minority English medium residential schools قائم کیا۔ بنیادی طور پر مسلمان بچوں کی تعلیم ہوئی تو وہ آگے بڑھ کر ایک اچھے انسان بن سکتے، ایک قابل انسان بن سکتے، خود اپنے آپ میں ایک قابلیت پیدا کر کے حالات سے لڑ سکتے بول کر آج کے سی آر صاحب نے اقلیتی اقامتی اسکولس قائم کیا۔ مسلمان بچوں میں اتنی طاقت نہیں ہے کہ وہ جا کر انگلش میڈیم اسکول میں پڑھیں۔ 95-97% لوگ غریب ہیں۔ ... تمام کے تمام مسلمان آج پسماندہ ہیں، بے بس اور لاچار حالت میں ہیں۔ آپ IAS/IPS دیکھئے آج پورے ہندوستان میں دو فیصد بھی مسلمان نہیں ہیں۔ ریلوے ہونے دیجئے یا کسی بھی محکمہ میں آپ دیکھئے آج کتنے مسلم ملازمین ہیں؟ آج کون پوچھنے والا ہے مسلمانوں کو؟ آج مسلمانوں کی غریبی، پریشانی، آج مسلمانوں کے حالات دیکھ کر ایک مسلمانوں کو چاہنے والا مسیحا، مسلمانوں کی ترقی کے لئے، ان کے development کے لئے، ان کے upliftment کے لئے کام کرنے والا مسیحا ایک ہمارے محترم کے سی آر صاحب ہیں۔ آج وہ ایک اچھی چیز کرنے جا رہے ہیں تو انسانیت کا قتل کرنے کی کوشش کی جا رہی ہے۔ اس کے علاوہ 5 اگست 2013 میں سچر کمیٹی کے قائم ہونے کے بعد ایک اور کمیٹی پروفیسر امیتابھ کنڈو کمیٹی قائم کی گئی۔

**1.20 మ.** After Sachaar Committee Evaluation, one more Committee was constituted. Prof. Amita Kundu was asked to study the implementation of Sachaar Committee Recommendations. Prof. Amita Kundu submitted his Report to the Union Government on 29.09.2014. He came up with nearly 100 shocking Findings. With your permission, I will read two or three major Findings. The relative employment of the Muslims has not undergone much change since adoption of the Sachaar Committee Report.

Another thing is that the share of Minorities in the Government Employment remains less than half of the share of the total population in the Country.

The Prime Minister's New 15 Point Program has reduced to a mere counting exercise. The Central Ministries and the State Departments simply

**1.30 మ.**

ہیں۔ پورے ہندوستان میں ایسا بہترین اقلیتی دوست، اقلیتوں سے پیار کرنے والا، اقلیتوں کی بہبود کے لئے رات دن کوشش کرنے والا ایسا چیف منسٹر کے سی آر صاحب آج پورے ہندوستان کی تمام ریاستیں ان کی مثال لے رہی ہیں، اور ان شاءاللہ آگے چل کر بھی مسلمانوں کی بڑے پیمانے پر کے سی آر صاحب کی قیادت میں ترقی ہوگی۔ اور میں سی ایم صاحب کا تمام مسلمانوں کی جانب سے اور ہمارے ایس ٹی بھائیوں کے لئے بھی جو تحفظات propose کئے گئے، ان کی جانب سے بھی تہہ دل سے شکریہ ادا کرتا ہوں۔ شروع سے سی ایم صاحب کا ایک ہی ایجنڈہ تھا کہ SCs, STs, BCs and minorities کے upliftment کے لئے کام کرنا چاہئے اور ان کو equal rights ملنے چاہئیں۔ اس لئے ہمارے ایس ٹی بھائیوں کے لئے بھی آج یہاں جو بل پیش کیا جا رہا ہے، وہ بھی ایک تاریخی دن ہے اور یہ قابل ستائش ہے۔ میں سی ایم صاحب کو اور ہمارے تمام ساتھیوں کو مبارکباد دینا چاہتا ہوں کہ ملک کی ریاست تلنگانہ میں ایک ایسا قدم اٹھایا جا رہا ہے جو ہمیشہ تاریخ میں لکھا جائے گا۔ میں سی ایم صاحب کا پھر ایک بار تہہ دل سے شکریہ ادا کرتا ہوں۔

శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్):- అధ్యక్షా, ఈరోజు ఈ సభలో రెండు ప్రధానమైన బిల్లులను ప్రవేశపెట్టారు. ప్రధానంగా ఎస్.టిల రిజర్వేషన్ల విషయంలో మరియు ముస్లిం మైనారిటీల రిజర్వేషన్‌ను పెంపొందించడంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. మొదట ఎస్.టిలకు సంబంధించిన రిజర్వేషన్లు ప్రత్యేక రాష్ట్రంలో కచ్చితంగా 6 శాతం నుంచి 10 శాతానికి పెరగాల్సిందే. ఇదే సందర్భంగా వాల్మీకి, రజకులు, వడ్డెరలు వంటి మూడు కులాలు చాలా రోజులుగా ఎస్.టిలలో కలపాలనే డిమాండ్ చేస్తున్నప్పటికి దానికి సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఈ బిల్లును పాస్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. కాబట్టి సదరు కులాలకు చెందిన సామాజిక వర్గాలకు కూడా వర్తింపజేయాల్సిన అవసరమున్నదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

రెండవది బిసి–ఇ గ్రూపుకు కూడా 4 శాతం నుంచి 12 శాతం చొప్పున జనాభా ప్రపాతిపదికన పెంచాలని తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని మేం స్వాగతిస్తున్నాము. అయితే ఇదే సందర్భంలో ప్రభుత్వం ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. బిసిల్లో a, b, c, d, e అని 5 గ్రూపులుంటే ఒక్క గ్రూప్-ఇకి మాత్రమే పెంచారు. గ్రూప్-ఏలో దాదాపుగా 43 కులాలు, గ్రూప్-బిలో దాదాపుగా 22 కులాలు, గ్రూప్-సిలో ఒక కులం, గ్రూప్ - డిలో 33 కులాలుఉన్నప్పటికి ఈ నాలుగు కేటగిరీలకు చెందిన కులాలకు రిజర్వేషన్లను పెంచడానికి ఉన్న అభ్యంతరాలు, అవరోధాలు ఏమున్నాయి? నిన్న మొన్న పత్రికలలో వచ్చిన సమాచారం ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిందేమిటంటే రిజర్వేషన్లకు సంబంధించి బిసి కమిషన్‌కు రెఫర్ చేస్తున్నాము, ఆరు మాసాలలో ఆ రిపోర్టు వచ్చిన తరువాత బిసిలోని మిగిలిన నాలుగు కేటగిరీలకు కూడా రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామని చెప్పారు.

ఇక్కడ ప్రధానమైన అంశమేమిటంటే బి.సి కమిషన్‌కు రెఫర్ చేసినప్పటికీ అరగంటలో రిజర్వేషన్లను పెంచవచ్చు. ఎందుకంటే ఏ ఒక్క కొత్త కులాన్ని సదరు కేటగిరీలలో చేర్చలేదు. ముస్లిం మైనారిటీ సోదరులకు సంబంధించిన 14 కులాలను తీసేస్తే 98 కులాలు ఉన్నాయి. ఇటీవల సమగ్ర కుటుంబ సర్వే జరిపినప్పుడు బిసిలు 52 శాతం జనాభా ఉన్నట్లుగా గుర్తించడమే కాకుండా అధికారికమైన రికార్డు కూడా ఉన్నది. కాబట్టి బిసి కమిషన్‌కి చెప్పి ఒక చిన్న సిఫార్సు తీసుకుంటే బిసిలకు చెందిన 4 కేటగిరీల వారికి కూడా రిజర్వేషన్లను 28 శాతం నుంచి 52 శాతానికి పెంచాలనే సిఫార్సుతో ఇదే బిల్లులో పొందుపరిస్తే ప్రభుత్వానికి మరింత క్రెడిబిలిటీ పెరిగేదనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తూ ఇదే బిల్లులో బిసిలకు సంబంధించిన మిగిలిన 4 కేటగిరీలకు కూడా 28 శాతం నుంచి 52 శాతానికి పెంచాల్సిన అంశాన్ని చేర్చాలని కోరుతున్నాను. రాష్ట్రంలో దాదాపుగా 52 శాతం జనాభా, 80 కులాలకు చెందిన బిసిలు చాలా ఆందోళనలో ఉన్నారు. ఎందుకంటే బిసి గ్రూప్-ఇకి సంబంధించిన బిల్లు పాస్ అయిన తరువాత వారిని పట్టించుకోరు, వారి రిజర్వేషన్లు పెరగవు. ఇప్పటికే వారికి చాలా అన్యాయం జరిగిందని అంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై సంవత్సరాలు అయినప్పటికీ ఎక్కడా ఈ కులాలకు న్యాయం జరగలేదు. ఇప్పటికీ ఈ 98 బిసి కులాలలో 42 కులాలలో డిగ్రీ కూడా పాస్ కాని వారున్నారు. అదే విధంగా ఇంకా 52 కులాల వారు క్లరికల్ ఉద్యోగానికి కూడా అర్హత రానివారు ఉన్నారు. గ్రూప్-ఏలో సంచారజాతులు, బిక్షాటన చేసేవాళ్లు అత్యంత వెనుకబడిన కులాలు ఉన్నాయి. ఇంత పేదరికంలో ఉన్న ఈ కులాలను పరిశీలించకుండా ఏకపక్షంగా కేవలం గ్రూప్-ఇకి మాత్రమే రిజర్వేషన్లను పెంచడం డెమాక్రటిక్‌గా సరైన నిర్ణయం కాదు. రిజర్వేషన్లను పెంచితే అన్ని గ్రూపులకు వారి జనాభా ద.మ.ష ప్రకారం పెంచాలి. ఇప్పటికే జనాభాలో 50 శాతానికి మించి ఉన్న బిసిలు వారికి అన్యాయం జరుగుతున్నదనే అసంతృప్తితో ఉన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలి. ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రిగారు MBC కార్పోరేషన్‌ని ఏర్పాటుచేసి అనేక కులవృత్తులకు సంబంధించిన ఆర్థిక స్థోమతను పెంపొందించడానికి చేసిన చర్యలతో బిసిలు కొంత సంతృప్తికరంగా ఉన్న సమయంలో రిజర్వేషన్లను పెంచకపోవడం బిసిలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. కాబట్టి కచ్చితంగా ఇదే బిల్లులో మిగిలిన 4 కేటగిరిలకు కూడా 28 శాతం నుంచి 52 శాతానికి రిజర్వేషన్లను పెంచాలి. బిసిలలోని అనేక కులాలైన మత్స్యకారులు, వడ్డెరలు, రజకులు, నాయీ బ్రాహ్మణులు, ఉప్పర, కమ్మరి, కుమ్మరి, విశ్వ బ్రాహ్మణ, గీత

కార్మికులు, నేత కార్మికులు, గొర్రెల కాపరులు వంటి కులాలలో ఏ కులం కూడా ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందలేదు. కాబట్టి ఈ బిల్లులో బిసిలకు చెందిన నాలుగు కేటగిరీలకు కచ్చితంగా 28 శాతం నుంచి 52 శాతానికి రిజర్వేషన్‌లను పెంచే అంశాన్ని ప్రభుత్వం మరొకసారి పునఃసమీక్షించాల్సిన అవసరమున్నది.

**1.40 ప.** ముస్లిం మైనారిటీ సోదరులకు రిజర్వేషన్లు పెంచడాన్ని మేము స్వాగతిస్తున్నాము. ముస్లిం మైనారిటీలకు వెండి పళ్లెం ఇచ్చి అన్నం పెట్టకపోతే ఏవిధంగా ఉంటుందో, రిజర్వేషన్లు పెంచి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకపోతే అలానే ఉంటుంది. ప్రభుత్వ సంస్థల్లోని పెద్ద ఎత్తున ఉన్న ఖాళీలను భర్తీ చేయకపోయినట్లైతే ఈ రిజర్వేషన్స్ పెంచిన ఫలాలు ఆ వర్గాలకు లభించవు. కొత్త జిల్లాల్లో ఏర్పడిన ఖాళీలు, పదవి విరమణ వల్ల ఏర్పడిన ఖాళీలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. టీచర్ ఉద్యోగాలను, గ్రూప్-1 మరియు అన్ని కేటగిరీల్లోని ఉద్యోగాలను భర్తీ చేసినప్పుడే ఆయా వర్గాలకి లబ్ధి చేకూరుతుందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేయకపోతే బంగారు పళ్లెం ఇచ్చి అన్నం పెట్టనట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. బంగారు పళ్లెంని చూసి మురిసిపోవాలే కానీ అందులో అన్నం ఉండదు, ఆకలి తీరదు. రిజర్వేషన్లను పెంచి ఉద్యోగాలను భర్తీ చేయకపోతే ఆయా వర్గాలకు అసంతృప్తే మిగులుతున్నందున ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా.బాబా సాహెబ్ అంబేద్కర్‌గారు ఒక పవిత్రమైన ఆశయంతో రిజర్వేషన్ల సిద్ధాంతాన్ని తీసుకువచ్చారు. పేదరిక నిర్మూలన కోసం రిజర్వేషన్లను ఏర్పాటు చేయలేదు. బ్రాహ్మణుల్లో, అగ్రకులాల్లో మరియు రెడ్లల్లోనూ పేద వాళ్లు ఉన్నారు. మా గ్రామంలో రెడ్లకు ఒకప్పుడు మూడొందల ఎకరాల భూమి ఉండగా ప్రస్తుతం హైదరాబాద్‌కు వచ్చి పల్లీలు అమ్ముకొంటున్నారు. సమాజంలో రిజర్వేషన్లకి ఒక పవిత్రమైన లక్ష్యం ఉన్నది. సమాజంలోని అంటరాని తనం, అస్పృశ్యత ఒక భాగము. రిజర్వేషన్లకు రెండు పేరామీటర్స్‌ని పెట్టడం జరిగింది. కుల వివక్ష, సామాజిక వివక్ష, సమాజంలో చిన్న చూపుకు గురి అవుతున్న కులాలకు, ఆ కులాల వివక్షతను తొలగించడానికి రిజర్వేషన్లను ఏర్పాటు చేసి, రిజర్వేషన్ల ద్వారా విద్య, విద్య ద్వారా ఉద్యోగం, ఉద్యోగం ద్వారా అధికారం, అధికారం ద్వారా కులాల సామాజిక వివక్ష పోతుందనే ఒక విజనరీతో రిజర్వేషన్స్‌ని పెట్టడం జరిగింది.

పేదరిక నిర్మూలన కోసమై ఎకనామిక్ ప్యాకేజస్, ఎకనామిక్ స్కీమ్స్ ఉన్నాయి, ఆ స్కీముల ద్వారా ఏ కులాన్నైనా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది. కానీ, ఆ మెయిన్‌స్పిరిట్‌ని ప్రక్కకు పెట్టి మా దాంట్లో పేదవాళ్లు ఉన్నారని మనందరం అంటున్నారు. రిజర్వేషన్స్ ఆబ్జెక్ట్‌ని అర్థం చేసుకోకుండా ఒకవైపు ప్రభుత్వాలు, పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం సిద్ధాంతాలను ప్రక్కన పెట్టడమనేది ఒక గేమ్‌లాగా తయారైంది. కావున, ప్రభుత్వాలు, పార్టీలు రాజకీయాలకతీతంగా, రాజ్యాంగసిద్ధాంత కర్తలు ఏవిధమైన లక్ష్యంతో రిజర్వేషన్స్‌ని తీసుకువచ్చారో, ఆ మూలాల్లోకి వెళ్లి ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాజస్థాన్‌లో గుజ్జార్లు, అనేక రాష్ట్రాల్లో కాపులు, అభివృద్ధి చెందిన జాట్‌లు రిజర్వేషన్స్ కావాలని అడుగుతున్నారు. మన దగ్గర కూడా భవిష్యత్‌లో అనేక కులాలు మమ్మల్ని కూడా రిజర్వేషన్లల్లో కలపమని అడిగే ప్రమాదం ఉంటుంది.

రిజర్వేషన్లను అడగటానికి కులం శాశ్వతం కానీ, ఆర్థిక పరిస్థితి శాశ్వతం కాదు. ఒక కులం వాడు రేపు మరొక కులానికి మారడు. కానీ, ఈ రోజు బీదవాడు రేపు ధనవంతుడు అవుతాడు, ధనవంతుడు బీదవాడు అవుతాడు. కులాన్ని, సోషల్ స్టిగ్మాని బేస్‌గా తీసుకొని రిజర్వేషన్స్‌ని పెట్టారనే వాస్తవాన్ని గమనించకుండా, రాజకీయాల కారణంగా మా వర్గాల్లో పేదలు ఉన్నారని పరిగణలోకి తీసుకుపోతున్న అంశాన్ని మేధావులు, శాసనసభ్యులందరూ ఆలోచించి, సరైన పద్ధతిలో రిజర్వేషన్ల సిద్ధాంతాన్ని అమలు చేసే ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

టోటల్‌ఫీజులను చెల్లించడం లేదని, 52 శాతం జనాభ ఉండగా, 25 శాతమే రిజర్వేషన్స్ ఇస్తున్నారు. మైనారిటీల్లోని 14 కులాలు పోగా బీసీల్లోని 98 కులాలు ఈరోజు తీవ్రంగా ఆందోళన చెందుతున్నాయి. మా దాంట్లో సంచార జాతులు, భిక్షాటన చేసే, అడుక్కుతినే కులాలు, దేశదిమ్మరులుగా తిరిగే కులాలు ఉన్నాయి. మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదనే భావ జాలం ఉంది. ఏర్పాటు చేసిన ఫెడరేషన్స్‌కి మరియు కార్పొరేషన్స్‌కి బడ్జెట్ ఇవ్వకుండా మమ్మల్ని అడగడుగున నిర్లక్ష్యం చేస్తున్నారు. 25 నుంచి 52 శాతానికి రిజర్వేషన్స్‌ని పెంచే విషయంలో కొత్తగా బర్డెన్‌ని మోసేది ఉందా, దీని కోసం ఏమైనా కొత్తగా చేయాలా, దీనికి వేరే సోషియో ఎకనామిక్ సర్వే కూడా అవసరం లేదు, మనం ఇటీవల జరిపిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు తీసుకొని ఆ ప్రకారం పెంచాలని ఒక్క సంటెన్స్‌ను రాసి బిసి కమిషన్‌కు పంపించినట్లైతే సరిపోతుంది. 1986వ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారి ప్రభుత్వంపై పోరాడి, బిసి రిజర్వేషన్లను 44 శాతానికి పెంపు చేయించడం జరిగింది. ఈ పెంపుపై హైకోర్టులో ఛాలెంజ్ చేయగా నేను కూడా హైకోర్టుకు వెళ్లాను. జనాభ లెక్కల

ప్రకారం రిజర్వేషన్స్‌ని పెంచమని హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల కాలంలో ఉత్తర ప్రదేశ్‌కి సంబంధించిన అంశంలో జనాభ లెక్కలు ఉంటే 50 శాతం సీలింగ్‌ను దాటి ఆ జనాభ లెక్కల ఆధారంగా..

మిస్టర్ స్పీకర్: దయ చేసి పూర్తి చేయండి. రెండు, మూడు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ ఆర్. కృష్ణయ్య: అధ్యక్షా, ఈ సబ్జెక్టు మాకు సంబంధించింది. ఈ సబ్జెక్టు గురించి చాలా రోజులుగా పోరాడుతున్నాము. గతంలో అనేక సంఘాలకు రిజర్వేషన్స్‌ని పెంపు చేయించడం జరిగింది. ఈ సబ్జెక్టు గురించి కూడా మాట్లాడకపోతే ప్రజలేమనకుంటారనే విషయాన్ని గమనంలోకి తీసుకొని కొద్ది సమయాన్ని కేటాయించాలని కోరుతున్నాను. రిజర్వేషన్ల గురించి సమాజానికి కూడా అర్థం కావాలి. కాబట్టి ఉత్తర ప్రదేశ్‌కి సంబంధించిన ఒక కేసులో జనాభ లెక్కల ప్రకారం సామాజిక వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసిలకు రిజర్వేషన్స్ పెంచవచ్చని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది.

రాష్ట్రంలో బీసి జనాభ 52 శాతం ఉన్నట్లుగా లెక్కలు ఉన్నాయి. బిసి కమిషన్ ప్రత్యేకంగా సామాజిక సర్వే చేయాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వం జరిపిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలను రిఫర్ చేసినట్లైతే అరగంటలో సిఫార్సులు వచ్చేస్తాయి. దీనికోసం ఆరు నెలల సమయం పెట్టి జాప్యం చేయడమనేది బిసిలకు అన్యాయం చేయడమే. ఈ చట్టం తయారు చేయడానికే ప్రభుత్వానికి మూడు సంవత్సరాలు పట్టింది, మరల బిసిల కోసం చట్టం చేయాలంటే ఎన్నికలు కూడా అయిపోయి బిసిల్లోని ఈ వర్గాలకు అన్యాయం జరుగుతుంది. ఒకట్రెండు రోజులు ఆలస్యం అయినా బిసి రిజర్వేషన్లను కూడా ఇదే బిల్లులో పెట్టినట్లైతే, బిల్లుకు బలం చేకూర్చినట్లు అవుతుంది. ఎస్టీలను చేర్చడంతో బిల్లుకు కొంతబలం వచ్చింది. బీసిలకు కూడా 15/4, 16/4 ప్రకారం రాజ్యాంగ బద్ధత ఉంది. బిసి రిజర్వేషన్లను పెంచడంలో చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగ పరమైన అవరోధాలు ఎదురుకావు. ఈ అవరోధాలే లేకున్నప్పటికి ఈ రిజర్వేషన్లను పెంచడంలో ప్రభుత్వానికి ఉన్న అడ్డంకి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. 52 శాతం జనాభగా ఉన్న బిసిలు దేశ సంపద సృష్టిస్తున్నారు, కష్టపడుతున్నారు, పన్నులు కడుతున్నారు, మేము ఏమి తక్కువగా ఉన్నామని వారందరూ గొంతెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందన వారి ఆందోళనను, అసంతృప్తిని పరిగణనలోకి తీసుకొని ఖచ్చితంగా బిసి రిజర్వేషన్స్‌ని 25 నుంచి 52 శాతానికి పెంచాలి. ప్రస్తుతం ఆరు నెలల సమయంలో చేస్తామని చెప్పి ఇప్పుడు చేయకపోతే తరువాత అయ్యే పని కాదు. తరువాత బిసిల రిజర్వేషన్స్‌ను పట్టించుకునే పరిస్థితి ఉండదు.

బీసిల్లో ఐదు గ్రూపులు ఉండగా ఒక గ్రూపుకే రిజర్వేషన్లు ఎందుకు పెంచారని కోర్టులు ప్రశ్నిస్తాయి. బీసి రిజర్వేషన్స్‌ని పెంచాలనుకున్నప్పుడు బిసిల్లో ఐదు గ్రూపులు ఉండగా ఒక గ్రూపుకే ఎందుకు రిజర్వేషన్లు పెంచారని కేంద్ర ప్రభుత్వం సమాధానం కోరుతుంది. తద్వారా బిసి–ఈ లకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడుతుంది. బిసి–ఈ లతో ఎ, బి, సి, డిలకు కూడా పెంచినట్లైతే అందరికి సమన్యాయం జరిగిందని, అందరిని సమదృష్టితో చూడటం వల్ల మాకు న్యాయం జరుగుతుంది, వాళ్లకూ న్యాయం జరుగుతుంది మరియు ఎలాంటి డిస్క్రిమినేషన్ కనిపించదు.

అనేక అంశాల్లో విద్యార్థులకు టోటల్ ఫీజులు చెల్లించడం లేదు, బీసిల్లోని అసంతృప్తిని పరిగణనలోకి తీసుకోకుండా, ఏకపక్షంగా రిజర్వేషన్స్‌ని పెంచినట్లైతే బీసిలకు అన్యాయం జరుగుతుంది. విద్యా, ఉద్యోగాల్లో ఎ, బి, సి, డి గ్రూపులు ఉన్నట్లుగానే స్థానిక సంస్థల్లో, కేంద్ర ప్రభుత్వ రిజర్వేషన్లకూ ఎ, బి, సి, డి గ్రూపులను ఏర్పాటు చేసి ఇదే అసెంబ్లీలో తీర్మానాన్ని పాస్ చేయాలి. గతంలో హైదరాబాద్ మునిసిపాలిటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 సీట్లు బీసిలకు వస్తే 30 సీట్లు మైనారిటీ సోదరులకే పోయాయి. బీసిల్లో ఎ, బి, సి, డి గ్రూపులు ఉన్నట్లైతే చట్టప్రకారం ఎవరికి రావాల్సిన సీట్లు వారికి వచ్చేవి. రాజకీయ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎ, బి, సి, డి గ్రూపు రిజర్వేషన్స్ ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వ నియామకాల్లో కూడా ఎ,బి,సి,డి గ్రూపులు లేవు. కావున, బిసి ఎ, బి, సి, డి గ్రూపులు చేయాలని ఇక్కడే తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చట్టసభల్లో బిసిల రిజర్వేషన్స్ గురించి మొదటి శాసనసభలో ఇక్కడే మనం తీర్మానం చేశాము. ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఇప్పటికైనా అఖిల పక్షాన్ని తీసుకువెళ్లి శాసనసభ, పార్లమెంటులో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని ఇదే బిల్లు ద్వారా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

బీసిలు బిక్షగాళ్లు కాదు, వాటాదార్లు. విద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో వాటా ఇవ్వాల్సిన బాధ్యత శాసనసభ, ఈ ప్రభుత్వంపై ఉన్నదని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ దిశగా సరైన చర్యలు తీసుకోకపోతే బీసిల్లో ఆగ్రహం, ఆందోళన, అసంతృప్తి వ్యక్తం అయి ఉద్యమ రూపం దాల్చుతుంది. ఎప్పటికైనా బీసీలకు రిజర్వేషన్స్ ఇవ్వక తప్పదని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**1.50 మ.** **శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):**– అధ్యక్షా, బిసి–ఇ మరియు గిరిజన రిజర్వేషన్ల గురించి ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సి.పి.ఎమ్. పార్టీ తరుపున పూర్తిగా స్వాగతిస్తూ,

సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నాను. మైనారిటీలు చాలా కాలం నుండి ఆందోళన చేస్తున్నారు. వారికి 12శాతం రిజర్వేషన్లు రావడం అనేది శుభ పరిణామం. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల జనాభా ఉన్న ప్రత్యేక పరిస్థితిని బట్టి వాళ్లకు రిజర్వేషన్ ఇవ్వాల్సి ఉంది. కానీ, ఈరోజు కాయిత లంబాడి, వాల్మీకి బోయలను రిజర్వేషన్లో చేర్చడం ద్వారా గిరిజనుల్లో ఘర్షణ జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన గ్రామాల్లో, గూడేల్లో కోయ, లంబాడి తెగల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. కాయిత లంబాడి, వాల్మీకి బోయ తెగలు సామాజికంగా చూసినా ఆచార సాంప్రదాయాలు గాని, పండుగల సాంప్రదాయాలు గాని ఏమాత్రం లేవు. చల్లప్ప కమీషన్ రిజర్వేషన్లు ఇవ్వండి, ఉపాధి కల్పించండని గిరిజనులందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా ముక్త కంఠంతో ఆందోళనలు చేసిన పరిస్థితులు మనం చూస్తున్నాము. కాబట్టి, కాయిత లంబాడి మరియు వాల్మీకి బోయ తెగలను ఇందులో కలపవద్దని సి.పి.ఎమ్. పార్టీగా నేను సూచిస్తున్నాను. వారికి ఏమైనా ప్రయారిటీ ఇవ్వాలనుకుంటే రాయితీల రూపంలోనో, మరొక రూపంలోనో వారికి సహాయ సహకారాలు అందించండి తప్ప వాళ్లను ఇందులో కలిపి మళ్లీ గందరగోళ పరిస్థితి తీసుకురావద్దని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. కొన్ని ప్రాంతాల్లో కొన్ని జిల్లాల్లో తప్ప తెలంగాణలో ఉన్న 31 జిల్లాల్లో వాళ్లు లేరు. ఇది సరైన నిర్ణయం కాదు. కాబట్టి, సి.పి.ఎమ్. పార్టీ తరఫున నేను వ్యతిరేకిస్తున్నాను. మిగతా విషయాలన్నీ నేను స్వాగతిస్తాను కానీ, ఈ రెండింటినీ నేను వ్యతిరేకిస్తున్నాను. 52శాతం మంది బీసీలు ఉన్నారు. మనం ఏవిధంగా బి.సి.-ఇ మరియు మైనారిటీల రిజర్వేషన్స్ పెట్టామో ఆ విధంగా ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి, 52శాతం ఉన్న బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉండాలి. ఎన్నికల విషయానికి వస్తే 2018 సంవత్సరంలోనే ఎన్నికలు నిర్వహిస్తామని అంటున్నారు. బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి, వెంటనే బిసి రిజర్వేషన్ ఇవ్వాలి. ఎస్సీలు 16.3శాతం మంది ఉన్నారని ముఖ్యమంత్రి గారు అన్నారు. నా అంచనా, లెక్కల ప్రకారం చూస్తే 18శాతం రిజర్వేషన్ ఎస్సీలకు ఉండాల్సిన అవసరం ఉంది.

ప్రైవేటు రంగంలో చాలా మంది ఉద్యోగ నియామకాలు లేక నిస్పృహ చెందుతున్నారు. గిరిజనులు, దళితులు, బీసీలు, మైనారిటీలు, ఎమ్‌బీసీలు, ఓసి, ఓబిసి కులాల్లో ఉన్న వారికి ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం కేంద్రానికి పంపాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను. ప్రభుత్వం అన్ని అవకాశాలు కల్పించి ప్రైవేటు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నప్పుడు, ఉద్యోగాలు లేక నిరాశ చెందుతున్న యువతకు రిజర్వేషన్ల ఆసధారంగా ఉద్యోగావకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. కాయిత లంబాడి, వాల్మీకి బోయ రెండింటిని మినహాయించి మిగిలినవాటి విషయంలో రిజర్వేషన్లు అమలు జరపాలని సి.పి.ఎమ్. పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. దీని ద్వారా వివాదాలు, ఘర్షణలకు దారి ఉండకూడదని తెలియజేస్తున్నాను.

**శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక):–** అధ్యక్షా, కొత్త తెలంగాణ రాష్ట్రంలో, 70 సంవత్సరాల భారత దేశంలో, భారత రత్న మరియు భారత రాజ్యాంగ నిర్మాతైన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచనలకు అనుగుణంగా అట్టడుగున ఉన్న సామాజిక వర్గాలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సామాజికంగా ఆర్థికంగా పరిపుష్టిగా ఎదుగుదలను తీసుకొచ్చిన రిజర్వేషన్ల విషయంలో 60 ఏళ్లకు పైగా పరిపాలన సాగిన ఈ సమైఖ్య రాష్ట్రంలో రిజర్వేషన్లు అమలు చేసే విషయంలో ఆనాటి పాలకులు, ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రియతమ ముఖ్యమంత్రి గారు అట్టడుగున ఉన్న అన్ని వర్గాల ప్రజల మేలు కోరే ముఖ్యమంత్రిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లో ఉన్నటువంటి ఉప కులాలు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగు బొదుగూ లేని ఉప కులాలను కూడా తెలంగాణ రాష్ట్రం గుర్తించి వాళ్లను కూడా సామాజికంగా, ఆర్థికంగా వారి జీవన విధానం మెరుగు పడే విధంగా చర్యలు చేపట్టాలని ఒక దృఢ సంకల్పంతో తెలంగాణ ముఖ్యమంత్రి గారు ముందుకు పోతూ, వారి యొక్క అభ్యున్నతికి ఎంత మేరకు పాటు పడుతున్నారో తెలంగాణ ప్రజలు చూస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఎస్టీలకు సంబంధించి 10శాతం రిజర్వేషన్ బిల్లును, మైనారిటీలకు సంబంధించి 12శాతం రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం అనేది ఆయా వర్గాల్లోని ఉప కులాలు సామాజికంగా, ఆర్థికంగా మెరుగు పడే విధంగా వారికి మనో ధైర్యాన్ని ఇచ్చి, అండగా మేము ఉన్నామని చెప్పి ప్రవేశ పెట్టిన బిల్లులను స్వాగతిస్తూనే మైనారిటీల తరఫున, ఎస్టీ ఆదివాసీ బిడ్డల తరఫున ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. తీసుకొచ్చిన బిల్లులను కూడా చాలా మంది విమర్శించే దౌర్భాగ్య దుస్థితికి దిగజారడమనేది తెలంగాణ ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. గతంలో ఎవరూ చేయనటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా నిబద్ధతతో, అవినీతి రహిత పారదర్శకమైన పాలన తెలంగాణ రాష్ట్రంలో అపురూపంగా తీసుకెళ్తుంటే దానిని జీర్ణించుకోలేని

కొందరు, ఈరోజు బిల్లులు తీసుకొస్తే ఇందులో కూడా రాజకీయాలు చేయడమనేది భావ్యంగా లేదు. ముఖ్యమంత్రి గారికి ఈ బిల్లు ద్వారా లబ్ధి చేకూరుతుందనే పద్ధతుల్లో కావాలని విమర్శ చేయడమనేది బాధాకరమైన విషయం. అటువంటి విమర్శలు చేసిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. సామాజిక ఎదుగుబాటు తనం, జీవన స్థితిగతుల విషయంలో రిజర్వేషన్లు కల్పించే సందర్భంలో ఏదైనా సామాజిక వర్గ వెనుకబాటు తనాన్ని గుర్తించాలన్నా, అంచనా వేయడానికి ఒక నిపుణుల కమిటీ గానీ, కమీషన్‌ను గానీ వేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నాయి. దానికి అనుగుణంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సామాజిక ఆర్థిక స్థితి గతులను అధ్యయనం చేయడానికి, వారి వెనుకబాటు తనాన్ని గుర్తించడానికి సుధీర్ కమీషన్ నియమించిన సంగతి మనకు తెలిసిందే. ఎస్టీలకు సంబంధించి కాయిత లంబాడి, వాల్మీకి బోయల స్థితి గతులను, జీవన ప్రమాణాలను, సామాజిక విధానాన్ని గుర్తించడానికి చెల్లప్ప కమీషన్‌ను నియమించడం జరిగింది.

**2.00 మ.** ముఖ్యమంత్రి గారికి సుధీర్ కమీషన్, చెల్లప్ప కమీషన్ రిపోర్టు అందివ్వడం జరిగింది. ఆ రిపోర్టుపై బి.ఎస్ రాములు గారి నేతృత్వంలో, బి.సి కమీషన్‌కు కూడా ఈ రిపోర్టును స్పష్టంగా అందజేస్తే, వీరి నేతృత్వంలోని ఆ టీమ్ తెలంగాణ రాష్ట్రంలోని 31జిల్లాల్లో అన్ని ప్రాంతాలు తిరిగి, క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి, ప్రజల నుండి విజ్ఞప్తులు తీసుకుని వారి మనోభావాలు, అభిప్రాయాలు ఏ విధంగా ఉన్నాయనే విషయాలపై, సుదీర్ఘమైన ఆలోచన చేసి ప్రభుత్వానికి నివేదికను ఇవ్వడం జరిగింది. ఆ నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం క్యాబినెట్ ఆమోదం పొంది ఈ రోజు బిల్లు రూపంలో శాసనసభలోకి వచ్చింది.

ఎస్.టిలకు 10శాతం రిజర్వేషన్లు కానీ, మైనారిటీలకు 12 శాతం కానీ, రిజర్వేషన్లను ఆ క్రమంలో తీసుకువచ్చారు. ఈ రోజు ఆ బిల్లులను తీసుకువస్తే, ప్రతిపక్ష పార్టీలో ముఖ్యంగా బిజేపి పార్టీ వారు, ఇది మత పరమైనటువంటి బిల్లని, గతంలో రిజర్వేషన్ లేనట్టు, గతంలో ఈ విధంగా అమలు చేయనట్టు, దీనిని కావాలని మసిపూసి మారేడు కాయ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఈ విధంగా జరిగితే రాజకీయ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందనే, భ్రమలో వారు ఆందోళన చెంది, ప్రభుత్వంపై ఈ బిల్లుల్ని మత పరమైన బిల్లులని చెప్పిన విషయాలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. వారు అటువంటివి మానుకుంటే మంచిది. ఈ రోజు తెలంగాణలో ఉన్న మైనారిటీ సోదరులు, గిరిజన సోదరులు సంబురాలు జరుపుకుంటూ, ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్న సందర్భంలో ఇటువంటి రాద్ధాంతం చేయడం, వంటి వాటిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు ప్రజల కష్టాలు, బాధలు తెలిసినవారు, అదే విధంగా మంచి మనసున్నవారు. గతంలో ఎస్.సిలకు 4శాతంగా రిజర్వేషన్ ఉన్నది, 6శాతానికి వచ్చింది, ప్రస్తుతం 6శాతంగా ఉన్న దానిని 10శాతం చేశారు. బి.సి-ఇ మైనారిటీలకు ఉన్న రిజర్వేషన్ 4శాతం ఉన్న దానిని, 12శాతం పెంచడమంటే, ఇది మాములు విషయం కాదు. అదేవిధంగా వీటితోపాటు ఎస్.సిలకు గల 15శాతం రిజర్వేషన్‌ను, ఒక శాతం పెంచడానికి ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా ఆదివాసీలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైన నిర్ణయం అధ్యక్షా. ఈ భూమిపై గిరిజనులు, మైనారిటీలు ఉన్నంత వరకు, వీరిని మర్చిపోరని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గత ప్రభుత్వాలు ఎస్.సిలను, ఎస్.టిలను, మైనారిటీలను, వారి ప్రచారం కోసం, ఓట్ల కోసం వాడుకున్నారు. కానీ సంక్షేమాన్ని, అభివృద్ధిని మరచిపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో, మైదాన ప్రాంతాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో త్రాగడానికి మంచినీరు కూడా లేని పరిస్థితులు ఉన్నాయి.

(బెల్)

కష్టపడితే కాని నోటిలోకి మెతుకులు వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయి. వారి సామాజిక విధానంలో కానీ, సామాజిక జీవన శైలిలో కానీ, ఆర్థికస్థితిగతుల్లో కానీ, ఎటువంటి మార్పురానటువంటి సందర్భంలో, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన అన్ని కులాల్లో కూడా ఆర్థిక సామాజిక మార్పు కోసం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఇటువంటి కార్యక్రమాలను చేస్తూ ముందుకు వెళుతున్నారు. తెలంగాణ ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, అదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఏజెన్సీ ప్రాంతం స్వల్పంగా ఉంది. భారత రాజ్యాంగం ప్రకారం ఏజెన్సీ ప్రాంతం 5వ షెడ్యూల్‌లో ఉంది. అదేవిధంగా ప్రత్యేక చట్టాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతం వేరు, మైదాన ప్రాంతం వేరు. ఈ విషయంలో 10శాతం రిజర్వేషన్‌ను ఏదైతే తీసుకువచ్చారో, ఆ రిజర్వేషన్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారు మైదాన, ఏజెన్సీ ప్రాంతాలుగా విడదీసి రిజర్వేషన్లను అమలు చేసే విధంగా మా విజ్ఞప్తిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని తెలియజేస్తున్నాను. బంగారు తెలంగాణ నిర్మాణంలో కే.సి.ఆర్ గారు ముందుకు పోతున్న సందర్భంలో మైనారిటీలకు,

గిరిజనులకు తీసుకువచ్చిన రిజర్వేషన్ పట్ల, అందరూ కూడా భాగస్వాములై ముందుకు పయనించేందుకు తోడ్పాటు వుంటుందని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ బిల్లుల విషయంలో పంతాలకు, పట్టింపులకు పోకుండా రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ఎస్.టి, మైనారిటీ మనోభావాలు దెబ్బతినకుండా, వారి రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి, అమలు చేసేందుకు సహకరించాలని, అదే విధంగా ఈ బిల్లును ప్రవేశ పెట్టిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఆదివాసీల పక్షాన, మైనారిటీల తరఫున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కె.చంద్రశేఖర రావుః– అధ్యక్షా,** ఈరోజు బిల్లుకు సంబంధించి మిత్రులు టి.జీవన్ రెడ్డి గారితో ప్రారంభించి, పాషా ఖాద్రీ గారు, కిషన్ రెడ్డి గారు, షకీల్ అహ్మద్ గారు, క్రిష్ణయ్య గారు, సున్నం రాజయ్య గారు, పాయం వెంకటేశ్వర్లు గారు మాట్లాడేందుకు ఇందులో భాగస్వామ్యం తీసుకున్నందుకు వారందరికీ ధన్యవాదములు.

ఇక్కడ ఒక్క విషయాన్ని గమనంలోకి తీసుకోవడం చాలా ముఖ్యము అధ్యక్షా. రిజర్వేషన్లు ఇవ్వాలే, లేదా రిజర్వేషన్లు కావాలని, కోరేవారు ఉంటారు, ఈ విషయాలను ఆలోచించి అమలు చేసేవారు కూడా ఉంటారు. ఈ రోజు మానవ ప్రపంచానికి కొత్త కాదు, ముగింపు కూడా కాదు. హైదరాబాద్ ప్రాంతంలో గౌరవనీయులు అంబేద్కర్ గారి కంటే, ముందు తొలితరం దళిత నాయకుడు, స్వర్గీయ బాగిరెడ్డి వర్మ గారు, మన తెలంగాణ జాతి రత్నం ఆయన అధ్యక్షా. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నందున ఆయనకు రావాల్సిన ప్రచారం రాలేదు, కానీ బాగిరెడ్డి వర్మ గారు దళితుల రిజర్వేషన్ గురించి ఆనాటి నిజాం కాలంలో తీసుకున్న చొరవ, వారు కట్టిన ఆది హిందు భవన్ చాదర్‌ఘాట్ వద్ద ఉంది. హైస్కూల్ కూడా ఇప్పటికీ నడుస్తున్నది. ఆ రోజు వారు నిజాంను ఒప్పించి హైదరాబాద్ బల్దియాలో, దళితుల కోసం రిజర్వేషన్‌ను సాధించిన మహనీయుడు.

ఈ విషయాలను నేను ఎందుకు చెబుతున్నానంటే, స్వాతంత్ర్యానికి ముందు, అదేవిధంగా బ్రిటీష్ ప్రభుత్వం కూడా కొన్ని రిజర్వేషన్లను ఇచ్చింది. రిజర్వేషన్ విధానం ఎప్పుడు వచ్చినా మంచో, చెడో ఎంతో కొంత మాట్లాడడం, కొందరు అవుననడం, కొందరు కాదనడం, రకరకాలుగా జరుగుతూ వస్తున్నది. కనుకనే నేను తొలిపలుకుల్లో మనవి చేసిందేమంటే, 70 సంవత్సరాలు గడిచిపోయిన తరువాత కేంద్ర ప్రభుత్వం ఇంకా ప్రతిపాదనలు తెప్పించుకుని కూడా తన వద్ద దశాబ్ధాలు, సంవత్సరాలు పెట్టుకోవడం, గ్రౌండింగ్‌లో ఆవేశకావేశాలు పెరిగిపోవడం, సబబుగా లేదు. Democracyలో maturity levels పెరిగి, ఆ maturity express కావాల్సిన తరుణం ఆసన్నమైనందున, వారు ముందుకు రావాలని చెప్పాము. జీవన్ రెడ్డి గారు, సున్నం రాజయ్య గార్ల పార్టీలు మాట్లాడితే సామాజిక న్యాయం అంటాయి. కానీ, వాల్మీకి, బోయలను ఇందులో కలుపవద్దని, వారు ఒక అసహనాన్ని ప్రదర్శించారు. Census ప్రకారం 9.08శాతం ట్రైబల్ ఉంటే Government discretion తో, 2Goలో ఎందుకు 1Goలో కలుపుదామనే ఉద్దేశంతో వారిని 10శాతం పెట్టాము. I am making it amply clear.

**2.10 మ.** సామాజిక న్యాయం అని ప్రొద్దున లేస్తే గొంతు చించుకొనే వాళ్లను మాత్రం కలుపవద్దంటే ఎలా? ఎందుకు పేదరికం వస్తుందో ఇక్కడే మనకు అర్థమవుతుంది. దుర్భరమైన దారిద్ర్యం ఉన్నప్పుడు, సమాజం నిరాదరణకు గురైనప్పుడు, మమ్మల్ని కొంత ప్రత్యేకంగా చూడాలనే మాట ఆ వర్గాల నుంచి వస్తుంది. ఆనాటి సమాజం అచరించినటువంటి కొన్ని కారణాల వలన ఈ రోజు దళితులు, గిరిజనులు, బిసిలో ఉన్నటువంటి అనేక ఎంబిసి కులాలు, ఇతరులు ఇప్పటికి అభివృద్ధికి నోచుకోక మాకు ఏదన్నా ప్రత్యేకంగా జరగాలి, మా కోసం ఒక వ్యక్తి బలహీనంగా ఉంటే టానిక్ ఇచ్చినట్లు మాకు కూడా ఇవ్వాలని కోరుకుంటున్నారు. అది నూటికి నూరు శాతం సమంజసమైన కోరిక. అందులో ఎలాంటి తప్పు లేదు. వంద శాతం నాగరిక సమాజం ఆలోచించి అందుకు తగు చర్యలు తీసుకోవాలి. కొంత టైమ్ తీసుకున్నా సరే, అప్పుడే సమాజంలో కొంత సమతుల్యత వస్తుంది. న్యాయం జరుగుతుంది. అది మంచి సమాజంగా ముందుకు పోతుంది. తెలివిగల సమాజం చర్చల ద్వారా ఆలోచనలు చేయడం ద్వారా, అభిప్రాయాలను పంచుకోవడం ద్వారా ముందుకుపోతుంది.

అనాగరిక సమాజం కొట్టుకొని, చంపుకొని, రకరకాల పద్ధతుల్లో హింసకు గురై ఉంటుంది. జీవన్‌రెడ్డిగారు చెప్పిన రెండు మూడు పాయింట్స్ నేను కూడా విన్నాను. ఆయన పది శాతం రెకమండ్ చేస్తే మీరు పన్నెండు శాతం పెట్టారు. 9.08శాతం అంటే మీరు 10శాతం పెట్టారు. ఇటువంటి మాటలు వారు మాట్లాడారు. కరెక్టే వారికివచ్చిన సందేహంలో తప్పు లేదు. రావల్సిందే. పేదరికం లెవల్స్‌కు సంబంధించి రకరకాల ఫిగర్స్ ఉన్నాయి. The Government has all discretion. మళ్లీ మళ్లీ దీనికి ఇబ్బంది ఉండకూడదని ఆ స్పిరిట్‌తో తీసుకున్నాము. రెండవది మిత్రులు జీవన్ రెడ్డిగారు చెప్పిన సందర్భాన్ని పురస్కరించుకొని తమరి ద్వారా గౌరవ సభ్యులకు

తెలియజేసే విషయం ఏమంటే, 9వ షెడ్యూల్‌లో ఇంక్లూడ్ చేయించడానికి, లేదా ప్రెసిడెంట్ అసెంట్ రాష్ట్రపతిగారి ఆమోద ముద్ర కోసం పంపించే బిల్లులు యథాతథంగా పాస్ కావు. ముందుగా బిల్లు కేంద్రంలో ఉన్న హోం డిపార్ట్‌మెంట్‌కు పోతుంది. అక్కడ నుంచి విధిగా వంద శాతం లా డిపార్ట్‌మెంట్ స్క్రూటినికి పంపిస్తారు. అవసరమైన పక్షంలో భారత అటార్నీ జనరల్‌గారి అభిప్రాయాన్ని కూడా తీసుకుంటారు. This has to undergo all the exercise. మనం పంపించే ఈ చానల్స్ నుంచి, ఈ బిల్లు పోవాల్సిందే. అది ఎప్పుడు ఏ రాష్ట్రం నుంచి ఏ సందర్భంలో ఏ బిల్లు పోయినా అనివార్యంగా ఈ స్క్రూటినికి గురి కావల్సిందే. ఆ సందర్భంలో అవసరమైనటువంటి ప్రతిపాదనలు, కొన్ని మార్పులు, చేర్పులు వాళ్లు సూచిస్తారు. నాకుండే పరిజ్ఞానం మేరకు చరిత్రలో ఎప్పుడూ, ఏ రాష్ట్రం ఇలాంటి బిల్లులు పంపించినా మక్కీకి మక్కీ ఒప్పుకోరు. కొన్ని అడిషన్స్, కొన్ని డిలీషన్స్, మంచి, చెడ్డ, చేస్తూ ఉంటారు. ఇది హిస్టరీలో ఉన్నటువంటి విషయం, ప్రాక్టీస్‌లో ఉన్నటువంటి విషయం. త్వరగా చేయాల్సి ఉండేదని జీవన్‌రెడ్డిగారే అన్నారు, సరే కొన్ని కారణాలు స్టడీ చేయడం వంటివి ఉండడం, క్వాంటిఫైయబుల్ డేటా కలెక్ట్ చేయడం, satisfying డేటా చేయడం, దాన్ని ఇంపెకబుల్‌గా మార్చడం అవన్నీ చేసే ప్రక్రియలో it has taken time. గతంలో సచార్ కమిటీలో పని చేసే వాళ్లను పెట్టుకున్నాము. కుందు కమిటీలో పని చేసే వాళ్లను పెట్టుకున్నాము. అనేక మందితో సంప్రదింపులు జరిపాము. అవన్నీ జరిపిన తర్వాతనే ఈ బిల్లును చేసుకోవడం జరిగింది. అన్నీ పార్టీలలో ఒక ఏకాభిప్రాయం వచ్చింది. గిరిజనులకు సంబంధించి రాజ్యాంగ బద్ధత ఉంది. మన రాష్ట్రం విడిపోయిన దరిమిలా 6శాతం నుంచి 9.08శాతానికి పెరిగింది ఈ విషయంలో ఇబ్బంది లేదు. ఆ విషయంలో ఖచ్చితంగా ముందుకు పోవచ్చునని, అందరూ ఏకాభిప్రాయం చెప్పినట్లు నేను ఇక్కడ, ఛాంబర్‌లో కూర్చుని విన్నాను. మిత్రులు జీవన్ రెడ్డిగారు కూడా అదే మాటను చెప్పారు. అందులో ఇబ్బంది ఏమి లేదు. ముస్లీమ్‌లకు రిజర్వేషన్లు ఇవ్వాలా వద్దా, అనే దాని మీద నేను ఒకమాట ఈ రోజు చెబుతాను. ఎందుకు రిజర్వేషన్ ఇవ్వకూడదు. వాళ్లు ఏమన్నా పాపం చేశారా, దేశంలో 1/5వంతు జనాభా వారే ఉన్నారు. ఇండియాలోనే Largest ముస్లీమ్ కమ్యూనిటి ఉన్నది. సో కాల్డ్ ఇస్లామిక్ కంట్రీస్‌లో లేనంత పెద్ద జనాభా భారతదేశంలో ఉంది. Under the pretext of Muslims, why should we deny reservation to them? ముస్లీమ్‌లు ట్యాక్స్ కట్టడం లేదా, ముస్లీమ్‌లు దేశంలో పౌరులు కారా, ముస్లీమ్‌లు ఈ దేశ సభ్యులు కారా, ఎందుకు ఇవ్వకూడదో నాకు అర్థం కాదు. వితండవాదంతో కొన్ని పార్టీలు కేవలం మత పిచ్చి పెట్టుకొని ఆ వర్గం వాళ్లు తినకపోయినా సరే, ఉపవాసం ఉన్నా సరే, వాళ్లు చచ్చిపోయినా సరే, మనం పట్టించుకోవద్దనే పద్ధతిలో మనం మాట్లాడడం అది ఒక వితండవాదం అవుతుంది. కంజెషన్ అవుతుంది తప్పు కరెక్ట్ కాదు.

కిషన్ రెడ్డిగారు సభలో లేరు కానీ వారు ఒక మాట చెప్పారు. మీరు 107సభల్లో చెప్పారని అన్నారు. This item was put forth before the people during the election campaign and it was endorsed by the people of the State. అది నేను చెప్పాను. నేను 70 సభల్లో మాట్లాడానని ఆయన అన్నారు. నువ్వు 70 కాకపోతే 2070 సభల్లో మాట్లాడవచ్చు. మీ ఎజెండా మీకు ఉండవచ్చు, మా ఎజెండా మాకు ఉండవచ్చు. నా ఎజెండ మేరకు నేను ఈ రోజు ఈ బిల్లు పెడుతున్నాను. తప్పకుండా కేంద్రం ముందు పెడతాము. కేంద్రానికి విజ్ఞత ఉంటుందా, ఉండదా, ముందుకు వస్తారా, రారా let wisdom prevail? తప్పకుండా రాష్ట్రాలు అడుగుతాయి. జీవన్‌రెడ్డిగారు మీకు గ్యారంటీగా చెబుతున్నాను. ఇవి రాష్ట్రాల హక్కులండి. రాష్ట్రాలల్లో ఉండే కంపోజిషన్, రాష్ట్రాలల్లో ఉండే ప్రజల యొక్క ఎమోషన్స్‌ను తీసుకెళ్లి పెట్టవల్సిన చోట పెడతాము. ఇస్తారా, ఇవ్వరా అని నిలదీసి అడుగుతాము. నీతి ఆయోగ్ సభలో కాదు, ప్రధానమంత్రి ముందుకు రాకపోతే, కేంద్రం ముందుకు రాకపోతే I am not going to beg. I am going to fight. లోక్‌సభలో కూడా పెద్ద గలభ చేస్తాము. ఖచ్చితంగా హైలెట్ చేస్తాము. దేశం దృష్టికి తీసుకొని పోతాము. ముందుకు తీసుకొని పోవడంలో ఎవరి నీతి ఏమిటి, ఎవరి పద్ధతేమిటో, తప్పకుండా అందరి నీతి బయటకు వస్తుంది. దాని మీద సమాజం కూడా ఆలోచన చేస్తుంది. ఇలాంటి విషయాలు అంత సులభంగా తెగేవి కావు.

మనం ఢిల్లికి పోయి, స్వీట్‌గా మాట్లాడి, రెజల్యూషన్ తీసుకొని పోయి, ఇవ్వంగానే తీసుకో బాబు, అని చెప్పి తెల్లారగానే ఇస్తారని నేను ఆశించడం లేదు. తెలంగాణ రాష్ట్రం కోసం బయలుదేరిన నాడు కూడా కారు చీకటి, చిమ్మ చీకటి ఎవరూ లేరు, అందరి కంటే ఎక్కువగా తమరికి తెలుసు. ఇది జరుగుతుందని ప్రపంచానికే నమ్మకం లేదు. వంద శాతం ఒక మొండి ధైర్యంతో, పిడికెడు మందితో బయలుదేరాము. నాతో పాటు తమరు కూడా ఉన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర శాసన సభలో సభానాయకుడుగా నేను మాట్లాడుతున్నాను. కొన్ని చాలా జటిలం అనిపిస్తాయి, కానీ చేయవల్సిన పద్ధతితో ఆ ధృతితో, ఉధృతితో చేస్తే వంద శాతం అవి సాధ్యపడుతాయి. అసాధ్యం అన్నది లేనే లేదు. It may take

some time. ఒకటేరోజు, ఎల్లుండి అయిపోతుందని నేను అనడం లేదు. ప్రజలకు మాట ఇచ్చాము కాబట్టి మన పోర్షన్ మనం పూర్తి చేసి కేంద్రాన్ని ఖచ్చితంగా అడగాల్సిందే. వాళ్లు ఇస్తారా, ఇవ్వరా, ఏమి సంగతో తేలుతుంది. నేను ఆశాభావంగా ఉన్నాను. మన అవసరం ఒక రకంగా ఉండవచ్చు. మనం రాబోయో రోజుల్లో బిసిలకు కూడా రిజర్వేషన్ పెంచుకోవాలనుకుంటున్నాము. ఎస్‌సిలకు ఒకశాతం పెంచుకోవాలనుకున్నాము. సరే, ఆ రిపోర్టు తీసుకొని అది కూడా ఇదే శాసనసభలో చర్చ పెడుదాము. కేంద్రంలో కూడా ఈ రోజు భిన్నమైనటువంటి డిమాండ్లు ఉన్నాయి.

బిజెపి పాలితరాష్ట్రాలైనటువంటి హర్యానాలో జాట్లు ఉద్యమం చేశారు. మా హక్కు మాకు రావాలని వాళ్లు అడుగుతున్నారు. వాళ్లు ఢిల్లీకి వచ్చి పైపు లైన్లు పగలకొడితే, దేశ రాజధానిలో సగం సిటీకి నీళ్లు రాలేదు. రెండు రోజులు మంచి నీళ్లు బంద్ అయ్యాయి. There is pressure on Government of India. అదే పద్ధతిలో గుజ్జర్లు రాజస్థాన్‌లో మొత్తం రైలు పట్టాలు తీసిపడేశారు. మేము ఎంత అరిచినా మమ్మల్ని పట్టించుకోరా అని చెప్పి పట్టాలు తీసివేస్తే 15రోజులు మొత్తం రైళ్లు బంద్ అయిన పరిస్థితి వచ్చింది. ఈ రోజు రాజస్థాన్ ప్రభుత్వం కూడా 68శాతం రిజర్వేషన్ రాష్ట్రంలో చేసే అవసరం ఉందని ప్రతిపాదనలు తీసుకొని వచ్చి ,చట్టం పాస్ చేసి కేంద్రం దగ్గర పెట్టారు. అది కూడా కేంద్రంలో పెండింగ్‌లో ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి పార్టీ, అదే పార్టీ పరిపాలించే గుజరాత్‌లో, హార్ధిక్‌పటేల్ అనే ఒక యువకుడు పటేల్‌లకు రిజర్వేషన్లు కావాలని చాలా భయంకరమైన ఉద్యమాన్ని తీసుకొని రావడం జరిగింది. ఆ రాష్ట్రాలు ప్రతిపాదనలు పెడుతున్నాయి. ఆ రోజు నేను తెలంగాణ కోసం బయలుదేరినా నాడు కూడా చాలా మంది నన్ను అవమాన పరిచారు. వెకిలి చేశారు, నవ్వారు. కానీ నవ్విన నాపచేనే పండి తెలంగాణ రాష్ట్రమైంది. ఈ రోజు ఎవరైతే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారో, ఎవరైతే అపశబ్దాలు మాట్లాడుతున్నారో, బహుశా వాళ్ల మాటలు, అసత్యాలై, నా మాటలు నిజం కావచ్చు, భగవంతుడు అనుకూలిస్తే ప్రజల అదృష్టం బాగుంటే ఇతర రాష్ట్రాల డిమాండ్లతోపాటు మనవి కూడా రావచ్చు. నేను అంతిమంగా చెప్పేది ఒకటే చిన్నచిన్నవి ఏమన్నా ఉంటే సవరణలు చేసుకుంటాము. జీవన్‌రెడ్డిగారు అది పెద్దసమస్య కాదు. అభ్యంతరాలు మాకు లేవు, బేషజాలు లేవు. కాంగ్రెస్ పార్టీ బిల్లును సపోర్ట్ చేసింది, మేము మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. నున్నం రాజయ్యగారు కూడా మద్ధతు తెలియజేశారు. వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పాషా ఖాద్రిగారు వెనుకట ఒవైసి తండ్రి సలాహ్ ఉద్దీన్ ఉన్న కాలం నుంచి

[illegible]

[illegible]

నా విన్నపమేమంటే, కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో, ఏ వర్గాలైతే బాధితులు ఉన్నారో, ఏ వర్గాలైతే ప్రభుత్వం యొక్క మన శాసన సభ యొక్క మనందరి విజ్ఞత యొక్క సహాయాన్ని వారు కోరుతున్నారో, ఎవరైతే పేదరికంతో మగ్గిపోతున్నారో, మనం బేషజాలకు పోకుండా, ఈ బిల్లును పాస్ చేసుకొని ముందుకుపోదామని నేను చెపుతున్నాను. మద్ధతు ఇచ్చిన వాళ్లందరికి కూడా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొన్ని విషయాలల్లో కొంత మందికి అపనమ్మకాలు ఉండవచ్చు. జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ చాలా సందేహాలు చెప్పారు. ఇతర మిత్రులు మాట్లాడుతూ కొన్ని చెప్పారు. ఇదే శాసనసభలో మేము ఒకటి రెండు సంవత్సరాల్లో పవర్‌ను బాగుచేయిస్తాము, ప్రొడక్షన్లు తీసుకొస్తాము. నాలుగువేల మెగా వాట్ల పవర్ యాడ్ చేస్తామంటే జానారెడ్డిగారు అద్భుతం జరుగుతుందని చెప్పాము. ఇప్పుడు అద్భుతం జరిగింది, అది అద్భుతమో ఏందో వారే చెప్పాలని నేను మనవి చేస్తున్నాను.

**2.20 మ.** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న నాడు 9,100 మెగా వాట్లు వస్తే, ఈ రోజు హైయ్యస్ట్ లోడ్ 9,350 మెగా వాట్ల లోడు వస్తే కూడా సస్టెయిన్ చేసి ఇవ్వగలిగాము. భగవంతుడి దయ వల్ల ఆ సమస్య నుంచి బయట పడ్డామని నేను తెలియజేస్తున్నాను. దేశంలో ఎక్కడా లేని విధంగా పరిపాలనలో సంస్కరణలు చేపట్టి, చాలా చాలా తేలికగా బ్రహ్మాండంగా, విజయవంతంగా, చాలా అద్భుతంగా జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసుకోగలిగాము. ఈ విషయంలో చాలా మందికి అపనమ్మకం ఉండేది. ప్రస్తుతం ఆ జిల్లాలన్నీ కూడా బ్రహ్మాండంగా ఫంక్షన్ అవుతున్నాయి. అందుకు కావలసిన సిబ్బంది మంచీ చెడ్డ, భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టాము. ఆ కార్యక్రమాలు అన్నీ కూడా జరుగుతున్నాయి. మీరు ఇన్ని జిల్లాలు ఒక్కసారే ఎలా ఏర్పాటు చేస్తారని నన్ను చాలా మంది బెదిరించారు. కొంత పద్ధతి ప్రకారం వెళదామని చెప్పారు. కానీ, ఆ విషయంలో కూడా విజయవంతంగా పూర్తి చేసుకోగలిగాము. నాకు విశ్వాసం ఉంది. Wisdom prevail అవుతుందని అనుకుంటున్నాను. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడా నేను మాట్లాడాలని అనుకుంటున్నాను. వారి సహకారం కూడా తీసుకొని, ఈ రిజర్వేషన్ల

విషయంలో కూడా కచ్చితంగా విజయం సాధిస్తామని నేను అనుకుంటున్నాను.

సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌లో కూడా 50 శాతం వరకే కచ్చితంగా ఉండాలని చెప్పలేదు. 50 శాతం దాటవద్దని మేము చెబుతున్నాము. కానీ, అంత అవసరమున్న చోట ప్రత్యేక పరిస్థితి ఉన్న చోట దాన్ని క్వాంటిఫై చేయగలిగితే, దాన్ని జస్టిఫై చేయగలిగితే 50 శాతం కన్నా అధికంగా ఉండవచ్చని చెప్పారు. అదే పద్ధతిలో ఈ రోజు దేశంలో 50 శాతానికి మించి 5, 6 రాష్ట్రాలలో రిజర్వేషన్ ఎక్కువగా అమలు జరుగుతోంది. చివరిగా జీవన్‌రెడ్డి గారు మీరు లాయర్ కాబట్టి నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. In the interest of the State మీరు బిల్లును కూడా సపోర్ట్ చేస్తున్నారు కాబట్టి నా భావనను మీతో షేర్ చేసుకుంటున్నాను. ఈ రోజు తమిళనాడు ప్రభుత్వం ఏమి తీసుకు పోయిందో, మనం కూడా అదే తీసుకు వెళుతున్నాము. కాబట్టి కేంద్ర ప్రభుత్వం cannot deny it under some pretext. ఒకవేళ వాళ్లు డినై చేస్తే, కచ్చితంగా మనం we will take it up in the Supreme Court. ఎందుకంటే తమిళనాడులో ఒక ప్రక్క 32 సంవత్సరాల నుంచి అలో చేశాము. మీ జడ్జిమెంట్ 92, 93లో ఇచ్చినా ఈ రోజు వరకు 2017 వరకు కూడా అమలు చేస్తున్నాము. రెండు దశాబ్దాలు అయిపోయాయి. దక్షిణ భారతదేశంలో ఉన్న ఒక రాష్ట్రంలో నువ్వు 69 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ, క్రొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో నా కాంపోజిషన్ మారితే నాకు ఎలా డినై చేస్తావు అనే ప్రిటెక్స్‌ట్‌ని you give a direction to the Government of India అని చెప్పి సుప్రీంకోర్టుకు వెళతాము. కచ్చితంగా సుప్రీంకోర్టు కూడా న్యాయం ఆలోచించాల్సిన పరిస్థితి వస్తుంది. తమిళనాడు కేసు విషయంలో కూడా వేగం చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. ఒత్తిడి వచ్చినప్పుడే జాతీయ స్థాయిలో consensus కూడా డెవలప్ అవుతుంది. మనకు తెలియనిది కాదు. చర్చకు వస్తుంది. ఈ దేశంలో consensusను డెవలప్ చేసే ప్రయత్నం చేస్తారు. ఆ ప్రక్రియ ద్వారానే ఏదైనా వస్తుంది కానీ త్రూగా వెళ్లి సక్కగా పోయి సక్కగా వస్తే, వస్తుందనే ఆశ నాకు కూడా లేదు. We have to fight it. ఈ రోజు బిల్ పాస్ చేసుకుని వెళతాము. ఏమైనా ఉంటే మీరు కూడా చెప్పండి, అందరం కలిసి వెళదాము. అవసరమనుకుంటే అన్ని పార్టీల డెలిగేషన్లు కలిసి పోదాము. కేంద్రం మీద ఒత్తిడి తెద్దాము.

మన రాష్ట్రంలో ఉండే గిరిజనులకు కానీ, వెనుకబడ్డ ముస్లిం ప్రజలకు కానీ లాభం జరిగే విధంగా మనమంతా కలిసి ప్రయత్నం చేద్దాము. దయచేసి ఇంకో రెండు బిల్స్ కూడా మనం పాస్ చేయాల్సిన అవసరం ఉంది. కౌన్సిల్‌కు కూడా వెళ్లి అక్కడ కూడా బిల్లును నేనే ఇనిషియేట్ చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి చర్చ జరిగింది. ఏమైనా అనుమానాలు ఉంటే క్లారిఫికేషన్లలో అడగండి. ఆంపిల్‌గా చెప్పానని నేను అనుకుంటున్నాను. ఈ విధంగా బిల్లును యునానిమస్‌గా పాస్ చేయాలని చెప్పి నేను కోరుతున్నాను.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:–** అధ్యక్ష, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం రిజర్వేషన్‌లకు సంబంధించి బి.సి.(ఇ) వర్గానికి కల్పించినటువంటి 4 శాతం రిజర్వేషన్‌ను 12 శాతంగా అమలయ్యేలా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తప్పకుండా కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుంది. మీరు తీసుకోబోయే చర్యల్లో భాగంగా, కేంద్ర ప్రభుత్వంతో సంబంధిత అంశాన్ని పరిశీలింపచేయడమే కానీ, ఇతరత్రా ఒత్తిడి తేవడమే కానీ, ఏదైనా కానీ, కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో ఈ 12 శాతం రిజర్వేషన్‌ను నెరవేర్చే విధంగా తప్పకుండా ప్రభుత్వానికి తోడుగా నిలుస్తుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

ఈ ఎస్.టి. రిజర్వేషన్‌కు సంబంధించి వాస్తవంగా ఎస్.టి.లకు రిజర్వేషన్ కల్పించడమనేది కాన్‌స్టిట్యూషన్ ఆబ్లిగేషన్. జనాభాకు అనుగుణంగా వారు గతంలో ఏ 6 శాతం రిజర్వేషన్ సౌకర్యం పొందడం జరుగుతోందో, ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో, మన తెలంగాణ రాష్ట్రంలో గిరిజన జనాభా కేంద్రీకృతం కావడంతో మీరు అన్నట్లుగా 9.08 శాతం వారు ఉండడం, కొన్ని సెన్సస్‌లో 9.34 కూడా వచ్చింది. కారణం ఏదైనా ప్రస్తుతం గిరిజనులుగా అనుభవిస్తున్న వారు, గిరిజనులుగా గుర్తించబడిన వారికి అదనంగా మీరు కొన్ని వర్గాలను కలపాలని తీసుకుంటున్న నిర్ణయానికి చాలా సంతోషంగా ఉంది. కాయితా లంబాడీ కానీ, వాల్మీకి బోయ కానీ, వాస్తవంగా వడ్డెరలకు సంబంధించి స్వయంగా మీరే మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు లేఖ కూడా వ్రాయడం జరిగింది. Somehow, it was not considered. దాన్ని కూడా పరిశీలిస్తే బాగుంటుందనే ఒక అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను. ఆదిలాబాద్ జిల్లాలో మాలిక్ వర్గానికి చెందిన జనాభా కూడా ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ మీరు గమనించాల్సింది ఏమిటంటే, క్రొత్తగా మనం ఏ వర్గాలను, ఏ కులాలను ఎస్.సి., ఎస్.టి.లలో కలపాలన్నా అది కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్న అంశము. ఇది మీకు తెలియనిది కాదు. రాష్ట్రమే స్వయంగా కలిపే అవకాశము లేదు. దానికి జాప్యమయ్యే పరిస్థితి కూడా ఉంది. కాబట్టి గిరిజనులు ఇప్పటికే మూడు సంవత్సరాల నుంచి ఈ రిజర్వేషన్ ప్రక్రియలో వాళ్లకు రావాల్సిన 10 శాతం హక్కును పొందకుండా నష్టపోయారు. అది మరింత జాప్యం కాకుండా గిరిజనులకు సంబంధించి 6 శాతాన్ని 10 శాతంగా పెంచే అవకాశం ఈ తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి ఉంది.

గతంలో 1986లో ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మన గౌరవ ముఖ్యమంత్రి గారు శాసన సభ్యులుగా ఉన్న ఆ సభలో 14 శాతం ఉన్న ఎస్.సి. రిజర్వేషన్‌ను వారి జనాభా 14.87 శాతం ఉండడంతో 15 శాతానికి పెంచే విధంగా, 4 శాతం ఉన్న ఎస్.టి. రిజర్వేషన్‌ను వారి జనాభా 5.93 ఉండడంతో 6 శాతానికి పెంచే విధంగా జి.ఓ.ఎం.ఎస్.నెం.167, తేదీ 15-07-1986ను నేను మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా పంపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చు. 50 శాతం క్యాప్ ఉన్నప్పటికీ, దీన్ని ఎవ్వరు కూడా అడ్డుకుంటారని చెప్పి మేము భావించడం లేదు. గిరిజనులకు కల్పించే రిజర్వేషన్లకు సంబంధించి ఎవరు కూడా అడ్డుకుంటారని నేను భావించడం లేదు. మీరు పేర్కొన్న ఇందిరా సహాని కేసులో కూడా 50 శాతానికి మించకూడదని పేర్కొన్నప్పటికీ పెంచడానికి కావాల్సినటువంటి గణాంకాలు సమర్థనీయంగా ఉన్నట్లైతే పెంచడానికి అభ్యంతరం లేదని పేర్కొనడం జరిగింది. దయచేసి ముఖ్యమంత్రి గారిని గిరిజనులకు సంబంధించిన అంశము కేంద్రానికి పంపే నివేదికలో డీ లింక్ చేసి, మన రాష్ట్రం రేపు రాబోయే విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నుంచి మీరు కల్పించబోయే ఉద్యోగాలు ఈ సంవత్సరం వారికి లభించే విధంగా this is applicable to scheduled castes also. ఎస్.సి.లకు సంబంధించి వారికి ఇప్పుడు 15 శాతం రిజర్వేషన్ లభిస్తుంటే, దానికి ఒక శాతం అదనంగా చేర్చి 16 శాతం కల్పించే అవకాశం ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. ఈ రెండు విషయాల్లో మన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఈ రాబోయే విద్యా సంవత్సరం నుంచే కేంద్ర ప్రభుత్వానికి, 9వ షెడ్యూల్‌కు సంబంధం లేకుండా ఇది కల్పించే అవకాశం ఉంది కాబట్టి త్వరగా ఈ విషయంలో మీరు నిర్ణయం తీసుకోవాలి. బి.సి.రిజర్వేషన్లకు సంబంధించి కూడా ఒక లిమిటెడ్‌కు సంబంధించి మీరు 6 మాసాలు అని అన్నారు. బి.సి. రిజర్వేషన్లకు సంబంధించి లిమిటెడ్ పీరియడ్‌లో 25శాతం నుంచి 50 శాతం పెంచడమా, ఎంత పెంచడం అనేది వారు కమీషన్ ఏర్పాటు చేసి, సత్వరమే రికమండేషన్స్ ఇస్తే దానికి అనుగుణంగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఎస్.సి. ఎస్.టి. లకు సంబంధించి మాత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసి ఈ విద్యా సంవత్సరానికి అమలు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:-** ఈ విషయం గురించి చర్చ జరిగే సందర్భంలో మన రాష్ట్రలా సెక్రటరీ సంతోష్‌రెడ్డి గారు, అడ్వకేట్ జనరల్ రామక్రిష్ణా రెడ్డి గారు, అదేవిధంగా ఐ.టి.డి.ఎ.లో పని చేసి గిరిజనుల మీద పూర్తి అవగాహన ఉన్న శాఖ కార్యదర్శి చాలా సీనియర్ అధికారి సోమేష్ కుమార్ గారు అందరమూ జీవన్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేశాము. ఇది రాజ్యాంగ బద్ధత ఉన్నటువంటి విషయం కదా మనం యాక్ట్ చేసి ఇంప్లిమెంట్ చేస్తే ఏమౌతుంది. తీసుకొని వెళ్లొచ్చు కదా అని చాలా పెద్ద చర్చ జరిగింది. అల్టిమేట్‌గా తమిళనాడుకు కూడా వచ్చిన సమస్య ఏమిటంటే వాళ్లకు కంటిన్యూస్‌గా 12 సంవత్సరాలు ఇంప్లిమెంట్‌లో ఉన్నటువంటి దాన్ని కూడా సుప్రీంకోర్టు స్ట్రక్‌డౌన్ చేసింది. అది యాక్ట్ కాదు. జి.ఓ. కరెక్టే. కానీ 94లో వాళ్లు రాష్ట్ర యాక్ట్ చేసుకుని వెళ్లిన కారణం కూడా అదే. జీవన్ రెడ్డి గారు చెప్పినట్లుగా చేయడానికి మాకు అభ్యంతరం లేదు. కారణం ఏమిటంటే, ఇప్పుడు కూడా మనం యాక్ట్ పాస్ చేస్తున్నాము. కాబట్టి ఇప్పుడు జి.ఓ. ఇష్యూ చేసి రేపటి నుంచి ఇంప్లిమెంటేషన్ మొదలు పెట్టవచ్చు. ఎస్.సి.లను వెంటనే దీనితో పాటు చేయలేము. ఎందుకంటే మనం కమీషన్‌కు రిఫరెన్స్ ఇవ్వలేదు. అది ఇవ్వకుండా చేయలేమన్న విషయం మీకు కూడా తెలుసు. లీగల్ సమస్య వస్తుంది. ఇదేమో చాలా రోజుల నుంచి వ్యవస్థ జరిగి రెడీ అయి ఉంది.

**2.30 మ.** చేయాలంటే చేయవచ్చు. యాక్ట్ ఆఫ్ తమిళనాడు ప్రకారం మనం పెట్టిన యాక్ట్ కూడా సిమిలర్ లైన్స్‌లో పెట్టాము. మొత్తం పెరిగి ఎంత అవుతుంది. జీవన్‌రెడ్డిగారు చెప్పినది ఇంప్లిమెంట్ చేసినా యాభై శాతం దాటుతాము. మరల స్ట్రక్ అవుతుంది. అందుకని ఇది ఫ్యుటల్ ఎక్సర్‌సైజ్ అవుతుంది. మొత్తం బొకేను తీసుకొని సెంట్రల్‌కు తీసుకువెళ్లడం మంచిదని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. అయినప్పటికీ ఈ మొత్తం బొకేను అక్కడికి పంపిస్తూ, ఇక్కడ మనం అమలు చేయగలమా లేదా అనేది ఒక మీటింగ్ పెట్టుకుందాము. జీవన్‌రెడ్డిగారిని కూడా తప్పకుండా పిలుస్తాము. అందరం కూర్చుని డిస్కస్ చేద్దాము. ఇంప్లిమెంట్ చేయగలిగితే బాగుంటుంది. యాక్ట్ అయితే అంతా కలిపి బొకేలాగా పాస్ చేస్తున్నాము. ఈ లిమిటెడ్ సబ్జక్ట్ వరకు రాజ్యాంగబద్ధంగా ఉంది. కాబట్టి ముందుకు పోయే ప్రయత్నం కూడా చేయవచ్చు. లేదంటే మొత్తానికి దెబ్బ వస్తుందేమోనని ఆలోచన చేయవలసి ఉంది. ఒక సమావేశం పెట్టుకొని దానిని నిర్ణయిద్దాము. దీనిని యదాతథంగా పాస్ చేసుకొని ముందుకు పోతే బాగుంటుంది. మన పరిధిలో చేయగలిగితే if possible సుప్రీంకోర్టు అడ్వకేట్స్ సలహా తీసుకుందాము. If it can be implemented, let us try to implement. దానిలో ప్రభుత్వానికి భేషజం లేదు. బొకే యాక్ట్‌ను పాస్ చేద్దాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో ప్రాసెస్ చేద్దాము. పార్షియల్‌గా దీనిలో ఉంది కాబట్టి ఆల్‌రెడీ చట్టం

అవుతుంది కాబట్టి జీ. ఓ. ఇచ్చి పాస్ చేయగలమా లేదా అనేది అడ్వకేట్స్‌తో మాట్లాడి ఒక నిర్ణయానికి వద్దామని తెలియ చేస్తున్నాను.

వారు బి.సి.ల గురించి, ఎస్.సి.ల గురించి చెప్పారు. ఎస్‌సిలది షార్ట్ పీరియడ్‌లో చేసుకోవచ్చు. అందులో ఇబ్బంది లేదు, సెన్సెస్ రిపోర్టు ఉంది. రిపోర్టు కూడా త్వరగా ఇవ్వమని అడగవచ్చు. బి.సి.లకు సంబంధించి దానికి రాజ్యాంగ భద్రత లేదు. ఒక రకమైన పరిస్థితిలో ఉంది. దానిని క్వాంటిఫైబుల్, జస్టిఫయబుల్ చేయాలి. దానిలో చాలా కులాలున్నాయి. సుమారు 94 కులాలున్నాయి. అందులో కొంత ఘర్షణ వైఖరి, ఇబ్బంది ఉంది. కాబట్టి దానికి కొంత సమయం పడుతుంది. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో the real composition బి.సి.లలో కాంప్లిసిటీ, మల్టిప్లిసిటీ ఉంది. కులాలు ఎక్కువ ఉన్నాయి. కాబట్టి ఎమ్.బి.సి. వాళ్లు ఎవరు అనేది ఒక సమగ్రమైన నివేదిక కావాలని బి.సి. కమీషన్ వారిని కోరాను. రేపటి తెలంగాణకు ఒక బ్రహ్మాండమైన హిస్టారికల్ డాక్యుమెంట్‌లాగ ఉండాలి. వాళ్లస్థితిగతులు, వృత్తి, ఆర్థిక పరిస్థితులు మొదలైనవన్నీ పరిగణనలోకి తీసుకోవాలి. కంసాలి వృత్తి పోయింది. మీరు (గౌరవ సభాపతిని ఉద్దేశించి) ఆ కులానికి చెంది ఉన్నారు. చాలా ఇబ్బంది జరుగుతోంది. చేనేత మిల్లులు వచ్చిన తరువాత చేనేత వృత్తిలో ఒడిదుడుకులు జరుగుతున్నాయి. రియల్‌గా, కాంక్రీట్‌గా చర్యలు తీసుకోవాలి. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కాబట్టి కాంపోజిషన్ పూర్తి స్థాయిలో సమగ్రత ఉంటే దానిని చేసుకోవచ్చనే ఉద్దేశ్యముతో ఆరు నెలల సమయం తీసుకొని, 31 జిల్లాలను క్షుణ్ణంగా తిరిగి, స్వయంగా పర్యవేక్షించి, హిస్టారికల్ డాక్యుమెంట్ తయారు చేయమని చెప్పాము. ఆ విధంగా జిల్లా కలెక్టర్స్‌కు ఆదేశాలు ఇచ్చారు. బిసి కమీషన్‌వారు ఏ టైమ్‌లో వచ్చినా, ఏ డాక్యుమెంట్ అడిగినా, ఏ వివరాలు అడిగినా వంద శాతం ప్రొవైడ్ చేయమని ప్రభుత్వం నుండి చీఫ్ సెక్రటరీగారు, జిల్లా కలెక్టర్స్‌కు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. Let us take time అని అంటున్నాను. తప్పులేదు. నెల రోజులు ఆలస్యం అయినా ఫరవాలేదు. మన రాష్ట్రంలో చెప్పులు కుట్టే వృత్తి తప్ప మిగిలిన వృత్తులన్నీ బిసిల దగ్గరే ఉన్నాయి. ఎవరి వృత్తి ఏమైంది, ఆగమైందా, ఉందా లేదా అనేది చూడాలి. ప్రత్యామ్నాయ వృత్తి చూపెట్టాలన్నా ఆ రిపోర్టు వస్తేనే మనకు మంచిది. ఆ దృష్టితోనే లాంగ్ రేంజ్‌కు పనికి వచ్చే డాక్యుమెంట్ తయారు చేయమన్నాము. ఒకటి, రెండు నెలలు అయినా ఫరవాలేదు. రిపోర్టు వచ్చిన తరువాత బిసిల రిజర్వేషన్ విషయంలో ఆ విధంగా ముందుకు పోతాము.

جناب محمد معظم خاں (Janab Mohd.Moazam Khan): اسپیکر صاحب! میں آپ کے ذریعہ سی ایم صاحب کا شکریہ ادا کرنا چاہتا ہوں جنہوں نے آج مسلمانوں کے لئے بارہ فیصد تحفظات کا بل اس اسمبلی میں لے کر آیا۔ میں سب سے پہلے یہی کہنا چاہتا ہوں کہ بارہ فیصد تحفظات کا جو بل لایا گیا ہے، اس سے ایسا نہ ہو کہ پرانے چار فیصد تحفظات اکھڑ جائیں۔ مجلس اتحادالمسلمین شروع ہی سے کہہ رہی ہے کہ آپ چار فیصد تحفظات کو قائم رکھیں، اور آٹھ فیصد تحفظات جو BC-A, BC-B, BC-C, BC-D & BC-E کو ہیں، آپ BC-F category کے ذریعہ بھی تحفظات کو لے کر آئیے۔ سنگھ پریوار کے لوگ ایک ذہن بنا کر بیٹھے ہوئے ہیں۔ جب حکومت یہ بل پاس کرکے یہاں سے بھیجے گی تو وہ لوگ برابر ہائی کورٹ میں اس بل کو چیلنج کریں گے۔ ایسا نہ ہو کہ نہ خدا ملا نہ وصال صنم، یہ پرانی چیز بھی گئی اور نئی چیز بھی گئی، دونوں چیزوں سے محرومی ہو، ایسا نہ ہو۔ آپ ایک legal team کو ابھی سے قائم کرکے رکھئے۔ آج آپ کے جو ایڈوکیٹ جنرل ہیں، جب مسلمانوں کو چار فیصد تحفظات مل رہے تھے، اس وقت انہوں نے مسلم تحفظات کی مخالفت کی تھی۔ تو آپ کی یہ بل اس اسمبلی سے تو پاس ہوگی۔ جب سنگھ پریوار اور بی جے پی والے کورٹ کو جائیں گے، آپ ایک مضبوط legal team کو ابھی سے تیار کرکے رکھئے تاکہ یہ لوگ اس بل کو چیلنج کرکے ہمارے تحفظات کو ختم نہ کریں۔ مجلس اتحادالمسلمین شروع سے کہہ رہی ہے کہ بی سی ای category میں already جو لوگ ہیں، آپ ایک بی سی۔ ایف category بنائیے اور اس کے اندر آپ پٹھان کو رکھئے، شیخ کو رکھئے، مغل کو رکھئے، سید وغیرہ کو رکھئے۔ یہ category رکھ کر آپ آٹھ فیصد تحفظات علحدہ دے دیجئے۔ جب کورٹ میں چیلنج ہوگا، خدانخواستہ اگر ایسا کچھ ہوا تو اس کے ساتھ وہ چار فیصد تحفظات ختم نہیں ہونے چاہئیں۔ اور اسپیکر صاحب! میں یہی کہنا چاہ رہا ہوں کہ۔۔۔۔

I would also like to point out that barring BJP, all other political parties in the State, the Congress, TDP, TRS, AIMIM, Communist Party of India and Communist Party of India (M) have already extended their full support to the reservations for backward Muslims since 2004. They have supported the reservations inside and outside the Legislature. The entire Muslim community intelligentsia, religious personalities and political leadership have also whole heartedly hailed the reservations to SCs, STs, BCs and minorities.

**MR.SPEAKER:-** This is clarification….

جناب محمد معظم خاں (Janab Mohd.Moazam Khan): ہاں صاحب! میں clarification کے اندر ہی یہ ساری چیزیں پوچھنا چاہ رہا ہوں۔ ہمارے بیرسٹر راؤ صاحب آئے تھے، second speaker کے بارے میں ہم نے ان سے کہا تھا کہ second speaker کے ذریعہ آپ clarification میں جو بھی پوچھنا چاہ رہے ہیں پوچھئے۔ بل کر انہوں نے اجازت دی تھی۔ اس وجہ سے میں پوچھ رہا ہوں۔

While there was unanimity among major political parties and various sections of society, it is only BJP and other Sangh Pariwar which have voiced their opposition to the Muslim reservation and their activities have dragged the issue to the High Court and the Supreme Court time and again. As I have stated earlier in March 2010, the then Andhra Pradesh Government filed Special Leave Petition in the Supreme Court challenging the Judgment of the Seven Member Bench of the A.P. High Court, which had quashed the reservation as

being unconstitutional on the ground that it cannot be extended on the basis of the religion. While passing the Interim Orders, on 25th March, 2010 the Supreme Court permitted the A.P., Government to provide 4% reservation to the backward classes of the Muslim community. Refusing to stay the Judgment of the A.P., High Court, three Judge bench consisting of the then Chief Justice K.G. Balakrishnan, Justice A.M.Panchal and Justice B.S. Chauhan said, "since it involves important question of Constitution we are referring the matter to the Constitutional Bench for hearing." As a result as many as 14 Muslim groups identified as socially and educational backward sections by the Andhra Pradesh Government were allowed to be eligible for the benefit. I quote the Supreme Court orders… The Government is of the view that certain sections of the Muslim community are socially and educationally backward……

**MR.SPEAKER: -** This is clarification….

جناب محمد معظم خاں (Janab Mohd.Moazam Khan): ہاں صاحب! میں پانچ منٹ میں ختم کر دوں گا صاحب۔ ہو جاتا صاحب۔ ہم یہ پہلے ہی پوچھنا چاہ رہے تھے، لیکن آپ کے ہریش راؤ صاحب نے آ کر assurance دیا اور بولے کہ آپ clarifications میں جتنا رہ سکتے ہیں، رہئے۔

جناب کے۔ چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): خان صاحب! ایک منٹ سنئے۔ قادری صاحب جو آپ کے فلور لیڈر ہیں وہ جو پیش کر رہا تھا بہت ہی اچھے انداز سے پیش کر چکے ہیں۔ اب ایک question آپ نے clarifications میں پوچھا۔ اس کو میں clarify کرتا ہوں۔ اس کے ساتھ آپ تھوڑا اتفاق کر لیجئے۔ چار فیصد تحفظات کی ہمیں جو سہولت ہے وہ بالکل محفوظ رہے گی، برقرار رہے گی۔ آپ کو کوئی فکر کرنے کی ضرورت نہیں ہے۔ ہم اس کا پورا جائزہ لے چکے ہیں۔ اسی لئے ایکٹ میں اب صرف آٹھ فیصد کہہ رہے ہیں، جو بڑھ رہا ہے، اسی بات کو رکھے ہیں۔ اس واسطے کل ملا کر وہ بتاتے ہیں، وہ مرکز میں جا رہا ہے۔ اور ہمارے سامنے یہ بات بھی صاف ہے کہ ہائی کورٹ کے کہنے کے مطابق ہی ہم لوگ پچاس فیصد تک محدود کر کے، پچاس کی حد مان کر چار فیصد تحفظات پر عمل آوری کر رہے ہیں۔ تو اس میں پرانے چار فیصد تحفظات کہیں بھی نہیں جائیں گے، وہ بالکل آئیں گے۔ اللہ کا کرم رہا تو ہم بالکل حاصل کریں گے جیسا ہم نے تلنگانہ کو حاصل کیا۔ بس اس کے ساتھ آپ بھی متفق ہو جایئے۔

جناب محمد معظم خاں (Janab Mohd.Moazam Khan): صاحب! میں آپ کے ذریعے سی ایم صاحب سے یہ کہنا چاہ رہا ہوں کہ آپ ایک اچھی legal team بنائیے۔ آج جو بل پاس ہوگا، کل کو یہ بی جے پی کے لوگ کورٹ کو جائیں گے۔

جناب کے۔ چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): خان صاحب! میں آپ کی بات سے متفق ہوں۔ ہم سپریم کورٹ کے اچھے سے اچھے وکیلوں اور دستور کو جاننے والے وکلاء کی legal team کو تیار رکھیں گے۔

2.40 మ. **శ్రీ ఆర్. కృష్ణయ్య : -** అధ్యక్షా, ప్రభుత్వం, ముస్లిమ్ మైనారిటీలకు సంబంధించి రిజర్వేషన్ శాతాన్ని పెంచుతున్నారు. బీసి (ఈ) లో అయిదు గ్రూపులున్నాయి. ఒక గ్రూపుకి రిజర్వేషన్‌ని పెంచి, మిగతా నాలుగు గ్రూపులకు పెంచలేదనే అసంతృప్తి, ఆందోళన బీసి వర్గాలలో ఉంది. కాబట్టి, ఇతర గ్రూపులకు సోషియో, ఎకనామిక్ సర్వే అవసరం లేదు. 1986లో, 1994లో అనేక సందర్భాలలో హైకోర్టులో కేసు ఏర్పడినప్పుడు, జనాభా లెక్కల ప్రకారం, వివరాలు సైంటిఫిక్‌గా ఉంటే, ఖచ్చితంగా రిజర్వేషన్స్ పెంచుకోవచ్చని హైకోర్టు చెప్పింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు సంబంధించిన కేసులో కూడా సుప్రీంకోర్టు కూడా చెప్పింది. బీసి రిజర్వేషన్స్‌కి ఇంకో ఆరు నెలలు అవసరం లేదు. ఇటీవల జరిపిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను బీసి కమీషన్‌కి ఇచ్చి, రికమండేషన్ ఇవ్వమంటే, అరగంటలో ఇస్తారు. మీరు చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. ఆ దిశగా .....

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు :-** అధ్యక్షా, ఒక్క విషయం గమనించాలి. కొత్త రాష్ట్రం వచ్చింది. అరవై సంవత్సరాలలో కాని పని, అరగంటలో, ఆరు నిమిషాలలో అయిపోవాలంటే ఎట్లా? అరగంటలో కమీషన్ రిపోర్ట్‌ను రాసి ఇస్తుందా? సాధ్యం అయ్యే పనేనా అది ? ఇందాక జీవన్‌రెడ్డి గారు అన్నారు. వారు చెప్పిన డాటా నా దగ్గర కూడా ఉంది. 2011 సెన్సెస్ ప్రకారం గిరిజనుల రిజర్వేషన్ 9.08గా శాతంగా ఉంది. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం చూస్తే 9.91 శాతం ఉంది. ఇది మనం చేసుకున్న సర్వేనే. బట్, దీనిని లెక్క పెట్టరు. మన గవర్నమెంట్ చేసిన సర్వేనే ఇది. This will not be counted. Only సెన్సెస్ అనీ అంటారు. చాలా చిత్ర విచిత్రంగా ఉంటుంది. కొన్ని విషయాలలో అయితే, 2001 సెన్సెస్ అంటారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కథ అట్లా ఉంది. కొన్నింటికి 2011 సెన్సెస్ అని, కొన్నింటికి 2001 సెన్సెస్ అని, ఇంకా కొన్నింటికి అయితే ఫ్యామిలీ ప్లానింగ్‌ను దృష్టిలో పెట్టుకొని 1980 సెన్సెస్ అని అంటారు. ఎందుకంటే, ఫ్యామిలీ ప్లానింగ్ ఇంప్లిమెంట్ చేసిన సెన్సెస్ ఉన్నాయి, ఇంప్లిమెంట్ చెయ్యనివి కూడా ఉన్నాయి. ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా వాళ్లు 1980 నుండి లెక్కపెడతారు. ఇది కూడా చాలా చిత్ర విచిత్రంగా ఉంది మన దగ్గర. కృష్ణయ్య గారూ, మీరు అన్నంత మాత్రాన బీ.సి.లు అసంతృప్తిగా గురవ్వరు. ఎందుకు గురవుతారు? అంత అగాధం లేదు. బీసీలకు గవర్నమెంట్ ఏమి చెయ్యడం లేదా? నేను ఇనీషియల్ రిమార్క్స్‌లోనే చెప్పాను. Government is very seriously committed to improve the reservation of BC category. అని నేను స్పష్టంగా చెబుతున్నాను. రెండు రోజులు వెనకో, ముందో అవుతుంది. మళ్లీ ఎవరూ క్వశ్చన్ చెయ్యకుండా, ఇది రాజ్యాంగంలో లేదు కాబట్టి ఎస్సీ, ఎస్టీలకే ఉంది కాబట్టి డాటాను సమగ్రంగా తీసి పర్‌ఫెక్ట్‌గా చేద్దాము. నేను చెప్పింది అప్పర్ లిమిట్ కృష్ణయ్య గారూ. ఆరు నెలలు అంటే, ఆరు నెలల తరువాత ఇవ్వమని కాదు. ఆరు నెలలు అనేది అప్పర్ లిమిట్. అక్కడున్నది కూడా బీసి వ్యవస్థకు సంబంధించిన వ్యక్తి అయిన రాములు గారు ఛైర్మన్‌గా

ఉన్నారు. మీరు పిటీషన్ ఇవ్వండి, వారిని ఇంప్రెస్ చెయ్యండి. వారిని కొంచెం కష్టపడమనండి. రోజుకు రెండు గంటలు ఎక్కువ కష్టపడమనండి. మూడు నెలల్లో నివేదిక ఇవ్వమనండి, రెండు నెలల్లో ఇవ్వమనండి. రెండు నెలల్లో చేద్దాము. మనకు అభ్యంతరం లేదు. ఇదే హౌస్‌లో మళ్లీ మాట్లాడదాము. స్పెషల్ సెషన్ పెడదాము. నా రిక్వెస్ట్ ఏమిటంటే, ఓవర్‌నైట్‌లో అయిపోవాలనే కోరిక కూడా కరెక్ట్ కాదు. ఓవర్‌నైట్‌లో సాధ్యం కాదు. Definitely, Government is committed. బీసీలకు రిజర్వేషన్ శాతాన్ని పెంచడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. డెఫినెట్‌గా పెంచుతాము. బీసీ కమీషన్ రిపోర్ట్ తీసుకుంటాము. పర్ పర్సెంట్ రిజర్వేషన్‌ను ఎస్సీలకు కూడా పెంచుతాము. ఎస్సీ కమీషన్‌ను నియమించబోతున్నాము. వాళ్లను కూడా వీలైనంత తొందరలో రిపోర్ట్ ఇవ్వమంటాము. అది సెన్సెస్ ఫిగర్ కాబట్టి, రిపోర్ట్ తొందరగా రాగలుగుతుంది. ఇదేమో కొంచెం అసెస్ చెయ్యాలి. తిరగాలి, చెప్పాలి, రికార్డ్ బిల్ట్ చెయ్యాలి. ఆ మాత్రం ఓపిక మనకు అవసరం ఉంటుంది. సిక్స్ మంత్స్ అనేది మేము పెట్టిన అప్పర్ లిమిట్. అంటే, ఆరు నెలల తరువాత ఇవ్వమనే ఉద్దేశ్యం కాదు. అది అప్పర్ లిమిట్ కాబట్టి, మీరు కూడా వాళ్లను కలవండి, మేము కూడా వాళ్లను ఎక్స్‌పిడీషియస్‌గా ఇవ్వమని రిక్వెస్ట్ చేస్తాము. ఎంత తొందరగా రిపోర్ట్ వస్తే, అంత తొందరగా శాసన సభ ప్రత్యేక సమావేశం పెట్టి అయినా సరే, బిల్లును తయారు చేసుకుందాము.

**శ్రీ సున్నం రాజయ్య :-** అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈ రిజర్వేషన్‌ను పూర్తిగా సమర్థిస్తున్నాను. బీసీ (ఈ) లకు సంబంధించి 12 శాతం రిజర్వేషన్‌ని పెంచడం అనేది శుభ పరిణామం. ముఖ్యమంత్రి గారు ఒక విషయం చెప్పారు. ఎస్టీల విషయంలో నాకు ఒక అభ్యంతరం ఉంది. కాగిత లంబాడ, కోయలకు సంబంధించి గ్రామాలలో అంతర్గత తగాదాలున్నాయి. ఇప్పుడు సమసిపోతున్నాయి. ఈ రెండు తెగలను కలపడం వల్ల మళ్లీ మనకు ఇబ్బందులు వస్తాయి. కాబట్టి ఈ విషయాన్ని ఎక్స్‌పర్ట్ కమిటీకి పంపిస్తే బాగుంటుంది. కొంచెం పరిశీలించి, తరువాత తీసుకుంటే మంచిదని, దాన్ని ఆపాలని కోరుతున్నాను. గిరిజన సాంప్రదాయాలు, లంబాడ, కోయ తెగలకి లేవని తెలుస్తున్నాయి. ఈ రెండు తెగలకు సంబంధించి ఆపి, మిగతావి యథాతథంగా ఖచ్చితంగా అమలుజరపాలన్నది నా సూచన. రెండవది, చాలా ప్రౌడ్‌గా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల గురించి ఆలోచిస్తుందని చెబుతున్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్స్ ఇవ్వాలని కేంద్రాన్ని కోరండి. పరిశ్రమలు పెట్టుకునే వారికి నీరు, కరెంట్, మనం ఉచితంగా ఇస్తున్నాము. అలా చేస్తే పరిశ్రమల్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఓసి, బీసిలలో ఉన్నటువంటి పేదలకు కూడా ఉద్యోగాలు వస్తాయి కాబట్టి ఈ రెండు విషయాలలో స్పష్టత ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, ప్రగతిశీల పార్టీ నాయకుడు ఆయన. సాటి గిరిజనుల పొడ కూడా మాకు గిట్టదు అనే మాట ఏ విధంగా ప్రగతిశీలమవుతుందో వారే ఆలోచన చెయ్యాలి. నేనే రాజయ్య గారికి అపీల్ చేస్తున్నాను. కొద్దిగా సహనం అవసరం మనకు. వారు కూడా పేదలు. ఎన్నో రోజుల నుండి వారు బాధ పడుతున్నారు. వాళ్లను దృష్టిలో పెట్టుకొని మనం కొంచెం ఎక్కువగా చేస్తున్నాము. దయచేసి ఆ విషయంలో కొద్దిగా సహనం పాటించాలని నా సలహా.

**MR.SPEAKER:-** The question is:

"That the Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the Services under the State) Bill, 2017, be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2-9, CLAUSE 1, ENACTING FORMULA AND TITLE:**

**MR. SPEAKER:-** The question is:

"That Clauses 2-9, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clause 2-9, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

**MR.SPEAKER:-** I shall now request the Hon'ble Chief Minister to move the motion for passing the Bill.

**SRI K. CHANDRASEKHAR RAO (HON'BLE CHIEF MINISTER):-** Speaker Sir, I beg to move:

"That the Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of seats in educational institutions and of appointments or posts in the services under the State) Bill, 2017, be passed.

**MR. SPEAKER:-** Motion moved. The question is:

"That the Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of seats in educational institutions and of appointments or posts in the services under the State) Bill, 2017, be passed.

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

(Thumping of the benches as Applause from the Treasury Benches)

## తెలంగాణ వారసత్వపు (రక్షణ, పరిరక్షణ, సంరక్షణ మరియు నిర్వహణ) బిల్లు, 2017

**(ఎల్.ఎ.బిల్లు నెం.7/2017) (ఆమోదించబడినది)**

**MR.SPEAKER**:- I request the Minister for Scheduled Tribes Development, Tourism and Culture to move the motion for leave to introduce the Telangana Heritage (Protection, Preservation, Conservation and Maintenance) Bill, 2017.

**SRI AZMEERA CHANDULAL (MINISTER FOR SCHEDULED TRIBES DEVELOPMENT, TOURISM AND CULTURE):** Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Heritage (Protection, Preservation, Conservation and Maintenance) Bill, 2017.

**MR.SPEAKER:-** Motion Moved. The question is :

"That leave be granted to introduce the Telangana Heritage (Protection, Preservation, Conservation and Maintenance) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

**MR.SPEAKER:-** I request the Minister for Scheduled Tribes Development, Tourism and Culture to move the motion for taking into consideration the Telangana Heritage (Protection, Preservation, Conservation and Maintenance) Bill, 2017.

**SRI AZMEERA CHANDULAL (MINISTER FOR SCHEDULED TRIBES DEVELOPMENT, TOURISM AND CULTURE):-** Speaker Sir, I beg to move:

"That the Telangana Heritage (Protection, Preservation, Conservation and Maintenance) Bill, 2017, be taken into consideration."

**MR.SPEAKER:-** Motion moved. Now I request the Minister to explain the salient features…

**2.50 మ.** **శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, గత అవశేషాంధ్ర ప్రదేశ్‌లో హెరిటేజ్ బిల్లును తీసుకొచ్చినప్పటికీ అనేక లొసుగులు, లోపాలతో ఆ బిల్లు అర్థం, పర్థం లేకుండా ఉండిపోయింది. ఆరోజు అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీ కింద పెట్టి దానిని కేవలం హైదరాబాదు నగరానికి మాత్రమే పరిమితం చేసి హుడా ద్వారా ఇనీషియల్‌గా బిల్లును తీసుకొచ్చారు which is basically wrong. ఎందుకంటే హిస్టారికల్ మాన్యుమెంట్లు, చారిత్రాత్మక అవశేషాలు మనకు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ఉన్నాయి. ఫోర్ట్స్, కట్టడాలు, గుడులు వంటివి అనేక రకాలుగా ఉన్నాయి. వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉన్నప్పటికీ గత పాలకులు ఎందుకో విస్మరించారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భవనాలను మాత్రమే తీసుకొని హెరిటేజ్ కట్టడాల క్రింద రక్షించారు. దాంట్లో గ్రీన్‌ల్యాండ్ గెస్ట్‌హౌస్‌ను కూడా హెరిటేజ్ భవనం కింద తీసుకున్నారు. అసలు గ్రీన్‌ల్యాండ్ గెస్ట్‌హౌస్‌కి హెరిటేజ్‌కి ఏం సంబంధమనేది ఎంత ఆలోచించినా అర్థం కాని పరిస్థితి ఉన్నది. అందుకోసమే తెలంగాణ రాష్ట్ర హెరిటేజ్ బిల్లు ఉండాలి. అసలు హుడాకు సంబంధించో లేదంటే హైదరాబాదు నగరానికి సంబంధించో బిల్లు ఉండకూడదనే ఉద్దేశంతో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఖచ్చితంగా హెరిటేజ్ బిల్లు అనేది ఏ విధంగా ఉంటే బాగుంటుంది, అందులో ఏ కోటలు, ఏ చారిత్రక ప్రదేశాలు, నగరంలో ఉన్న చారిత్రాత్మక ప్రాధాన్యతాంశాలు ఏవేవి చేర్చాలనేది చీఫ్ సెక్రటరీ గారి అధ్యక్షతన కమిటీ వేసి ఒక సమగ్రమైన స్టడీ చేసిన తరువాత పురాతన కట్టడాలను రక్షించాలనే భావనతో ఈ బిల్లును తీసుకొచ్చాము. వాస్తవానికి ఇందులో ఎలాంటి కాంట్రవర్సీ లేదు. ప్రభుత్వానికి కూడా వేరే ఉద్దేశాలు లేవు. రాష్ట్రం యొక్క చారిత్రక అవశేషాలను, ఆర్కియాలజికల్‌గా ఉన్న అవశేషాలను సమగ్రంగా పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించడం మన జనరేషన్ యొక్క కర్తవ్యం కాబట్టి ఈ బిల్లును యునానిమస్‌గా పాస్ చేస్తే బాగుంటుందని తమరి ద్వారా తెలియజేస్తూ సభ్యులెవరైనా సలహాలు, సూచనలు చేస్తే భేషజాలకు పోకుండా తు.చ తప్పకుండా ప్రభుత్వం పాటించడానికి సిద్ధంగా ఉన్నదని తెలియజేస్తున్నాను.

**MR. SPEAKER:-** The question is:

"That the Telangana Heritage (Protection, Preservation, Conservation and Maintenance) Bill, 2017, be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered

## CLAUSES, SCHEDULES, ENACTING FORMULA AND TITLE

**MR. SPEAKER:-** I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2-22, Schedules 1, 2 and 3, Clause 1, Enacting Formula and Title and they are before the House.

The question is:

"That Clauses 2-22, Schedules 1,2 and 3, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(కాంగ్రెస్ సభ్యులు డా. జి.చిన్నారెడ్డి మరియు శ్రీ ఎస్.ఏ సంపత్ కుమార్‌లు మాట్లాడటానికి అవకాశమివ్వాలని కోరారు )

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, వాస్తవానికి మాకు ఎలాంటి భేషజాలు లేవు. సభ్యులు ఏమైనా సలహాలు, సూచనలు ఇవ్వదల్చుకుంటే ఇవ్వొచ్చు.

**MR.SPEAKER:-** Yes, Sampath Kumar Garu…..

**శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ (అలంపూర్):-** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు బిల్లును ప్రవేశపెడుతూ సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వమన్నారు. ఈ బిల్లులో అనేక విషయాలను విశదీకరించారు. కానీ అక్కడక్కడ ఉన్నటువంటి అనుమానాలను మీద్వారా ప్రభుత్వం నుంచి నివృత్తి చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాను. వారసత్వ సంపదను భావితరాలకు అందించడానికి, తరతరాలుగా తెలంగాణ ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువుటద్దంగా ఉన్న కట్టడాల మార్పులు గానీ గుళ్లు, గోపురాలు గానీ, కోటలు గానీ, ఏవైనప్పటికీ వాటిని కాపాడి భవిష్యత్ తరాలకు కూడా అందించాలి. దశాబ్ధాల క్రితం మన సాంప్రదాయాలు, మన కట్టడాలు, ఆచారాలు ఈ విధంగా ఉండేవని భవిష్యత్ తరాలకు కూడా తెలియజేయడానికి వారసత్వ సంపదను కాపాడి భవిష్యత్ తరాలకు అందించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ బిల్లు చాలా విశదంగా అనేక పేజీలలో ఉన్నప్పటికీ after going through this Bill నేను కొన్ని సూచనలు చేయదల్చాను. హెరిటేజ్‌కి సంబంధించిన కట్టడం వరకే మనం పరిమితమై ప్రయత్నం చేస్తున్నాము గానీ దాని చుట్టుపక్కల ఉన్న ప్రాంతం మాత్రం వీలైనంతవరకు అన్యాక్రాంతమవుతున్నందున హెరిటేజ్ స్ట్రక్చర్స్ డ్యామేజ్ అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. కాబట్టి ప్రభుత్వం ఇటువంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన అవసరమున్నది.

తెలంగాణ రాష్ట్రంలో అనేక రకాలైన హెరిటేజ్ కన్‌స్ట్రక్షన్స్, మాన్యుమెంట్లు ఉన్నప్పటికీ చాలావరకు కేంద్ర ప్రభుత్వం ఐడెంటిఫై చేసిన దాంట్లోనే దాదాపు 60 శాతం తెలంగాణ హెరిటేజ్ స్ట్రక్చర్స్ have been facing shortage of staff and funds. వాటిని మెయింటెయిన్ చేయడానికి భవిష్యత్ తరాలకు వాటిని అలాగే ప్రిజర్వ్‌చేసి చూపించడానికి అవసరమైన ఇన్‌గ్రీడియంట్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫండ్స్ లేకపోవడం వల్ల ఇబ్బంది అవుతున్నందున వీటికి సంబంధించి కూడా ఆలోచించాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. వీటితోబాటు ప్రైవేట్ ఆర్గనైజేషన్ అయిన ఆగాఖాన్ ఫౌండేషన్ అనేది ఒకటే ముందుకొచ్చి కొన్నిచోట్ల చేస్తున్నది. వీరికి ప్రభుత్వం నుంచి ఫైనాన్షియల్ అసిస్టెన్స్, మ్యాన్‌పవర్ అసిస్టెన్స్ లేదంటే డిపార్ట్‌మెంటల్ ప్రొటెక్షన్ లేకపోవడం వల్ల ప్రైవేట్ ఆర్గనైజేషన్‌ల ద్వారా అసిస్టెన్స్ తీసుకుంటున్నాము. అంతే కాకుండా సిబ్బంది కూడా చాలా తక్కువగా ఉండటం వల్ల హిస్టారికల్ ప్రదేశాలు, మాన్యుమెంట్లు, వారసత్వ సంపదను గానీ భావి తరాలకు చూపించలేకపోతున్నామనే అభద్రతా భావం మనందరిలోనూ ఉన్నది.

వారసత్వ సంపదకు సంబంధించి ఆర్థిక ఇబ్బంది ఉన్నా, మ్యాన్‌పవర్ ఇబ్బంది ఉన్నా, ప్రొటెక్షన్ లేకపోయినా భవిష్యత్ తరాలకు కాస్తోకూస్తో మార్పు చూపించొచ్చు కానీ ఇన్‌ట్యాంజిబుల్ అంటే which cannot be seen, which cannot be touched, which cannot be felt అనే దానికి సంబంధించి మన భాష, యాస, ప్రాస ఉన్నప్పటికీ మనం చూడలేము, కనబడదు, ఫీల్ రాకపోయినప్పటికీ భవిష్యత్ తరాలకు మన భాష, యాస, ప్రాస, వేషధారణ చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. కాబట్టి ఇన్‌ట్యాంజిబుల్ సంపద మీద కూడా ఇంకా ఎక్కువ కాన్‌సంట్రేట్ చేయాల్సిన అవసరమున్నది. ప్రభుత్వమిచ్చిన బిల్లు కాపీలో 6th clause, 9th clauseను గమనిస్తే సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారులు may be experts or may not be experts కానీ ఒక ఐ.ఏ.ఎస్. అధికారి ఎక్స్‌పర్ట్ అని అతనిని డైరెక్టర్‌గా నియమిస్తే అతను ట్రాన్స్‌ఫర్ అయిన తరువాత వచ్చే మరొక ఐ.ఏ.ఎస్. అధికారి ఎక్స్‌పర్ట్ కావచ్చు, కాకపోవచ్చు. కాబట్టి ఆ కమిటీలలో గానీ బోర్డులలో గానీ ఎక్స్‌పర్ట్ అధికారులను సభ్యులుగా నియమిస్తే వారసత్వ సంపదను కాపాడి భవిష్యత్ తరాలకు అందించడానికి పకడ్బందీ చర్యలు తీసుకునే

అవకాశముంటుంది. జిల్లాలలో కూడా వీటికి సంబంధించి కొన్ని కమిటీలు ఉన్నాయి. ఆ కమిటీలలో కూడా స్థానికంగా ఉండే ప్రజలకు తరతరాలుగా ఆ ప్రాంతంలోని స్ట్రక్చర్ గురించి గానీ, మాన్యుమెంటు గురించి గానీ పూర్తి సమాచారం తెలిసి ఉంటుంది కాబట్టి స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులను గానీ లేదంటే స్థానికులను గానీ సదరు కమిటీలలో సభ్యులుగా నియమిస్తే బాగుంటుంది.

ఇందాక గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులో కొన్ని లొసుగులున్నాయని చెప్పారు. మనది కొత్త రాష్ట్రం గనుక చాలా పకడ్బందీగా ముందుకుసాగుతూ మన తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరమున్నదని అన్నారు. నాకున్న సమాచారం ప్రకారం డిసెంబర్, 1995లో జి.ఓ.నెం.542 వచ్చింది. ఆ జి.ఓ ప్రకారం గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించి "regulations and guidelines for covering Heritage Buildings and Heritage Projects" అని ఉన్నది.

**3.00 మ.**

(గౌరవ ఉప సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

2015వ సంవత్సరంలో వచ్చిన జీ.ఒ.నెం.542 కారణంగానే హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి సంబంధించిన రెగ్యులేషన్ నెం. 13 రావడం జరిగింది. కానీ, దానికి అడ్వర్స్‌గా మరో జీ.ఒని కూడా 2015వ సంవత్సరంలోనే తేవడం జరిగింది. వీటిలోని ఒక అంశం గురించి ప్రస్తుతం తెలియజేస్తాను. డిసెంబర్ 07, 2015వ సంవత్సరంలో జీ.ఒ. ఎమ్.ఎస్. నెం .183 తీసుకురావడం జరిగింది.

హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటికి సంబంధించిన మాన్యుమెంట్స్‌ని కాపాడుకునే గైడలైన్స్‌లో రెగ్యులేషన్ నెం.13ని 2015వ సంవత్సరంలో రద్దు చేసి, ప్రభుత్వానికి, ఆ డిపార్టుమెంటుకు డిస్క్రీషనరీ పవర్స్ ఇచ్చి వారసత్వ సంపదను ఏమీ కావాలంటే అది చేసుకోవచ్చనే అధికారాన్ని ఇవ్వడం వల్ల హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారసత్వ సంపదకు సంబంధించిన అనేక ప్యాలెస్‌లు, కోటలు, భవనాలు, మసీదులు ఇతరుల చేతుల్లోకి వెళ్లాయనేది వాస్తవం. ఈ విషయానికి సంబంధించిన ఒక ఉదాహరణను ప్రస్తుతం సభ ముందుకు తీసుకువస్తాను. బంజారాహిల్స్, ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ చౌరస్తా నుంచి క్యాన్సర్ ఆసుపత్రికి పోయే మార్గంలో ఎడమ వైపు సోషల్ వెల్ఫేర్ ఐ.ఏ.ఎస్. స్టడీ సర్కిల్ దగ్గర ఉన్న ప్యాలెస్‌ను నేను కాలేజీకి సైకిల్ మీద పోయే సమయం నుంచి కారులో ప్రయాణించే సమయం వరకు ప్యాలెస్‌ని చూడటం జరిగింది. కానీ, ఈ మధ్య కాలంలోనే అది కనుమరుగు అయింది. That was also notified as Monument of our State, ఆ వారసత్వ సంపద ఉన్న 7000 చదరపు గజాల స్థలంలో సెల్లార్లు వస్తున్నాయి, ప్యాలెస్ ఏవిధంగా కనుమరుగు అయింది, ఏ విధంగా చేతులు మారిందనే విషయంలో క్లారిటి రావాలి. ఇది ఒక్క ఉదాహరణే, ఇలాంటివి ఇంకా ఎక్కడెక్కడ ఎన్ని ఉన్నాయనే విషయాలను పరిశీలిస్తామో అనే ఆలోచనతో చెబుతున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

ఇంతసేపు మాట్లాడినప్పటికీ ఎలాంటి గొడవ లేదు. కానీ, ఈ సైట్ గురించి మాట్లాడితే ఎందుకు ఇంత అంతరాయం. కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు చుట్టు ఉన్న ప్రదేశంలో గల మాన్యుమెంట్స్‌ని ప్రొటెక్ట్ చేయడానికి ఇన్ని గజాల్లో ఇన్ని బిల్డింగ్‌లు అని పెట్టిన రిస్ట్రిక్షన్స్ అన్నింటిని తీసేయాలి. నేను తెలియజేసిన బంజారాహిల్స్ రోడ్డు నెం.14లో 7000 చదరపు గజాల స్థలంలోని ప్యాలెస్ గురించిన విషయంలో అనేక వార్తలు, అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతానికి నేను ఒకే ఉదాహరణను చెబుతున్నాను, ఇలాంటివి అనేకం ఉండవచ్చు, ఇలాంటివి ఎక్కడున్న వాటిని వెలికితీసి, ప్రభుత్వానికి కళంకం వచ్చే ఏ విషయాన్నైన నిష్పక్షపాతంగా పరిశీలించి సరైన నిర్ణయం తీసుకొని మన ప్రభుత్వానికి అటువంటి పేరు రాకుండా, కొత్తగా వచ్చిన తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ వారసత్వ సంపదను పూర్తిగా రక్షిస్తుంది, రాబోయే తరాలకు చూపిస్తుంది, రాబోయే తరాలకు అందించే విధంగా పరిరక్షిస్తుంది, కావాల్సిన నిధులను అందిస్తుంది అనే విధంగా కాస్తోకూస్తో ఈ బిల్లులో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

7000 చదరపు గజాల్లోని నోటిఫైడ్ చేసిన వారసత్వ సంపద ప్రస్తుతం కనబడలేదని నేను తెలియజేసిన విషయమై సంబంధిత మంత్రిగారు మరియు ముఖ్యమంత్రి గారు విచారణ చేయించాలని, దీనితోబాటుగా ఇలాంటి మిగతా వాటన్నంటిని దృష్టిలో పెట్టుకొని, విచారణ చేసి వారసత్వ సంపదను పూర్తిగా రాబోయే తరాలకు చూపించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని అభినందిస్తూ, స్వాగతిస్తూ, పూర్తిగా బిల్లుకు మద్దతు తెలియజేస్తున్నాను.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, యాక్ట్ పాస్ చేసినప్పుడు యాక్ట్‌లో ప్రతి విషయం ఉండదు. ఏ యాక్టుకైనా క్రింద రూల్స్ ఇష్యూ

చేస్తాము. ఆ రూల్స్‌లో ఏ చర్యలు తీసుకోవాలి, ఏ విధంగా చేయాలనే పూర్తి వివరణ ఉంటుంది. సంపత్ కుమార్ గారు తెలియజేసిన బిల్డింగ్‌కు కొన్ని గజాల దూరంలోనే మా సొంత నివాసం ఉంటుంది. వారు తెలియజేసిన విషయం పూర్తి స్థాయిలో కరెక్ట్ కాదు. నిజానికి ఆ భవనం హెరిటేజ్ భవనమే కాదు. ఆ బిల్డింగ్‌కు సంబంధించి నాకు పూర్తి స్థాయిలో సమాచారం ఉంది. మా ఇల్లు నిర్మించక ముందు నుంచే ఆ భవనం గురించి తెలుసు. ఆ బిల్డింగ్ హెరిటేజ్ బిల్డింగే కాదు, మీకు తప్పుడు సమాచారం ఉంది, మీకు ఆ విషయంలో అపోహ ఉన్నది కావున దానిని సవరించుకోవాలని కోరుతున్నాను. హెరిటేజ్ అంటే దానికో అర్థం ఉండాలి. గతంలో కొన్ని జరిగినందున ఈ రోజు మనం బాధపడుతున్నాము.

1960వ సంవత్సరంలో సుప్రీం కోర్టు అబ్జర్వేషన్ మరియు మరొకటి వచ్చిందని ఆ రోజున ఉన్న కేంద్ర ప్రభుత్వం మీ దగ్గర రిజర్వ్ చేయగల్గిన ల్యాండ్స్ అన్నింటిని ఫారెస్ట్‌కి రిజర్వ్ చేయాలని రాష్ట్రాలన్నింటికి ఆదేశాలు ఇవ్వగా పాలోమని ఎదురు వచ్చిందల్లా రాశారు. ఆ విధంగా చేయడం వల్ల ప్రొటెక్ట్ అయ్యాయా అంటే అదీ లేదు. ఈ రోజు నిజానికి అక్కడ ఫారెస్టు లేదు. కానీ, ప్రజా ప్రయోజనాల కోసం దానిని అక్వైర్ చేయాలంటే ఒక సమస్య, ఒక గందరగోళం వస్తోంది, ఆ విషయాల్లో గ్రీన్ ట్రైబ్యునల్, సౌత్ ఇండియా ట్రైబ్యునల్, న్యూ ఢిల్లీ ట్రైబ్యునల్ మొదలైనవి ఉన్నాయి. టైమ్ ఈజ్ ఏ డైనమిక్ సిట్యుయేషన్. ఇటువంటి విషయాల్లో 1960లో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవు. పరిణామం చెందుతున్న దాని ప్రకారం నిర్ణయాలు తీసుకుంటాము. గ్రీన్ ల్యాండ్ గెస్ట్‌హౌస్‌కి హెరిటేజ్ వ్యాల్యూ ఉన్నదా, వెనకటి కట్టారు కాబట్టి హెరిటేజ్ అయింది. నిజంగా దానికో చారిత్రక ప్రాధాన్యత ఉండి దానిని చరిత్రగా రక్షించుకోవాల్సిన అవసరం ఉంటే దానిని రక్షించుకుంటాము.

వరల్డ్‌లోని బెస్ట్ సిటి బ్రెజిల్‌లోని రియోడిజనెరోలో న్యూట్రల్ పర్సన్ మేయర్ అవుతారు. సెన్సిటైజేషన్ ఆఫ్ అర్బన్ ల్యాండ్ యుటిలైజేషన్‌ని మొదటి స్టేజ్‌గా తీసుకున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ న్యూఢిల్లీ కన్నా పెద్దది, కానీ న్యూఢిల్లీ దేశ రాజధాని అయినందున ఈరోజు రెండున్నర కోట్లకుపైగా జనాభతో ఉంది. అవసరాలు మారుతాయి, జనాభ పెరుగుతుంది కానీ ల్యాండ్ మాత్రం పెరగదు. కాబట్టి ఆ మేయర్ సెన్సిటైజేషన్ ఆఫ్ ఎగ్జిస్టింగ్ ల్యాండ్ యుటిలైజేషన్ ఇన్ అర్బన్ ఏరియాస్ అని తీసుకున్న ఆ ఫిలాసఫీ మీదనే వరల్డ్స్ క్లీన్ అండ్ గ్రీన్ సిటిగా రియోడీజనెరో ట్రాన్స్‌ఫార్మ్ అయింది. ఏ చట్టాలు అయిన మనము చేసుకునేవి. కానీ, ఏ చట్టాలు కూడా మన కాళ్లు చేతులు కట్టేసుకునేవి ఉండవు. Time is a dynamic situation. తెలివైన ప్రభుత్వాలు ఉన్నప్పుడు యాక్టులు మార్చుకుంటూ ముందుకు పోవాలి.

ప్రభుత్వానికి కళంకం తెచ్చే ఏ పని చేయరాదని చెప్పినందుకు సంపత్‌గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మేము చచ్చినా కూడా ప్రభుత్వానికి కళంకం తెచ్చే పని చేయము, మీకు అలాంటి సందేహం వద్దు, మీకెవరైన అపోహ సంఘం వాళ్లు చెబితే ఆ పేపర్‌ని నాకు పంపించండి ఒక్క నిమిషంలో క్లియర్ చేస్తాను. అటువంటి వాటికి ఈ ప్రభుత్వంలో తావు లేదు, మీరు సందేహ పడాల్సిన అవసరమే లేదు. మీరు సలహా ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు. ఇది హైదరాబాద్ నగరంతోబాటుగా మొత్తానికి విస్తరిస్తున్నాము.

సంపత్ గారు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో జోగులాంబ అమ్మవారు ఆలయం ఉంది. పుష్కరాల సమయంలో నేను మరియు వారు కలిసి పూజలు కూడా చేశాము. ఆ ఆలయాన్ని ఆర్కియాలజీకి అప్పగించారు. అక్కడ దీపం పెడదామంటే ఒక పంచాయతీ, ఒక గజం భూమిని కలుపుదామంటే పంచాయతీ, ఒక బల్బు పెడదామంటే పంచాయతీ, భయంకరమైన ఇబ్బంది. విపరీతంగా భక్తులు పెరుగుతున్నందున సౌకర్యాలు పెంచే అవసరం ఉంది. కానీ, అడుగు తీసి అడుగు పెడదామంటే సమస్యగా ఉంది. దానిని కూడా మనం రెవ్యూ చేసుకోవలసి ఉంది.

గోల్కొండ కోటను మన కాకతీయ రాజులు కట్టారు, ఆ తరువాత కులీకుతుబ్‌షాహీలు వచ్చారు. ఆగస్టు 15న ఢిల్లీలో ఎర్రకోటలో జెండాను ఎగురవేసిన విధంగా మన దగ్గర ఉన్న చారిత్రక కట్టడమైన గోల్కొండ కోటలో జెండాను ఎగురవేస్తున్నాము. గోల్కొండ మన సంపద, మన వ్యవస్థ అయినప్పటికీ ఆర్కియాలజీకి అప్పగించిన పుణ్యానికి బాధ్యత గల ప్రభుత్వానికి కూడా 15 ఆగస్టున జెండా ఎగిరేయడానికి ప్రతి నిమిషం ఢిల్లీ నుంచి పర్మిషన్ తీసుకోవాలి, ఇటువంటి సమస్యలు ఉన్నాయి.

ఈ కమిటీకి చీఫ్ సెక్రటరి ఛైర్మన్‌గా ఉన్నందున, తరువాత వచ్చే ఏ చీఫ్ సెక్రటరీ అయినా కంటిన్యూగా ఛైర్మన్‌గా ఉండటం వల్ల, హైయ్యస్ట్ బ్యూరో క్రాటిక్ చీఫ్ హెడ్‌గా ఉంటే సేఫ్టీ ఉంటుందని అనుకున్నాము. ఈ బిల్లు పాస్ అయిన తరువాత నా లెవెల్లోనే మన స్టేట్‌లో ఉన్న పిక్చర్ ఏమిటనేది చీఫ్ సెక్రటరీ గారిని, అన్ని పార్టీలను

పిలిచి మాట్లాడుదామని చీఫ్ సెక్రటరీ గారిని కోరుతున్నాను. ఈరోజు సభ ఒప్పుకున్నట్లైతే అపొజిషన్ లీడర్ గారి ప్రాతినిధ్యాన్ని కూడా ఈ కమిటీలో పెడుదామనే మంచి ఆలోచన నాకు ఉన్నది. ఆ విధంగా చేయడం వల్ల వచ్చే నష్టం ఏమీ లేదని మనవి చేస్తున్నాను. ప్రధాన ప్రతిపక్షం నాయకుడు దీనిలో బాధ్యుడిగా ఉంటే లాభమే జరుగుతుంది.

**3.10 మ.** మీరు అన్నట్టు హైదరాబాదుకే పరిమితమై ఉండకూడదనేదే మా ఉద్దేశం కూడా. దీని పేరిట కొన్ని అరాచకాలు జరగడం కూడా కరెక్ట్ కాదు. మనం వాడుకోగలిగిన ప్రాపర్టీ కూడా వాడుకోలేని పరిస్థితి ఉంది. నర్సింగ్ కాలేజీని హెరిటేజ్‌లో పెట్టేశారు. సెక్రటేరియట్‌లోని జి–బ్లాక్ ఎప్పుడు ఎవరి మీద కూలుతుందో కూడా తెలియని పరిస్థితి ఉంది. సెక్రెటేరియట్ మధ్యలో ఒక సమాధిలాగా ఆ బిల్డింగ్ ఉంటుంది. అది మెయింటేన్ చేసే పరిస్థితిలో కూడా లేదు. కాబట్టి, కొంత డబ్బు పెట్టైనా సరే కాపాడుకోవాల్సినవి కాపాడుకోవాలి. దీనికి సంబంధించి సిబ్బంది కూడా లేరు. అందుకే దీనిని సమగ్రం చేద్దామనే మంచి ఉద్దేశంతోనే చేస్తున్నాము. దేవర కొండ ఫోర్ట్ చాలా చారిత్రాత్మకమైనది. ఇటువంటివి కొన్ని మన వద్ద ఉన్నాయి. హైదరాబాదుకు సమీపంలో ఉన్న రాజాపేట ఫోర్ట్‌ను స్కూల్ పిల్లలు ఎక్స్‌కర్షన్‌కి వెళ్లినప్పుడు చూపించడానికి ఉంటుందనీ మీరు మాకు అప్పగించినట్లైతే స్టేట్ గవర్నమెంట్‌లో పెట్టుకుని మెయింటెయిన్ చేస్తాము. మీ పెద్దల పేరు కూడా నిలుస్తుందని అంటే వాళ్లు అగ్రీ అయ్యారు. వేటిని పరిరక్షిద్దాం, వేటిని పరిరక్షించొద్దు అనే విషయమై పొలిటికల్‌గా మనమందరం కూర్చుని డెసిషన్ తీసుకుందాము. మొదటి మీటింగ్‌లో నేను ఇన్వాల్వై ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసుకుందాము. నిజంగా హెరిటేజ్ యాక్ట్ ఏ విధంగా ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుందో అందరం కలిసి చేద్దామని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ బిల్లు పాస్ చేసుకుని, రూల్స్ ఫ్రేమ్ చేసే లోపే ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసుకుందాము. మీ ముందు మొత్తం ప్రతిపాదనలు పెడతాము. ప్రస్తుతం నోటిఫై అయి ఉన్నాయి. మన వద్ద ఉన్న హెరిటేజ్ బిల్డింగ్‌ల లిస్ట్ నుండి ఎన్ని ఉంచుదాము, ఎన్ని తీసేద్దాము, కొత్తవి ఏవి కలుపుదాము అనే విషయం ఆలోచిద్దాము. అప్పుడు మొత్తం స్టేట్ తీసుకోలేదు. ఇప్పుడు మొత్తం స్టేట్ తీసుకుందాము. ఆ ప్రకారం చేద్దామని కోరుతూ ఈ బిల్లును పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

جناب جعفر حسین(Janab Jaffar Hussain): میڈم! آج ہیریٹیج کا جو بل پیش کیا گیا ہے، ہم مبارکبادی دیتے ہیں اور اس بل کی تائید کرتے ہیں۔ پہلے جو ہیریٹیج تھا، یہ HUDA میں تھا۔ اس کے بعد HMDA میں تھا جو صرف شہر کے لئے تھا۔ آپ نے جیسا بتایا، تلنگانہ کے لئے بالکل نہیں تھا۔ آج آپ نے 13 Resolution کو drop کرکے جو نیا بل introduce کیا ہے، ہم اس کا خیر مقدم کرتے ہیں۔ مگر آج آپ نے ہیریٹیج کی جو لسٹ دی ہے، اس لسٹ میں کافی heritage buildings موجود نہیں ہیں۔ شائد کسی وجہ سے ان کو نہیں لیا گیا ہے۔ ہیریٹیج بلڈنگس میں کافی بلڈنگس ہوتے ہیں جس میں مندریں ہیں، مسجدیں ہیں، عاشورخانے ہیں، درگاہیں ہیں، قطب شاہی چلّے ہیں، اور ایسی کئی چیزیں ہیں۔ اس کے ساتھ ساتھ خانگی عمارتیں بھی ہیریٹیج میں ہیں۔ جو خانگی عمارتیں ہیریٹیج میں ہیں، ان کا maintenance کون کریں گے؟ اس کے لئے آپ کیا پالیسی بنارہے ہیں؟ وہ بھی بہت ضروری ہے۔ اگر آپ خانگی عمارتوں کی کوئی پالیسی نہیں بنائیں گے تو وہ خانگی عمارتیں بھی گر جائیں گی۔ اس کے لئے بھی ایک پالیسی کا بنایا جانا ضروری ہے۔ آج عثمانیہ دواخانہ کی عمارت ایک بہت اچھی ہیریٹیج بلڈنگ ہے۔ آج اگر ہم اس کو واپس build up کرنے جائیں، اور کسی وجہ سے وہ damage ہو جائے تو ویسا دواخانہ پھر بن نہیں سکتا۔ حکومت چاہتی ہے اور سی ایم صاحب بھی چاہتے ہیں کہ پرانے ہیریٹیج structures کو قائم رکھیں۔ اسی طرح چارمینار یونانی دواخانہ بھی ہیریٹیج ہے۔ جو بھی tourists آتے ہیں، یہ تمام ہیریٹیج دیکھنے کی خواہش کرتے ہیں جس کے اندر کافی ایسی چیزیں ہیں۔ چونکہ آپ کے پاس بھی وقت نہیں ہے، تو میں آپ سے ایک ہی چیز کہنا چاہتا ہوں کہ آج آپ جو ہیریٹیج بچانا چاہ رہے ہیں، جس میں عثمانیہ یونیورسٹی کا آرٹس کالج بھی ہے، اس کو بھی بچانا چاہئے۔ معظم جاہی مارکٹ کو بھی بچانا چاہئے۔ اور ہمارے پاس پرانے شہر میں ایشیاء کا biggest tomb ہے، شاہ راجو قتال کی گمبد ہے۔ اس کے لئے اسد صاحب کی نمائندگی پر کچھ فنڈس sanction ہوئے ہیں۔ اس کا maintenance کرنا ہے۔ اگر وہ ایشیاء کا سب سے بڑا tomb ہے تو آج یہ اعزاز ریاست تلنگانہ کو حاصل ہے۔ آج ریاست تلنگانہ ایک ایسا بنگارو تلنگانہ بننا چاہئے جس میں تمام heritage structures کو بنگارو کلر کرکے بتانا چاہئے کہ یہ real بنگارو تلنگانہ ہم بنانا چاہتے ہیں۔ یہی میری خواہش ہے صاحب۔ ہماری پارٹی اس بل کی تائید کرتی ہے اور امید کرتی ہے کہ آپ اس بل کو اچھے سے دیکھیں گے۔

جناب کے چندر شیکھر راؤ(Janab K.Chandrashekar Rao): صاحب! میں اس سے پہلے صاف کہہ رہا تھا کہ آج ہم لوگ یہ بل پاس کرنے کے بعد ایکٹ بنے گا، لیکن کس طریقہ سے اس ایکٹ کو اپنایا جائے، اس کے تحت Rules and Orders جاری کئے جاتے ہیں۔ اس سے پہلے کہ کوئی رولس جاری ہوں، کن چیزوں کو اس میں رکھنا چاہئے، جیسا کہ آپ کہہ رہے تھے کہ خانگی لوگوں کی عمارتوں کو بھی اس میں شامل کیا جائے، ان کو maintain کون کرتا؟ اور ہمارا خانگی جائیداد پر کیا حق بنتا؟ وہ لوگ غریب ہیں، امیر ہیں، کوئی بیچنا چاہتا، کوئی رکھنا چاہتا، تو اس کو ہم کیسے روک سکتے؟ ہیریٹیج میں شامل کرکے ہم اس کے fundamental rights کو کیسے متاثر کر سکتے؟ یہ بات بالکل صحیح نہیں ہے۔ اسی لئے آپ سے میری گزارش ہے کہ حکومت سے زیادہ All Party Meeting جو طے کرے گی، چیف سکریٹری صاحب اس کے صدر رہیں گے، چیف سکریٹری صاحب ایکٹ کے تحت رولس جاری کرنے سے پہلے، چند ہی دنوں میں میری صدارت میں میں ایک میٹنگ بلاؤں گا۔ ہم لوگ پورے بیٹھیں گے، لیڈر آف اپوزیشن بھی آئیں گے، کن چیزوں کو رکھنا چاہئے، کن چیزوں کو نہیں رکھنا چاہئے، کن چیزوں کو شامل کرنا چاہئے، کن چیزوں کو نکالنا چاہئے، آپ لوگ یہ فیصلہ کیجئے۔ اسی فیصلہ پر حکومت عمل کرے گی۔ یہ میں آپ سے وعدہ کرتا ہوں۔

***MADAM DEPUTY SPEAKER:*** I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 22, Clause 1, Schedules 1, 2 and 3, Enacting Formula and Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 22, Clause 1, Schedules 1, 2 and 3, Enacting Formula and Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 to 22, Clause 1, Schedules 1, 2 and 3, Enacting Formula and Title were added to the Bill.

***SRI AZMEERA CHANDULAL (MINISTER FOR SCHEDULED TRIBE DEVELOPMENT, TOURISM AND CULTURE):*** Sir, I beg to move:

"That the Telangana Heritage (Protection, Preservation, Conservation and Maintenance) Bill 2017 be passed"

***MADAM DEPUTY SPEAKER:*** Motion moved. The question is:

"That the Telangana Heritage (Protection, Preservation, Conservation and Maintenance) Bill 2017 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను బిల్లు, 2017

**(ఎల్.ఏ.బిల్లు నెం.8/2017) (ఆమోదించబడినది)**

***SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE) (DEPUTIZING THE CHIEF MINISTER):*** Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax Bill, 2017."

***MADAM DEPUTY SPEAKER:*** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

***SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE) (DEPUTIZING THE CHIEF MINISTER):*** Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax Bill, 2017 be taken into consideration."

***MADAM DEPUTY SPEAKER:*** Motion moved.

I request the Minister for Finance to explain the salient features of the Bill.

**శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి) :–** అధ్యక్షా, ప్రపంచంలో 196 దేశాలు ఉంటే 160 దేశాల్లో ఇప్పటికే గూడ్స్ సర్వీస్ యాక్ట్ అమలు అవుతోంది. వన్ నేషన్, వన్ ట్యాక్స్, సింగిల్ మార్కెట్ అనే కాన్సెప్ట్‌తో దీనిని మనం తీసుకొస్తున్నాము. ఒకే దేశంలో ఒకే వస్తువుపై కేంద్ర ప్రభుత్వ పన్నులు గాని, రాష్ట్ర ప్రభుత్వ పన్నులు విధిస్తున్న సందర్భాల్లో ఇబ్బందికరమైన పరిస్థితులే కాకుండా ప్రజలు భారంగా పరిగణిస్తున్నారు. ఒక్కో సందర్భంలో ఒకే వస్తువుకు ఒక రాష్ట్రంలో ట్యాక్స్ లేకపోవడం, ఒక రాష్ట్రంలో ట్యాక్స్ ఉండడం వలన, బ్లాక్ మార్కెట్ పద్ధతి వలన రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ ఉన్న పరోక్ష పన్నులు సింగిల్ ట్యాక్స్‌గా ఉండాలనే నెపంతో మన రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యాట్ గాని, ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ గాని, లగ్జరీ ట్యాక్స్ గానీ, ఎంట్రీ ట్యాక్స్ గానీ, హార్స్ రేసింగ్ ట్యాక్స్, బెట్టింగ్ ట్యాక్స్ వంటివి అన్నీ సర్జ్యూమ్ అయిపోతాయి. దాని స్థానంలో స్టేట్ జి.ఎస్.టి. అనేది ఒకటే వస్తుంది.

**3.20 మ.** అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న పన్నులు C.S.T కావచ్చు, Service Tax కావచ్చు, ఈ రెండు కూడా పరోక్ష పన్నులు, కనుక సబ్సిడీ చేసుకుని C.G.S.T గా వచ్చే ఆస్కారం ఉంది. ఈ S.G.S.Tలో మనం రాష్ట్రం నుంచి Alcohol కానీ, Petrol ఉత్పత్తులు కానీ, G.S.T పరిధిలోకి రాకుండా, అన్ని రాష్ట్రాలు కోరినందున, వీటికి మినహాయింపు పొందడం జరిగింది.

అదే విధంగా ప్రత్యక్ష పన్నైన Income Tax, ఈ G.S.T పరిధిలోకి రాదు. Customs tax పరోక్ష పన్ను అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం దీనిని పరిధిలోకి రాకుండా పెట్టుకున్నది. ఈ విషయాలపై 2000 సంవత్సరంలో ఆనాటి ఎన్.డి.ఏ ప్రభుత్వం పునాది వేసింది. ఈ విషయాలను ఆ తరువాత 2006-07లో బడ్జెట్‌లో ప్రస్తావించారు. 2000 సంవత్సరంలోనే మనం వ్యాట్‌ను ఇంప్లిమెంట్ చేసుకున్నాము. ఆ తదుపరి యూ.పి.ఏ గవర్నమెంట్

ఆధ్వర్యంలో, దీనిని బడ్జెట్‌లో పెట్టుకుని 2009లో Constitutional Amendment Bill, 115ను ప్రవేశ పెట్టారు. కానీ, ఆనాడు సపోర్ట్ లేకపోవడం వల్ల అది withdraw చేసుకోబడింది. మరల ఎన్.డి.ఏ ప్రభుత్వం Constitutional Amendment Bill, 122ను December 2014 లో, మరల ప్రవేశ పెట్టింది. దాని తదుపరి Model G.S.T Lawను, June 2016 సంవత్సరంలో విడుదల చేసుకున్నాము. Constitutional Bill August, 2016 లో పార్లమెంట్ ఆమోదం పొందింది.

దీనిని 101 Constitutional Amendment Act అంటారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన ఆ హక్కు ద్వారా కేంద్రానికి కానీ, రాష్ట్రానికి కానీ, దీనిని అడాప్ట్ చేసుకుని అమలు చేసి, ట్యాక్స్‌ను వసూలు చేసే అధికారాన్ని కట్టబెట్టడం జరిగింది. దీని అమలులో G.S.T Council కేంద్ర ఆర్థిక శాఖమంత్రి గారి ఆధ్వర్యంలో దీనికి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ అనేక రకాల చర్చోపచర్చలు జరిపి, అనేక రకాల రెకమెండేషన్స్‌ను ఇచ్చిన తరువాత దానిలో ప్రధానంగా, గతంలో వ్యాట్‌ను అమలు చేసిన సందర్భంలో రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గినప్పుడు compensation ఇస్తామని చెప్పారు. కానీ అనుకున్న ప్రకారంగా compensation రాకపోవడం వల్ల, మరల G.S.T అమలు చేసే సందర్భంలో, రాష్ట్రాలు కోల్పోయినటువంటి ఆదాయం ఏదైతే ఉందో, మధ్యంతరంగా ఏదైనా అవరోధం జరిగితే అది చెల్లించకపోతే రాష్ట్రాలకు ఇబ్బందులు ఉండేటటువంటి ఆస్కారం ఉంటుంది, కనుక 5 సంవత్సరాల కాలంపాటు ఏ రాష్ట్రానికైతే ఈ G.S.T అమలు వల్ల కొంత ఆర్థిక పరమైన నష్టం జరుగుతుందో, దానిని యాక్ట్ రూపములో compensation కోసం దీనిని తీసుకువచ్చాము. అది 5 సంవత్సరాల వరకు కొనసాగుతుందని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా 5 సంవత్సరాల కాలంలో దీనికి ఒక ప్రాతిపదికను నిర్ణయించాము. ఆయా రాష్ట్రాల యొక్క ఆర్థిక ప్రగతి ఏదైతే ఉన్నదో, 14శాతం కంటే తక్కువ కనుక ఉంటే, దాని ప్రకారంగా అంత అమౌంట్‌ను Government of India pay చేస్తుంది. అంతేకాకుండా దీనిలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి గతంలో లాగా ఆరు నెలలకొకసారి, సంవత్సరానికి ఒకసారి లాగా కాకుండా, ప్రతి రెండు నెలలకొకసారి compensation ఇచ్చే ఆస్కారం ఉంది. ఈ compensation కోసం ఇచ్చే డబ్బు కూడా కేంద్ర, రాష్ట్ర పరిధిలో కాకుండా కొన్ని cesses అంటే, టొబాకో, luxury cars లపై ట్యాక్స్‌లను వేసుకుని, దానికి compensate చేసుకుని, తద్వారా ఆ డబ్బును పే చేసుకునేటటువంటి ఆస్కారం ఉంది. దీనిలో కేంద్ర ప్రభుత్వానికి G.S.T Council 1/3 అధికారం ఉంటుంది. అదేవిధంగా రాష్ట్రాలకు 2/3 అధికారం ఉంటుంది. ఏ నిర్ణయమైనా కౌన్సిల్‌లో పాస్ కావాలంటే, 3/4 మద్దతు ఉన్నప్పుడు మాత్రమే G.S.T Council లో అమలయ్యే ఆస్కారం ఉంటుంది. ఈ గ్రోత్‌కి 2015–2016 సంవత్సరాన్ని బేస్‌గా తీసుకుని, దాని ప్రకారంగా లాభ నష్టాలను అంచనా వేసుకుని ఈ compensation ఉంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక సూచన, సలహా G.S.T Council కి చేసింది. సామాన్య ప్రజానీకంపై భారం పడకుండా ఉండే పద్ధతుల్లో మాత్రమే ఈ పన్ను విధానం ఉండాలనేది మొదటిది. ట్యాక్స్ విధానం కూడా ప్రాక్టికల్ ట్యాక్సెస్‌లో ఉండాలి, తప్పు ఇంపాక్ట్‌గా ఉండవద్దనే దానిపై కొట్లాడుతున్నాము. ఇప్పుడున్న ఈ ట్యాక్సెస్‌లో అనేక రకాల వస్తువులపై ట్యాక్స్ ఉంది, కానీ పేమెంట్ చేయకుండా, బ్లాక్ మార్కెట్‌లో ఉంది, కనుక పన్ను వేస్తే అన్నీ ప్రాక్టికల్‌గా ఆమోదయోగ్యంగా ఉండాలని, పన్నులు కట్టే విధంగా ఉండాలే తప్ప బ్లాక్ మార్కెట్‌కి ఆస్కారం ఉండే విధంగా ఉండరాదనే విధంగా సూచనలు, సలహాలు ప్రతి సందర్భంలో చేశాము. దీనికి ఒక స్లాబ్‌ని నిర్ణయించాము. దీనిలో లోయెస్ట్ స్లాబ్ ఎక్సెప్ట్ జువెలరీకి నిర్ణయించారు. మిగిలిన స్లాబ్‌లల్లో 5,12,18,28శాతం అధ్యక్షా. ఇప్పుడు ఉన్న ఈ పన్నుల్లో రాష్ట్ర పన్ను కానీ, కేంద్ర పన్ను కానీ, రెండు కలిపిన తరువాత ఏదైతే వస్తుందో, దానికి నియరెస్ట్‌గా ఏదైతే ఉన్నదో, దానిని ఈ స్లాబ్‌లో పెట్టుకునే ఆస్కారం ఉంటుంది. ఏ వస్తువులను ఏ స్లాబ్‌లో పెట్టాలనే విషయంలో కూడా ఈ రోజు ఒక అధికారుల కమిటీని వేశాము. ఏ విధంగా కొన్ని కొన్ని వస్తువులపై ప్రాక్టికల్ ట్యాక్స్‌ను వేయాలనుకుంటున్నామో, దానిని ఏవిధంగా వేయాలనే విషయాలపై ఆలోచిస్తున్నాము అధ్యక్షా. అదేవిధంగా వ్యవసాయోత్పత్తుల్లో భాగంగా రైస్ మిల్లులపై పన్ను ఎత్తివేయమని కోరాము. అదేవిధంగా కొన్ని వస్తువులను యాడ్ చేసేందుకు, ఆ అధికారుల కమిటీ నిర్ణయిస్తుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇప్పటి వరకూ ఉన్న అంచనా ప్రకారం ఈ 2016–17 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వ ట్యాక్సెస్ దాదాపు రూ.16వేల కోట్లు పైబడి మనకు వస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ట్యాక్స్ కేవలం రూ.14వేల కోట్లు వస్తుంది. అంటే ఒకటి సర్వీసెస్ ట్యాక్స్, రెండవది కేంద్ర ప్రభుత్వ సెస్. ఆ రూ. 14 వేల కోట్లలో G.S.T అమలు తరువాత మనకు సగం వస్తుంది. గతంలో రూ. 16 వేల కోట్లు పూర్తిగా వచ్చేది.

కానీ, ఇప్పుడు సగం రాష్ట్రానికి, సగం కేంద్రానికి వస్తుంది. కనుక నష్టం వచ్చే ఆస్కారం ఉంది. కానీ, తెలంగాణలోని హైదరాబాద్ వంటి నగరంలో కొంత సర్వీసెస్ ఛార్జెస్ ఎక్కువ మొత్తంలో పెరిగేటటువంటి ఆస్కారం ఉంది, కనుక రాబోయే కాలంలో compensate చేయడం జరుగుతుందని భావిస్తున్నాము. రెండవది కొంత ట్యాక్స్ evasion తగ్గేటటువంటి ఆస్కారం ఉన్నది. కనుక కొంత ప్రోగ్రెస్ వస్తుందని ఆశిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం ప్రొడక్షన్ రాష్ట్రం కాదు, consumption స్టేట్‌గా ట్యాక్స్ ఎక్కువ వచ్చే ఆస్కారం ఉంది, కనుక ఈ రాష్ట్రానికి ఆ తగ్గిన ట్యాక్స్ కొంత compensate అయి రాబోయే కాలంలో మంచి గ్రోత్ ఉంటుందని మనం ఆశిస్తున్నాము. కనుక తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి ఏమంటే, దీనిపై చర్చ జరిపి ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

**డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి):–** అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు గారు ప్రవేశ పెట్టిన తెలంగాణ రాష్ట్ర వస్తు, సేవల పన్ను బిల్లు 2017పై, మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. తమరి ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా క్రిస్టియన్ కమ్యూనిటీకి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ గుడ్‌ఫ్రైడేనాడు జీసస్ క్రైస్ట్ శిలువ వేయబడిన మూడు రోజుల తరువాత వారి యొక్క సమాధి నుంచి తిరిగి జీవం పొంది, తిరిగి బయటికి వచ్చినటు వంటి రోజుగా వారు భావించడం జరుగుతుంది. ఆ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

గతంలో G.S.T బిల్లుపై ఢిల్లీలో అనేక సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాల్లో అన్నిటిలో ఆర్థిక శాఖ మంత్రి గారు చురుకుగా పాల్గొని, మన రాష్ట్రం యొక్క ఇంట్రెస్ట్‌ని కాపాడుకోవడానికి వారు తప్పకుండా ప్రయత్నం చేశారు. ముఖ్యంగా వారు చెప్పినట్టుగా, Constitutional Amendment 122, వచ్చినప్పుడు ఈ బిల్లును పాస్ చేయడానికి, పార్లమెంట్‌లో ఇంట్రడ్యూస్ చేయడానికి

**3.30 మ.** కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ ఎప్పుడు వచ్చినా దేశంలో ఉండే సగం రాష్ట్రాల వాళ్లు ఆ అమెండ్‌మెంట్‌ను రాటిఫై చేయాలి. ఈ బిల్‌ను మన రాష్ట్రానికి పంపిన సందర్భంలో, ఆ రోజు కూడా ఈ బిల్లుపై నేనే సభలో మాట్లాడడం జరిగింది. ఈ జి.ఎస్.టి బిల్లు పార్లమెంట్‌లో పాసై, ఏప్రిల్ ఒకటవ తేదీ 2017నుంచి అమలులోకి వస్తుందనుకున్నాము. కానీ, కొన్ని అనివార్య కారణాల వల్ల జాప్యం జరిగింది. ఈ మధ్యనే ఈ బిల్లు పార్లమెంట్‌లో పాసై జూలై, ఒకటవ తేది 2017 నుంచి దేశం అంతటా అమలులోకి వస్తుందనే మాట మనమందరం చదివాము, విన్నాము. ఈ మధ్య పార్లమెంట్‌లో ముఖ్యంగా మూడు బిల్లులు పాస్ అయ్యాయి. కేంద్ర జి.ఎస్.టి. బిల్లు రెండు రాష్ట్రాల మధ్య జరిగేటువంటి లావాదేవీలను నియంత్రిస్తుంది. దాని తర్వాత ఇంటిగ్రేటెడ్ జి.ఎస్.టి. బిల్లు రాష్ట్రంలో జరిగే అమ్మకాల లావాదేవీలను నియంత్రిస్తుంది. కేంద్రపాలిత ప్రాంతాల్లో జరిగే వ్యాపారాలకు ట్యాక్స్ ఎంత ఉండాలి, ఎంత కట్టాలి, అనేటువంటి విషయాలను యు.టి. జి.ఎస్.టి. నియంత్రిస్తున్నది. 29 రాష్ట్రాల ఆర్థిక శాఖా మాత్యులు సభ్యులుగా ఉండేటువంటి జి.ఎస్.టి. కౌన్సిల్ ఒక డ్రాఫ్ట్ బిల్లును 31.03.2017నాడు రాష్ట్ర జి.ఎస్.టి ఆమోదం తెలిపి, ప్రతి రాష్ట్రానికి ఈ బిల్లును పంపించడం జరిగింది. ఈ బిల్లును ప్రతి రాష్ట్ర శాసనసభలో, శాసనమండలిలో చర్చించి సమర్థవంతంగా బిల్ అమలయ్యే విధంగా, ఈ బిల్లు ద్వారా రాష్ట్రానికి ఎక్కువగా ఆదాయం వచ్చే విధంగా కొన్ని నిర్మాణాత్మకమైనటువంటి సూచనలు ఇవ్వడానికి మనకు అవకాశం ఇవ్వడం జరిగింది.

గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగా ఒక దేశం, ఒక పన్ను, ఒక మార్కెట్, అనేటువంటి ఒక విధానంతో ఈ బిల్‌ను తీసుకొని రావడం జరిగింది. మనం గత ఆగస్టు 30, 2016నాడు ఈ కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ గురించి మాట్లాడుకున్నప్పుడు, ఈ ట్యాక్స్ దాదాపుగా 18శాతం ఉండబోతుందనేటువంటి సూచన ఆ రోజే వచ్చింది. కానీ, ప్రస్తుతం పాసైనటువంటి ఈ మూడు బిల్లులను కనుక చూస్తే, కొన్ని వస్తువులపైన 5శాతం పన్ను ఉంటుందనీ, మరికొన్ని వస్తువులపైన 12శాతం మరియు 18శాతం పన్ను ఉంటుందనీ, కొన్ని వస్తువులపై ఎక్కువగా 28శాతం పన్ను ఉంటుందనే మాట వినడం జరుగుతున్నది. ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే మార్కెట్ అనుకున్నప్పుడు ఇన్ని స్లాబ్‌లు అవసరం ఎందుకు ఉందనే మాట కూడా అనుకోవడం జరుగుతోంది. బీద ప్రజలకు అవసరమయ్యే వస్తువులపైన అతి తక్కువగా 5శాతం పన్ను ఉండే విధంగా చూస్తే బాగుంటుంది. ఈ రోజు మన రాష్ట్ర జి.డి.పి.ని చూసినట్లయితే, మన రాష్ట్రం యొక్క ఆదాయంలో 60శాతం సర్వీస్ సెక్టారు నుంచి వస్తున్నది. రాష్ట్రంలో సర్వీస్ సెక్టారుపైన మనకు 14.5 శాతం పన్ను వస్తున్నది. ఈ జి.ఎస్.టి. బిల్ ద్వారా దీనిని 18శాతానికి పెంచగలిగితే మనకు ఆదాయం పెరుగుతుందనేటువంటి ఒక ఆలోచనను తమరి ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఆల్కహాల్, పెట్రోలియం ప్రొడక్ట్స్, ఈ రెండూ జి.ఎస్.టి. బిల్ పరిధిలోకి రాలేదు. రాష్ట్ర పరిధిలోనే ఎగ్జంప్ట్ చేయడం జరిగింది.

వాళ్లు దీని పైన వ్యాట్ వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. కొద్ది రోజుల తర్వాత జి.ఎస్.టి. బిల్ పరిధిలోకి ఆల్కాహాల్ వస్తుందనే మాట చెప్పడం లేదు. కానీ, పెట్రోలియం ప్రొడక్ట్స్‌ను మాత్రం ఈ రోజు కాకపోతే భవిష్యత్‌లో జి.ఎస్.టి. పరిధిలోకి తీసుకొచ్చే అవకాశం ఉంది. ఆల్కాహాల్ మరియు పెట్రోలియం ప్రొడక్ట్స్ ద్వారా ఈ రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తోంది. ఇంకొక రెండు రంగాలను ఈ జి.ఎస్.టి. బిల్‌లో విస్మరించడం జరిగింది. మరీ ముఖ్యంగా అర్బనైజేషన్ బాగా పెరుగుతోంది. దాదాపుగా 40శాతం జనాభా పట్టణాల్లోను, 60 శాతం జనాభా గ్రామాల్లో నివసిస్తున్నారు. ఇంకొక పది, పదిహేను సంవత్సరాలు పోతే 50శాతం అర్బనైజేషన్ కాబోతుందనే అంచనాలు కూడా మన దగ్గర ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా బాగా పెరుగుతోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ఈ జి.ఎస్.టి. పరిధిలోకి తీసుకొని రాలేదు. గౌరవ మంత్రి వర్యులు జి.ఎస్.టి. బిల్లుకు సంబంధించి ఢిల్లీలో అనేక సమావేశాల్లో పాల్గొన్నారు. కాబట్టి ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారం గురించి భారత ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేసింది? ఈ వ్యాపారాన్ని జి.ఎస్.టి. క్రింద తీసుకొస్తున్నారా? లేక ఈ రాష్ట్ర జి.ఎస్.టి. క్రింద దాన్ని చేర్చే ఆలోచన ఏమైనా ఉందా చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

సిమెంట్ ఇండస్ట్రీ కానీ, ఉక్కు ఇండస్ట్రీ కానీ ఎక్కువగా పవర్ మీద ఆధారపడే కన్జ్యూమర్ ఇండస్ట్రీస్. పవర్‌కు సంబంధించి ఎక్కడా ప్రస్తావన రాలేదు అన్న మాట కూడా తెలియజేస్తున్నాను. ఈ రెండింటి వల్ల రాష్ట్రానికి అధిక ఆదాయం వస్తుంది, కాబట్టి ఈ రెండు అంశాలను మీరు పరిశీలించాలి. రియల్ ఎస్టేట్‌లో చాలా పెద్ద ఎత్తున లాభాలు గడిస్తున్నారు. బ్లాక్ మనీ ఎక్కువగా రియల్ ఎస్టేట్‌లోనే జనరేట్ అవుతోంది. ఈ వ్యాపారం పైన వీలైనంత ఎక్కువగా పన్నులు వేసి వసూలు చేస్తే, ఆ పన్ను ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా, సంక్షేమ కార్యక్రమాలు ఇంకా ఎక్కువగా చేయడానికీ, బీదవాళ్లకు సహాయపడడానికి అవకాశం ఉంటుందనే మాట చెబుతున్నాను.

ఈ రోజు మనకు వస్తువుల్లో డిఫరెన్సియేషన్ కరెక్ట్‌గా లేదు. కోకనట్ ఆయిల్ ఉంది. కోకనట్ ఆయిల్‌ను ప్యారాసుట్ అనే పేరుతో ఒక కంటైనర్‌లో ప్యాక్ చేస్తే దానిని మనం తలకు రాసుకునే నూనెలాగ వాడుకుంటాము. కానీ, మన రాష్ట్రంలో ఉన్నటువంటి కేరళ, కర్ణాటక, వంటి రాష్ట్రాల్లో దాన్ని ఎడిబుల్ ఆయిల్‌గా వాడుతున్నారు. కమర్షియల్ ఉపయోగానికి వాడేటువంటి కోకనట్ అయిల్‌ను, ఎడిబుల్ అయిల్‌గా వాడేటువంటి కోకనట్ అయిల్‌ను మీరు డిఫరెన్షియేట్ చేసి ట్యాక్స్ మారిస్తే బాగుంటుంది. అదే విధంగా కిట్‌క్యాట్ చాక్లెట్ ఉన్నది, కిట్‌క్యాట్ చాక్లెట్‌ను మీరు బిస్కెట్ అంటారా, చాక్లెట్ అంటారా, చాక్లెట్ అంటే ఒక రేటు ఉంటుంది, బిస్కెట్ అంటే తక్కువ రేటు ఉంటుంది. ఇలాంటి డిఫరెన్షియేషన్స్ కొన్ని ఉన్నాయి. అలాంటి వస్తువులను కూడా తమరు గమనించాలి. లగ్జరీ ఐటమ్స్ పైన ఎక్కువగా ట్యాక్స్ వేసే ప్రయత్నం చేయాలి. ఆ ప్రకారంగా అప్పర్ స్లాబ్ అయిన 28 శాతం ట్యాక్స్ లగ్జరీ ఐటమ్స్ పైన వేయండి. ఆల్కాహాల్, టొబాకో వంటివి మనిషి యొక్క ఆరోగ్యాన్ని పాడు చేసే వస్తువులు. వాటి పైన మీరు ఎంత ట్యాక్స్ పెంచినా తప్పులేదు. ఈ రోజు పెట్రోలియం ప్రొడక్ట్స్ రాష్ట్ర పరిధిలో ఉన్నాయి. కాబట్టి ట్యాక్స్ తగ్గించడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఈ జి.ఎస్.టి. బిల్లు కేవలం ఫార్మాలిటీకి మాత్రమే, నేను ఏదో మాట్లాడినంత మాత్రాన మారుస్తారని నేను అనుకోవడం లేదు. కానీ, నా డ్యూటీ నేను చేస్తున్నాను. దయచేసి నేను చెప్పినటువంటి రెండు మూడు సూచనలు వారు పరిగణిస్తే బాగుంటుందని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

3.40 మ. **శ్రీ ఈటల రాజేందర్:-** వారు చెప్పినట్లుగా నిజంగా అనేక సార్లు ఎంపవర్డ్ కమిటీ మీటింగ్‌లు జరిగాయి. అనేక సార్లు జి.ఎస్.టి. కౌన్సిల్ మీటింగ్‌లు కూడా జరిగాయి. దీన్ని స్టడీ చేయడానికి ఆనాడు విదేశాలకు కూడా జి.ఎస్.టి. కౌన్సిల్ ఎంపవర్డ్ కమిటీ మెంబర్లుగా వెళ్లి వచ్చాము. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా యు.జి.ఎస్.టి., సి.జి.ఎస్.టి., ఐ.జి.ఎస్.టి., హెచ్.జి.ఎస్.టి. దీంట్లో పేర్లు ఏమైనా కూడా ట్యాక్స్ ఒకటే ఉంటుంది. ఇందులో వేరు వేరు ట్యాక్స్‌లు ఉండడానికి ఆస్కారం లేదు. ఏ పేరు ఉన్నా కూడా ఒకే ఏజన్సీ ఇంట్రవీన్ అవుతుంది. కేంద్ర ప్రభుత్వ ఏజన్సీ అయినా ఇంట్రవీన్ అవుతుంది. లేదా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు అయినా ఇంట్రవీన్ అవుతాయి తప్ప ఇద్దరూ ఒకే డీలర్ వద్ద ఇంట్రవీన్ అయ్యే ఆస్కారం లేదు. దీంట్లో ట్రాన్స్‌ఫరెన్సీని పెంచడానికి ఎంత ప్రయత్నం చేస్తున్నామంటే, డీలర్లను మాన్యువల్‌గా సెలక్ట్ చేసుకోవడం లేదు. కంప్యూటర్లే సెలక్ట్ చేసి, స్క్రూటినీ కోసం కానీ, ఆడిటింగ్ కోసం కానీ ఇచ్చే ఆస్కారం ఉంటుంది. హ్యూమన్ ఇంటర్ ఫేస్ మొత్తం దీంట్లో తగ్గించాము. దీంట్లో ట్రాన్స్‌ఫరెన్సీని పెంచే ప్రయత్నం చేస్తూ, లీకేజీని అరికట్టే ప్రయత్నం చేస్తున్నాము. దీంట్లో పన్ను ఎగవేత విధానం అనేది తగ్గిపోయే ఆస్కారం ఉంది. దీంట్లో ఒకే దేశం ఒకే ట్యాక్స్ అనే పద్ధతి ఉంది. కాబట్టి ఈ చెక్‌పోస్ట్‌ల పద్ధతి ఇవన్నీ ఉండే

ఆస్కారం లేదు. తప్పకుండా కొంత మెరుగ్గా ఉంటుందని నేను భావిస్తున్నాను. 14.5 శాతం ఉన్న వ్యాట్‌ను 18కి పెంచితే బాగుంటుందని వారు ఇంకో మాట కూడా చెప్పారు. ప్రతి వస్తువు మీద 14.5 శాతం వ్యాట్‌తో పాటు సెంట్రల్ ఎక్సైజ్ కూడా ఉంటుంది. ఉదాహరణకు ఈ రెండు కలిస్తే వచ్చే ట్యాక్స్ 26 ఉంటే దాన్ని తీసుకు వచ్చి 18కి కలప లేము. దాన్ని తీసుకు వెళ్లి 28లో కలుపుతాము. ఉదాహరణకు రెండింటినీ కలిపితే 8 ఉందనుకుంటే దాన్ని తీసుకువచ్చి 12లో కలపలేము, 5లో కలుపుతాము. అంటే కొన్ని వస్తువుల మీద తగ్గే ఆస్కారం ఉంటుంది. కొన్ని వస్తువుల మీద పెరిగే ఆస్కారం ఉంటుంది. సామాన్య ప్రజానీకం వాడే నిత్యావసర వస్తువుల మీదనే ఈ తగ్గే ఆస్కారం ఉంటుంది, తప్ప వేరే విధంగా ఉండడానికి ఆస్కారం లేదు.

అర్బనైజేషన్ విషయంలో, రియల్ ఎస్టేట్ విషయంలో దీని మీద చర్చోపచర్చలు జరిగాయి. ఇంతవరకు ఒక నిర్ణయానికి అయితే రాలేకపోయాము. దీంట్లో రెండు నిర్ణయాలు జరగాల్సి ఉంది. ఒకటి ఇంతకు ముందు చెప్పినట్లుగా ఏయే వస్తువులకు పూర్తి ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఇవ్వబోతున్నాము. కొత్తగా ఏయే వస్తువులను ఆడ్ చేయబోతున్నాము అనేది ఒకటి. ఏయే వస్తువులను ఏయే స్లాబ్‌లో పెట్టాలనే విషయమై ఆఫీసర్ల కమిటీ ఒకటి పని చేస్తోంది. కాబట్టి వాళ్ల ఎక్సెల్ తరువాత మళ్లీ జి.ఎస్.టి. కౌన్సిల్‌కు వస్తుంది. జి.ఎస్.టి. కౌన్సిల్‌లో అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు కూర్చొని నిర్ణయించాల్సి ఉన్నందున దీనికి కొంచెం సమయం పట్టే ఆస్కారం ఉంది. వాస్తవంగా దీన్ని ఏప్రిల్ 1 నుంచి ఇంప్లిమెంట్ చేయాలి. కానీ కొంత సమాచారం లేక కావొచ్చు, ఏకాభిప్రాయం కుదరక లేదా, ఇంకా కొంత క్లారిటీ రాకపోవడం వల్ల కొంత ఆలస్యం అయింది. ఈ జి.ఎస్.టి. 01-07-2017 నుంచి ఇంప్లిమెంట్ అవుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. వారు చెప్పినట్లుగా కొన్ని వస్తువులు కమర్షియల్ వస్తువులుగా ఉంటే, కొన్ని నిత్యావసర వస్తువులుగా ఉండే ఆస్కారం ఉంది. కాబట్టి వాటిని ఎలా డిఫరెన్షియేట్ చేయాలనే విషయం మీద చర్చ జరుగుతోంది. కొన్ని వస్తువులకు కొంచెం పేరు మార్చినా కూడా చాలా ఎక్కువ ట్యాక్స్‌లకు వెళతాయి. కొన్నింటికి తక్కువ ట్యాక్స్‌లు ఉండే ఆస్కారం ఉంటుంది. బిస్కట్లు సామాన్య ప్రజలకు, పిల్లలకు సంబంధించినది కాబట్టి దానికి తక్కువ ట్యాక్స్‌లు ఉండే ఆస్కారం ఉంది.

ఇప్పటికే అనేక వ్యాపార సంస్థలు మా ఆఫీసర్లను కానీ, మమ్మల్ని కానీ కన్సల్ట్ చేసి, ఈ కాగితం పరిశ్రమ కానీ, బిస్కట్ పరిశ్రమ, చాకొలెట్ ఇండస్ట్రీ, బట్టల ఇండస్ట్రీ కావొచ్చు ఇలా అనేక సంస్థలు కలిసి వాళ్లు మమ్మల్ని కొంత ఈ బేస్‌లో పెట్టండి, ఆ బేస్‌లో పెట్టండని అడిగే ఆస్కారం ఉంది. కాబట్టి దాన్ని చూస్తున్నాము.

వ్యవసాయ ఉత్పత్తులకు మాత్రం జీరో ట్యాక్స్ ఉంటుంది. గతంలో మనకు ఆర్.డి.ఎస్.ఎస్. 5 శాతం ఉండేది. కానీ ఎవరూ కట్టకపోయేవారు. బియ్యం మీద ట్యాక్స్ ఉన్నప్పటికీ 98 శాతం ట్యాక్స్‌ను ఎవరూ కట్టడం లేదు. కేవలం 2, 3 శాతం మాత్రమే వచ్చింది. అలాంటివి మనం తీసేసుకుంటాము. పెట్రోల్ మీద ట్యాక్స్ కొంత మన పరిధిలో ఉంది, ఆ విషయం తమరికి కూడా తెలుసు. ఈ రోజు మొత్తం వ్యాట్‌లో మనకు వచ్చే 48 శాతం ట్యాక్స్ ఆల్కహాల్, పెట్రోల్ ఉత్పత్తుల మీదే వచ్చే ఆస్కారం ఉంది. మనకు ఎన్ని కష్టాలు ఉన్నాయో తమరికి తెలుసు. ఎంతో అగ్రెసివ్‌గా మనం వెళుతున్నాము. కాబట్టి అలాంటిది దీంట్లో ఆస్కారం లేదు.

మీరు అన్నట్లుగా ఆల్కాహాల్ మినహాయించి దేశ వ్యాప్తంగా పెట్రోల్ ఉత్పత్తులకు కూడా ఒకే రకమైన రేటు ఏదైతే ఉందో రాబోయే కాలంలో ఏమైనా వస్తుండవచ్చు. ఇది అమలు అవుతున్న సందర్భంలో ఎప్పటికప్పుడు మళ్లీ జి.ఎస్.టి. కౌన్సిల్ ఆక్టివ్‌గా ఉంటుంది. లైన్‌లో ఉంటుంది కాబట్టి చర్చోపచర్చలు పెట్టుకుని వచ్చిన పరిశ్రమల మీద చర్చించుకొని మళ్లీ మంచి దాని కోసం ముందుకు వెళ్లే ఆస్కారం ఉంటుంది. కాబట్టి రాబోయే కాలంలో ఆ సందర్భం వచ్చినప్పుడు మళ్లీ దాని మీద చర్చ ఉంటుందే తప్ప ఇప్పటికిప్పుడు పెట్రోల్ ఉత్పత్తుల మీద అలాంటి చర్చ ఉండదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. మొత్తం మీద, ఇంతకు ముందు చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ అనేది సర్వీస్ సెక్టార్ ఎక్కువగా విస్తరించిన నగరం. కాబట్టి సర్వీస్ సెక్టార్‌లో మనకు కొంత గ్రోత్ ఎక్కువగా ఉంటుందని మనం అభిప్రాయపడుతున్నాము. కాబట్టి రేపటి రోజున ఎస్.జి.ఎస్.టి.లో మనకు కొంత ట్యాక్స్ పెరిగే ఆస్కారం ఉంది.

మనది ప్రొడక్షన్ సైడ్ మాత్రమే కొంత ఉన్నప్పటికీ, కన్‌జంప్షన్ స్టేట్ కాబట్టి ఈ జి.ఎస్.టి. ట్యాక్స్ అంతా కూడా ఏ రాష్ట్రంలో అయితే కన్‌జ్యూమ్ చేయబడుతుందో కన్‌జంప్షన్ స్టేట్‌కే ఆదాయం వచ్చే ఆస్కారం ఉంది. తెలంగాణ రాష్ట్రం కన్‌జంప్షన్ స్టేట్ కాబట్టి తద్వారా కూడా కొంత ట్యాక్స్ ఎక్కువగా వచ్చే ఆస్కారం ఉంది. ఒకవేళ మనం అనుకున్నట్లుగా కాకపోతే, 2015-16వ సంవత్సరంలో మనకు ఈ కమర్షియల్ ట్యాక్స్ ద్వారా 14 శాతం ఏదైతే ఆదాయం వచ్చిందో ఆ ఆదాయం తగ్గినప్పుడు వాళ్లకు కంపెన్సేట్ అయ్యే ఆస్కారం ఉంది.

కాబట్టి 5 సంవత్సరాల తరువాత మరోమారు సమీక్షించుకొని ఎలా ముందుకు వెళ్లాలని తేల్చుకుంటాము. ఇప్పటికిప్పుడు మనకు అనేక విషయాల మీద క్లారిటీ వచ్చే ఆస్కారం లేదు. దీంట్లో రాష్ట్రప్రభుత్వం తన ప్రయోజనాలను ఎక్కడ కూడా పణంగా పెట్టకుండా రాష్ట్ర హక్కులకు, అధికారాలకు, రాష్ట్రఆదాయానికి కానీ గండి పడకుండా మనం ప్రతి నిత్యం కంటికి రెప్పలా చూసుకుంటాము. ఆ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఖచ్చితంగా పని చేస్తుందనే విశ్వాసం తమకు ఉండాలని మీ ద్వారా కోరుతూ, దీన్ని ఆమోదించాలని కోరుతున్నాను.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That the Telangana Goods and Services Tax Bill, 2017 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES, SCHEDULES, ENACTING FORMULA AND TITLE**

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clauses 2 to 174, Schedules I, II and III, Clause I, Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was carried and Clauses 2 to 174, Schedules I, II and III, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

SRI EATALA RAJENDER: Madam, I beg to move:

"That the Telangana Goods and Services Tax Bill, 2017 be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Goods and Services Tax Bill, 2017 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

MADAM DEPUTY SPEAKER: Now, with the consent of the House, I adjourn the House sine die.

(The House then adjourned ***sine die*** at 3.48 P.M)

*****

**J. 31-1**

**J. 31-2**

**J. 31-3**

**J. 31-4**

**J. 31-5**

**J. 31-6**

**J. 31-7**

**J. 31-8**

**J. 31-9**

**J. 31-10**

**J. 347-11**

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”